22nd T.A.N.A. 2019 Special Issue

ఏ దేశమేగినా... ఎందుకాలిడినా
"పొగుడుదాం... మన తల్లి తెలుగు భారతిని"

Volume-11 Issue-6

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) 2019 ప్రత్యేక సంచిక

# అమెరికాలో భారతీయులు



in memory of late
**Sampada Priya Goutham**
D/o S.V. Subba Rao

**AMERICALO - BHARATEEYULU** (Indians in USA)
SUBBARAO'S ACADEMY OF INDIAN ARTS
Hyd (Regd.) & USA and Parlakhemundi, (Odisha) & Chennai
Website : www.bharatamerica.org



**S.V. SUBBA RAO**
Chief Editor & Publisher
Americalo Bharateeyulu



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
గౌ॥ శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి
గౌ॥ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు



శ్రీ సతీష్ వేమన గారు
ప్రెసిడెంట్ తానా - 2019



డా॥ వెంకటరావు మునుగూరు గారు
కో-ఆర్డినేటర్ తానా 2019



శ్రీ నరేన్ కొడాలి గారు
చైర్మన్ తానా 2019



శ్రీ జనార్థన్ నిమ్మలపూడి గారు
తానా - సెక్రటరీ 2019



డా॥ హేమప్రసాద్ యాడ్ల గారు
చైర్ అడ్వైజరీ బోర్డు తానా 2019



శ్రీ జయరాం కోమటి గారు
అడ్వైజరీ బోర్డు తానా 2019



భారత ప్రధానమంత్రి
గౌ॥ శ్రీ నరేంద్ర మోడీ గారు

అమెరికా అధ్యక్షులు
గౌ॥ శ్రీ డొనాల్డ్ ట్రంప్ గారు

**"T.A.N.A." 2019 Special Issue 4th to 6th, July-2019 Washington DC (USA)**
**తానా ప్రత్యేక సంచిక 4 - 6, జులై 2019 వాషింగ్టన్ డిసి (యు.ఎస్.ఏ.)**

**Telugu Quarterly**
**తెలుగు త్రైమాసిక పత్రిక**

# Sri Satya Narayana Swamy Devasthanam

## Vedic Education & Devotional Academy (V.E.D.A.)

A non-profit organization for the benefit of the community since 2002
Federal Tax ID : 03-0409475
God is beyond proofs and presumption





**Nagendra**
**Priest**



**Mruthyunjaya Sarma**
**Priest**



**Kodamanchili Jagadeesh Sarma**
**Senior Priest**



**Brahmasri Marepalli Naga Venkata Sastry**
Founder & Chief Priest
Sri Satyanarayana Swamy Devastanam, Milpitas, CA, USA



**kkk**
**Priest**



**Garimella Ganeshwara Veerabhadra Avadani**
**Priest**



**Manoj Sarma Marepalli**
**Priest**



**Phaniraj Kunapuli**
**Priest**

473, LOS Coches St. Milipitas, CA 95035 Ph : 510-6737938
Temple Cell No. 408-9717852 Temple Land Line : 408-340-1744
Temple website www.siliconvalleytemple.net



# శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య వర్ణన స్తోత్రమ్

శిరం వజ్రకిరీటం – వదనం శశివర్ణ ప్రకాశం – ఫాలే, కస్తూరి శ్రీ గంధ తిలకం – కర్ణం వజ్రకుండల శోభితం – నాసికా సునాసిక పుష్పదళం – నయన శశిమండల ప్రకాశం – కంఠే సువర్ణ పుష్పమాలాలంకృతం – హృదయే శ్రీనివాస మందిరం – కరం కరుణాభయ సాగరం – భుజే శంఖచక్ర గదాధరం – సువర్ణయజ్ఞోపవీత భూషణం – సర్వాంగే స్వర్ణపీతాంబరం ధరం – పాదం పరమానందరూపం – సర్వపాపనివారితం – సర్వం స్వర్గమయం నామితం శ్రీ వేంకటేశం – శ్రీనివాసం తిరుమలేశం – నమామి శ్రీ వేంకటేశం ॥

గమనిక : పై స్తోత్రమును ఉదయము, సాయంత్రము పఠించి మీ ఇంటిలో ఉన్న శ్రీవారి చిత్రపటమునకు కర్పూర నీరాజనం యిచ్చినచో మీకు సకల శుభములు కలుగుటయే గాక – శ్రీ వేంకటేశ్వరుడు మీ గృహములో స్థిరనివాసుడై యుండును. శ్రీనివాసుడు కలియుగ ప్రత్యక్షదైవము అనుటకు నిదర్శనమును మీరు స్వయంగా ఆచరించి తెలుసుకోండి! నిష్ఠలు నియమాలు ఏమీలేవు. భక్తి శ్రద్ధ ముఖ్యము. అన్ని వర్ణములవారు, అందరు చేయవచ్చును.

# AMERICALO – BHARATEEYULU



**(INDIANS in U.S.A)**

**TELUGU QUARTERLY**

**22ND T.A.N.A. CONVENTION- 2019**



**22ND T.A.N.A. SPECIAL ISSUE 4TH to 6TH JULY, 2019**

**Walter E. Washington Convention Center,**

**801 Mount Vernon PL NW, WASHINGTON, DC 20001, U.S.A.**

| | | |
|---|---|---|
| **Chief Advisor** | : | **Sri AMBIKA KRISHNA, Film Producer** |
| **Chief Editor& Publiser** | : | **Sri S.V. SUBBA RAO** |
| **Mahila Lokam** | : | **Smt. S.V. RAMANI MANI, B.Sc.** |
| | | **Smt. A.S. VYJAYANTHI DEVI, M.A. (Hindi), M.A. (Eco.), B.Ed. Teacher** |
| **Advisory Board** | : | **Sri PHANI BHUSHAN TADEPALLI, New York, USA** |
| | | **Brahmasri MAREPALLI NAGA VENKATA SASTRY, Founder-VEDA, CA, USA** |
| | | **Sri SUBU GARIKAPATI, New York, USA** |
| | | **Sri RAJU CHINTHALA & Dr. PRASANNA CHINTHALA, Indiana Polis, IN, USA** |
| | | **Sri RAGHU SANKARA MANCHI, Founder Saidatta Peetham (New Jersey, USA)** |
| | | **Smt. SIRI SWARUPA (Bangalore)** |
| | | **Sri GALLI BHARAT (Orlando (Florida) USA)** |
| | | **Smt. ANOOHITHA SRIPADA** |
| **Technical Director** | : | **Sri S. VISHNU KIRAN, Hyderabad.** |

# AMERICALO BHARATEEYULU
**(INDIANS IN U.S.A)**

త్రైమాసిక తెలుగు పత్రిక **(TELUGU QUARTERLY)**

**22ND T.A.N.A. CONVENTION**
**22ND T.A.N.A. SPECIAL ISSUE 4TH to 6TH JULY, 2019**
**Walter E. Washington Convention Center,**
**801 Mount Vernon PL NW, WASHINGTON, DC 20001, U.S.A.**

Chief Editor & Publisher

**SRI S.V. SUBBA RAO,** Hyderabad. Cell : 8106999895

మీ సలహాలు, సూచనలు, చందాలు పంపవలసిన చిరునామా :

**అమెరికాలో భారతీయులు** (త్రైమాసిక తెలుగు పత్రిక)

**S.V. SUBBA RAO,** President
**Subbarao's Academy of Indian Arts, Hyderbad (Regd.), & USA, Parlakhemundi, Odisha & Chennai**
**Subarao's Educational spiritual & Services Trust (SESST) Hyderabad.**

**NETHRA (The Eye) (Regd.), Hyderabad.**
Cultural & Service Organization for BLIND ARTISTES

**Website : www.worldtelugutrust.org, Hyderbad.**
**www.gitaworld.org, www.shirdisaiworld.com www.alobeelu.org**

**Chief Editor & Publiser**

**AMERICALO – BHARATEEYULU (Telugu Quarterly)**
**125/C, S.R.Nagar, Hyderabad -500 038.**
**Cell: 8106999895, U.S.A. Nos. : 917 – 364-8023 (NY), 517 4104262 (Richmond (VA) )**
**510 6737938 C/o. Shri Sastrygaru (Veda) Raju Chintala 317 – 339 – 7461 (Indiana Polis) IN, USA**
**e-mail : svsubbarao2@gmail.com, svsubbarao@yahoo.com**
**www.americalobharateeyulu.org. www.indiansinusa.net**
**Website : www.bharatamerica.org**

| చందా వివరాలు | అమెరికాలో | ఇండియాలో |
|---|---|---|
| జీవిత సభ్యత్వం | 500 డాలర్లు | రూ. 30,000/- |
| సాధారణ సభ్యత్వం | 300 డాలర్లు | రూ. 15,000/- |
| దాతలు | 100 డాలర్లు | రూ. 7,000/- |
| సంవత్సరం చందా | 50 డాలర్లు | రూ. 3,000/- |

(విదేశాలకు పోస్టేజీతో సహా)

**Advertisement Tariff**

| | | |
|---|---|---|
| Back Cover Page (Colour) | Rs. 30,000/- | $ 500 |
| Back Inside Cover Page (Colour) | Rs. 20,000/- | $ 300 |
| Ist Inside Cover Page (Colour) | Rs. 20,000/- | $ 300 |
| Single Middle Page (Colour) | Rs. 15,000/- | $ 250 |

# మా సేవలు



ఎ.ఎస్. వైజయంతిదేవి


## 'సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్' హైదరాబాద్ & యు.ఎస్.ఏ., పర్లాకిమిడి (ఒరిస్సా) మరియు చెన్నై

సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ హైదరాబాద్ & U.S.A. అనే ఈ మా సంస్థ 1989, జూన్ 16వ తారీఖున, వాస్తుశిల్పి కవి, స్నేహశీలి, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బి.యన్.రెడ్డిగారి అమృత హస్తాలతో ప్రారంభించబడింది. రంగస్థల, సినీ కళాకారుడు, రచయిత, సాంస్కృతిక సారధి, భారత ప్రభుత్వ గేయ నాటక విభాగంలో 25 సం॥లు సేవలందించి, దేశవిదేశ కళాకారులకు వేదిక కల్పిస్తున్న కళాసారధి శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావుగారి సారధ్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ కళారంగంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. అమెరికాలో జరిగే ప్రతి తానా, ఆటా, నాటా లాంటి తెలుగు సంస్థలు చేసే ఉత్సవాలలో పాల్గొని ఎందరో కళాకారులను పరిచయం చేయటం జరిగింది. మా సంస్థ ద్వారా ఇటు భారత్‌లో అటు అమెరికాలోను ఎందరో వర్ధమాన కళాకారులు ప్రదర్శనలిచ్చి ప్రశంసలు పొందారు. 'నేత్ర' సంస్థ ద్వారా అంధ కళాకారుల సంగీత విభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేసి వారికి అండగా నిల్చింది. పద్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావుగారి విగ్రహ ప్రతిష్ట పర్లాకిమిడి (ఒడిస్సా)లో చైతన్య సంస్థతో కలిసి, ప్రతిష్ట చేయించి ఆ మహాగాయకునికి నివాళులర్పించి తన అభిమానాన్ని చాటుకుంది. అమెరికాలోను ఎంతోమంది పాఠకులు మా పత్రికని ఆదరించి ప్రోత్సహించటం మాకు సంతోషం కల్గిస్తుంది. ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా పొగడరా నీ తల్లి భూమి భారతిని; నిలుపురా నీ జాతి నిండు గౌరవము" అని గురజాడ వారన్నట్లుగా అమెరికాలో నివాసముంటున్న భారతీయులు చేసే కార్యక్రమాలలో పాల్గొంటూ తన అభిమానాన్ని చాటుకుంటున్నారు మా పత్రికా ప్రధాన సంపాదకులు. వరలక్ష్మి వ్రతాలు, సత్యన్నారాయణస్వామి వ్రతాల నుంచి చండీ హెూమం, గాయత్రి యజ్ఞం లాంటివి నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. అమెరికాలో 'వినాయకచవితి' ఉత్సవాలలో భాగం శ్రీ శాస్త్రి గారింట్లో వ్రతం జరిగింది. స్వామి విగ్రహాన్ని నిమజ్జనం చేయటాన్ని వీడియో తీయటం జరిగింది. అమెరికాలోని మన దేవాలయాలను సందర్శించి వాటి మీద 25 డాక్యుమెంటరీ తీయాలని ప్రయత్నం జరుగుతోంది. పర్లాకిమిడిలో నటుడు "సుమన్"కు సన్మానసభ ఏర్పాటు చేసి సన్మానించారు. అంతేగాకుండా "భోగరాజు సత్యనారాయణ" అనే వ్యక్తిని సన్మానించటం జరిగింది. గొప్పతనం ఎక్కడ ఉన్నా మంచితనం ఎక్కడ ఉన్నా కళాభిరుచి ఎక్కడ ఉన్నా మా సంస్థ వారిని గుర్తించి సన్మానిస్తుంది. కళాకారులను ప్రోత్సహిస్తుంది. జూలై 4, 5, 6వ తేదీలలో వాషింగ్టన్ డిసిలో జరిగే తానా ఉత్సవాలలో పాల్గొనేందుకు అమెరికా నుంచి ఆహ్వానం అందింది. తప్పక పాల్గొంటారు శ్రీ శ్రీపాద వేంకటసుబ్బారావు పర్లాకిమిడిలో "కళానిధి" అనే బిరుదుతో శ్రీ సుబ్బారావుగారిని సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ తానా తెలుగు మహాసభలు శ్రీ సతీష్ వేమనగారి సారధ్యంలో అద్భుతంగా జరగాలని వారికి, వారి కమిటీ సభ్యులకు మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**– ఎ.ఎస్. వైజయంతిదేవి**

హైదరాబాద్

# ఆర్భాటాలు - అహంకారాలు వద్దు



**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

నిజానికి మనిషి పుట్టింది సంతోషంగా బ్రతకటానికి. అనవసరపు ఆర్భాటాలకు అహంకారాలకు పోయి ఆ సంతోషాన్ని మనమే దూరం చేసుకుంటున్నాము. మనిషి జీవన క్రమంలో చాలా మార్పులు రోజు-రోజుకూ 'అతనిని-అతనికి' దూరం చేస్తున్నాయి. "అహం బ్రహ్మోస్మి" అనే వేదోక్తి మరచిపోతున్నాం. దేహాన్ని దేవాలయంగా భావించే భారతీయ ఉదాత్త సంస్కృతి పుస్తకాలలో మిగిలిపోతోంది. "సర్వేజనా స్సుఖినోభవంతు" అని ప్రార్థించే ప్రార్థన "స్వజనా స్సుఖినోభవంతు"గా మారిపోతోంది. మానవసేవ మాధవసేవ అనే మన మాట 'నేను - నా' దగ్గర ఆగిపోతోంది. దానికి తోడు అనవసరపు డాంబికాలు, దర్పాలు, గొప్పలు, చూపించుకోవటాలు, నటన ఎక్కువైపోతున్నాయి. కృత్రిమంగా సృష్టించుకున్న ఆ కపట వాతావరణంలో తనను తానే గొప్పగా, అందరికంటే తానే మిన్న అనే భావంతో అహంకార మాయాజాలంలో చిక్కుకుపోతున్నామని గూడా గమనించలేకపోతున్నాము.

మనిషి పయనం ఎటు? అధః పాతాళానికా? ఉచ్చ స్థితికా? ప్రతిమనిషి తనను తాను ప్రశ్నించుకోవలసిన సమయం ఆసన్నమయింది. మంచిని కాపాడి, సేవను ప్రోత్సహించి, ప్రేమను వ్యాపింపచేసి దైవత్వాన్ని చూడగలగాలి. అందరిలో తనని, తనలో అందరిని చూడగల గొప్ప భావ సంపదను సంపాదించాలి. చిన్న చిన్న అపోహలే, అపజయాలే ఓటమికిగా భావించటం మానేసి నిక్కచ్చిగా అర్థం చేసుకుని లోటు-పాట్లు ఉంటే వాటిపై పోరాడి గెలిచి, గెలుపుని స్వంతం చేసుకుని ఓ ఉదాహరణగా మిగలాలి. జీవితాన్ని భగవంతుడు ప్రసాదించిన వరంగా భావించాలి. జీవితానికి దూరమవ్వాలనే ఆలోచన నిద్రలోను చేయకూడదు. మానవ జన్మ దుర్లభమనీ మళ్ళీ మళ్ళీ రావటం కష్టమనీ అంటారు. ఎన్నో కోట్ల జన్మల తర్వాత మనిషిగా పుట్టడం అన్నది జరుగుతుందంటారు. మన పుణ్యఫలమే ఇలా మానవులుగా పుట్టేందుకు కారణం అంటారు.

మనిషి స్వచ్ఛంగా, నిర్మలంగా ఉండాలంటే మన పెద్దలు ఎన్నో దారులు చూపించారు. శరీరం హాయిగా ఆరోగ్యంగా ఉండాలంటే నీరు, మంచి ఆహారం, వ్యాయామము సక్రమంగా ఉండాలన్నారు. "శరీరమ్ ఖలు ధర్మసాధనమ్" అన్నారు కదా! శరీరం ఆరోగ్యం చాలా ముఖ్యం. ప్రాణాయామము, యోగా, ధ్యానం ద్వారా మనసు, శ్వాస కూడా స్వచ్ఛంగా అవుతాయి. ఆరోగ్యవంతమైన శరీరం, ఆరోగ్యవంతమైన మెదడే ఆరోగ్యవంతమైన జీవితానికి మూలం. అనవసరపు అహంకారం వలన అటు శారీరక - ఇటు మానసిక ఆరోగ్యమూ పాడయ్యే అవకాశం ఉంది. మెదడు - మేధస్సు స్వచ్ఛంగా ఉండాలంటే "జ్ఞానం" పెంచుకోవాలి. జ్ఞానం, విద్య పెరిగే కొద్దీ మనమేమిటో మనకు తెలుస్తుంది. ఆర్భాటాలు+డాబు-దర్పాలు, ఆడంబరాలు. ఎంత తుచ్ఛమైనవో అర్థం అవుతుంది. జ్ఞానం వెలుగులో ముందు - ముందు సాగుతూ ఎంతోమందికి దారిచూపే మార్గ దర్శకులవుతాం. మనలో ఉన్న అఖండమైన స్మరణశక్తి 'మననము-చింతనం' ద్వారా అధికమై దారి చూపుతుంది. అహంకారాన్ని విసిరిపారేస్తుంది. దూరంగా తోసేస్తుంది. అహంకారాన్ని సేవగా మార్చి మనల్ని సేవాతత్పరులుగా సమాజానికి అందిస్తుంది. మంచి ఆలోచనలు పూర్తిగా స్వచ్ఛంగా, నిర్మలంగా మారుస్తాయి. ఆలోచనల సమాహారమే మనిషి జీవితం. మన ఆలోచనలే మన భవిష్యత్తుని నిర్ధారిస్తాయి. సంపదకు మూలం త్యాగం అవుతుంది. ఉన్నది అందరికి పంచటంలో ఆనందం తెలుస్తుంది. నిస్వార్థభావన నిరాడంబరత్వానికి దారి తీస్తుంది. సచ్చిదానంద స్థితిని ప్రసారిస్తుంది. సంఘం శరణం గచ్ఛామి అంటూ సేవకులుగా, ఆ దేవదేవుని శరణాగతి వేడేందుకు దోహదపడుతుంది.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# జయకేతనం - మోదీగారి ఓట్ల సునామీ



భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారు

భాజపా సారధ్యంలో ... 43.8 శాతం ఓట్లతో 350కి పైగా లోక్‌సభా స్థానాలు సాధించి తన సత్తా చాటుకుంది. చరిత్రాత్మక విజయం సొంతం చేసుకుంది. గత ఎన్నికలలో 2014లో మోదీ హవాలో కొత్తగా చేజిక్కించుకున్న 104 సీట్లలో 8 తప్ప అన్నీ నిలబెట్టుకుంది. కొత్త శతాబ్ది అవసరాలకు, యువభారత్ ఆకాంక్షలకు ధీటుగా "నయా ఇండియా" నిర్మాణానికి అనువుగా ప్రజలు ఇచ్చిన అపూర్వ తీర్పు ఇది. నిజానికి బలమైన ప్రతిపక్షంగానీ లేదా మోదీ హవాను ఛాలెంజ్ చేయగల గట్టి పోటీ లేదనీ చెప్పాలి. 135 కోట్ల భారతీయుల ఆకాంక్షలు అన్నీ సాకారం చేయాల్సిన గొప్ప బాధ్యతను మోదీ భుజాలకెత్తారు ప్రేమగా. 1952 నాటి ఎన్నికలలో కేవలం 3 స్థానాలే గెలిచిన భారతీయ జనతా పార్టీ 2014 నాటికి 252 స్థానాలతో అధికారంలోకి వచ్చింది. తిరిగి 2019 అంటే ప్రస్తుతం 303 స్థానాలకు ఎదిగి విజయఢంకా మ్రోగించింది. (ఇవి కేవలం భాజపా సొంతంగా గెలిచి స్థానాలు, భాజపా రాజకీయ ప్రస్థానంలో ఇదో మైలు రాయి) అని చెప్పచ్చు.

అఖిల భారతావని అనూహ్యమైన తీర్పునిచ్చింది. తూర్పు నుంచి పడమర వరకు ఒకటే గాలి అదే భాజపా హవా. సొంతంగానే 303 స్థానాలను గెల్చుకుని విజయదుందుభి మ్రోగించింది. నిజానికి చెప్పాలంటే ఇది భాజపా విజయం అనే కంటే మోదీ విజయం అనచ్చు. అన్నీ తానై భాజపా, మిత్రపక్షాలను గెలిపించారు. మంచి ప్రణాళికతో ముందుకు సాగారు.

"ఈ దేశం నాకు చాలా ఇచ్చింది. మీరు ఎన్నో ఆశలతో ఈ ఫకీర్ జోలె నింపారు. ఈ తీర్పుతో మీ ఆశలు, ఆకాంక్షలు, కలలు, సంకల్పాలు ముడిపడి ఉన్నాయి. దాన్ని నేను మనస్ఫూర్తిగా అర్థం చేసుకున్నా. 2014లో నా గురించి పెద్దగా తెలియకపోయినా నాపై భరోసా ఉంచారు. ఇప్పుడు తెల్సాక కూడా మరింత శక్తినిచ్చారు. ఈ తీర్పు వలన నా బాధ్యత మరింత పెరిగింది. ఇప్పుడు నేను చేసేది వాగ్దానం అనుకోండి. సంకల్పం అనుకోండి. లేదంటే సమర్పణం అనుకోండి. మీరు నాకు ఇచ్చిన పనిని తప్పుడు ఉద్దేశ్యంతో తప్పుడు నియమావళితో చేయను. ప్రజల ముందు మాట్లాడిన ప్రతి మాటనూ నిలబెట్టుకోవటానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను".

పని చేస్తూ పోతున్నప్పుడు తప్పు జరగొచ్చుకానీ.. ఉద్దేశ పూర్వకంగా తప్పు చేయను. బాధ్యతారహితంగా, విధానం లేకుండా ఏ పనీ చేయను. దేశ ప్రజలు నాకు ఎంతో పెద్ద బాధ్యత ఇచ్చారు. అందువల్ల నాకోసం నేను ఏదీ చేసుకోను. ఇక మీదట నా ప్రతిక్షణం, శరీరంలో ప్రతీకణం కేవలం దేశ ప్రజల కోసమే అంకితం" – అన్నారు భారత ప్రధానిగా రెండోసారి అద్భుత విజయాన్ని కైవసం చేసుకున్న చాయ్‌వాలా నరేంద్ర దామోదర్ దాస్ మోదీ. సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్యుడిగా ఎదిగిన మోదీ, భాజపాకు పర్యాయ పదం మోదీ అనడంలో ఎలాంటి అనుమానం లేదు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా సంఘ్ పరివార్ నిర్ణయిస్తే అనుభవంలేని మోదీ ప్రజల నమ్మకాన్ని గెలిచి ముఖ్యమంత్రి పీఠాన్ని అలంకరించారు. తన కార్యదక్షతతో సాంకేతికను జోడించి అభివృద్ధి పథంలో నడిపించారు. 2014లో గుజరాత్ అభివృద్ధిని ఉదాహరణగా చూపించటం ఎన్నికల ప్రచారంలో చూపించటం కూడా 2014 నాటి విజయానికి కారణం అయింది. తిరిగి రెండోసారి 2019న అఖండ విజయం సాధించారు. రాత్రికి రాత్రి నోట్ల రద్దు, జిఎస్‌టి, చాయ్ పే చర్చా, మన్ కీ బాత్, నీతి ఆయోగ్, స్వచ్ఛ భారత్, "బేటి బచావో, బేటీ పడావో", డిజిటల్ ఇండియా, జన్‌ధన్ యోజన, అటల్ ఫించన్ యోజన, నమామి గంగ, స్వాభిమాన్, స్వావలంబన్, నయా భారత్ – అంటూ ఎన్నో కార్యక్రమాలతో ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. తిరిగి ప్రధాని అయ్యారు. ఇంకెన్నో మంచి ప్రజా సంక్షేమ పథకాలతో భారత్‌ని ఉజ్జ్వలంగా ఉంచాలని శుభాకాంక్షలు అందించినారు.

# అమెరికా అధ్యక్షులు శ్రీ డొనాల్డ్ ట్రంప్ గారు



**అమెరికా అధ్యక్షులు శ్రీ డొనాల్డ్ ట్రంప్ గారు**

అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా చాలాసార్లు ప్రయత్నాలు చేసి చివరకు 2015లో సాధించారు డొనాల్డ్ ట్రంప్. 2016 నవంబర్‌లో జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా ఎన్నిక అయ్యారు. జూన్ 14, 1946న అమెరికా రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త, బుల్లితెర వ్యాఖ్యాత రచయిత తర్వాత అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఫ్రెడ్ ట్రంప్ – మేరీ అన్నా మెక్‌లాయిడ్ దంపతులకు రెండో సంతానంగా న్యూయార్క్‌లో జన్మించారు. తండ్రి జర్మనీకి చెందినవాడు, తల్లి స్కాట్లాండ్‌కు చెందినది. వీరికి మొత్తం నలుగురు సంతానం. వీరిలో ట్రంప్ రెండోవారు. ఇతని బాల్యం, విద్యాభ్యాసం అంతా న్యూయార్క్‌లోనే పూర్తయ్యింది. 13వ ఏట కొన్ని పరిస్థితుల వల్ల పాఠశాలలో చదువు ఆపి మిలటరీ అకాడమీలో చేరారు. అక్కడే హైస్కూలు విద్య పూర్తి చేశారు. అర్థశాస్త్రంలో డిగ్రీ చేశారు. అమెరికాలోని కుబేరులలో ఒకరుగా స్థానం సంపాదించిన వ్యాపారవేత్త. ఆయన హోటల్, కేసినో, రియల్ ఎస్టేట్, అందాల పోటీల నిర్వహణ లాంటి ఎన్నో వ్యాపారాలు చేశారు. ట్రంప్ ఆర్గనైజేషన్ అమెరికా వ్యాప్తంగా గోల్ఫ్ కోర్సులను నిర్వహిస్తుంది. అంతే కాకుండా సామాజిక సేవా రంగంలోనూ ఈయనకు ప్రవేశం ఉంది. అమెరికా స్థిరాస్తి వ్యాపారంలలో శిక్షణ కోసం ట్రంప్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. తర్వాత కొన్ని కారణాలవల్ల దీనిని మూసి వేశారు. అంతే కాకుండా 1988లో డొనాల్డ్ ట్రంప్ ఫౌండేషన్ ఒకటి నెలకొల్పారు. ట్రంప్ రాజకీయ ప్రస్థానం పార్టీలు మారుతూ వచ్చింది. మొదట రిపబ్లికన్ పార్టీకి మద్దతున్నిచ్చారు. తర్వాత రిఫార్మ్ పార్టీకి మారారు. తర్వాత డెమోక్రాట్‌గా మళ్ళీ రిపబ్లికన్ పార్టీకి మారుతూ వచ్చారు. అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికయ్యారు. వారు ప్రెసిడెంట్‌గా పదవిని అలంకరించిన మొదలు నేటి వరకు ఎన్ని విమర్శలు ఎదుర్కొన్న అత్యంత విజయవంతంగా సమర్థవంతంగా పరిపాలిస్తున్న శ్రీ డొనాల్డ్ ట్రంప్‌గారికి మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**ఎస్.వి. సుబ్బారావు**
చీఫ్ ఎడిటర్ & పబ్లిషర్

# గౌ॥ శ్రీ జగన్ - ప్రభంజనం - జగన్మోహనం



జగన్ 1972 డిసెంబర్ 21న వై.ఎస్. రాజశేఖరరెడి, విజయలక్ష్మీలకు జన్మించారు. "యెడుగూరి సందింటి జగన్‌మోహన్‌రెడ్డి"ని అందరూ ముద్దుగా పిల్చుకున్నారు. "జగనన్న" అని తండ్రి అడుగుజాడల్లో 2009లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి. ఆ ఏడాదే దురదృష్టవశాత్తు వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి మృతి చెందడంతో రాజకీయంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అప్పటికే కడప నుంచి కాంగ్రెస్ ఎం.పి.గా గెలిచారు. తండ్రి మృతిని ఎందరో అభిమానులు తట్టుకోలేక ప్రాణాలు వదిలేయటం జగన్ తట్టుకోలేక ఓదార్పు యాత్ర చేశారు. దీనికి అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం అభ్యంతరం చెప్పటంతో జగన్ తన ఎం.పి. పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బయటకు వచ్చారు. ఏలూరు నుంచి 2010 ఏప్రిల్ 09న మొదలైంది ఓదార్పు యాత్ర మొదలైంది. నవంబర్‌లో పదవికి రాజీనామా. 2011 మార్చి 11న "వైకాపా" ఏర్పాటు ప్రకటన తూర్పుగోదావరి జిల్లాలో జగ్గంపేటలో. మళ్ళీ 2011లో కడప ఎం.పి.గా ఘన విజయం. ఇలా 2019 నాటికి ముఖ్యమంత్రిగా మే 30, 2019న ప్రమాణ స్వీకారం. ఇదంతా చూస్తుంటే అద్భుతం – ఓ సినిమా కథలా అనిపిస్తుంది. కాని ఎంతో జాగ్రత్తగా ఎదిగిన వైకాపా ప్రయాణం – విజయం వైపు.

"ఒక్క అవకాశం" – అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగారు. అద్భుతమైన పాలన ఇస్తామని ప్రజల విశ్వాసాన్ని గెలిచారు. నవరత్నాలు – విజయ దీపికలయ్యాయి. విజయ కేతనాన్ని ఎగరేసాయి. నవరత్నాల మాల ప్రజల మెడలో వేశారు. విజయమాల ప్రజలు వేశారు. నవరత్నాలు : 1. రైతు భరోసా. అధికారానికి వచ్చిన రెండో సంవత్సరం నుంచే పంట వేసే సమయానికి అంటే మే నెలలోనే రూ. 12,500 చొప్పున రైతులకు పెట్టుబడి సాయం. పంటల భీమా ప్రీమియం చెల్లింపు, వడ్డీ లేని రుణాలు, ఉచితంగా బోర్లు వ్యవసాయానికి 9 గంటల కరెంట్. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి 7 లక్షల వైఎస్ఆర్ భీమా. 2. జలయజ్ఞం, 3. మద్య నిషేధం, 4. ఆరోగ్యశ్రీ, 5. ఫీజు రీయింబర్స్‌మెంట్, 6. పేదలందిరికీ ఇళ్ళు, 7. వైఎస్సార్ ఆసరా, చేయూత (మహిళలకు), 8. 60 సంవత్సరాల నుంచే 3000/– ఫించన్ల పెంపు, 9. పిల్లలను బడికి పంపే ప్రతి పేద మధ్యతరగతి తల్లికీ ఏటా 15 వేల రూపాయల సాయం. "రావాలి.. జగన్ – కావాలి జగన్" అనే ప్రచార వీడియోను యూట్యూబ్‌లో 2.23 కోట్ల మంది ప్రజలు చూడటం, సోషల్ మీడియాలో బాగా వైరల్ అవటం, ఇది సూపర్‌హిట్ అవటం అనేది గొప్ప ప్రచారం జరిగింది అని చెప్పవచ్చు. ప్రజల నాడి పట్టుకోవటంలో వంద శాతం జగన్ కృతకృత్యుడయ్యాడనేందుకు అఖండ విజయమే నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తరాంధ్రతో మొదలైన ఓట్ల సునామీ కోస్తాంధ్ర మీదుగా రాయలసీమ దాకా ఉప్పొంగి వైకాపా అధినేత జగన్ మోహన్‌రెడ్డికి అపూర్వ విజయమాల అలంకరించింది. ఖడ్గచాలనం కాదు. కరచాలనం కావాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. అభినందలు, ఆశీస్సులు తెల్పారు. డిఎంకె అధినేత స్టాలిన్ ప్రసంగించారు.

3600 కి.మీ. పాదయాత్రలో ప్రజల కష్టాల్ని చూశా. వారి బాధలు విన్నా, వారందరికీ అండగా ఉంటానని హామీ ఇస్తున్నా. నాపై రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, అంచనాలన్ని నిలబెట్టుకుంటా. ఆరు నెలల నుంచి ఏడాది వ్యవధిలో పాలన అంటే ఏమిటో... గొప్ప పరిపాలన ఎలా ఉంటుందో చూపిస్తా". ప్రభుత్వపరంగా ప్రజలకు పక్కాగా రావాల్సినవేవి కూడా దేహి అని అడగాల్సిన అవసరం లేకుండా పాలిస్తా. కులం, మతం, ప్రాంతం, వర్గం, రాజకీయాలు, పార్టీలేవీ చూడబోను. అర్హులైన ప్రతి ఒక్కరిని నా ప్రభుత్వంలో నా వాళ్ళుగానే భావిస్తా" అంటూ అవినీతిరహిత పరిపాలన ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ ప్రమాణ స్వీకారోత్సవానికి జనం పోటెత్తారు. దేశవిదేశీ ప్రతినిధులు వీక్షించారు. శుభాకాంక్షలు అందించారు. మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందిస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

కులాన్ని దాచుకున్నంత మాత్రాన "కుభేదవు" కావు

# రెండోసారి ఘన విజయంతో ముఖ్యమంత్రి పీఠాన్ని అలంకరించిన
# శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు

అలుపెరగని నాయకుడు. వయస్సు 6 పదులైనా అనుకున్నది సాధించే వరకు నిద్రపోని పట్టుదలగలవాడు. 2014లో మొదటిసారి క్రొత్త రాష్ట్రాన్ని మొదటి ముఖ్యమంత్రిగా గద్దెకెక్కిన కేసీఆర్ 2019 ఎన్నికలలోను అఖండ విజయం సాధించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. రెండవసారి కూడా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. ముఖ్యంగా 2 పడక గదుల ఇళ్ళు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, పాఠశాలలో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం, గ్రామజ్యోతి పథకం, మంచినీటి, సాగునీటి పథకాలతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణ హెల్త్‌కార్డు ఎంతో మందికి ఆర్థిక సాయంతో మంచి వైద్యాన్ని అందించాయి. ఆసరా పెన్షన్, మిషన్ కాకతీయ ద్వారా నీటిగుంటలు, చెరువుల పూడికలు వల్ల ఎన్నో ప్రాంతాలకు నీటి సమస్య తీరింది.

తెలంగాణ ప్రజల ప్రియతమ నాయకుడు అలుపెరుగని కేసీఆర్ ఎన్నో పథకాలలో అభివృద్ధి పథంలో సాగుతోంది. ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రైతు బంధు పథకం, అమ్మ ఒడి మరియు కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి పథకం, కళ్యాణలక్ష్మి పథకం, షాదీ ముబారక్, చేనేత లక్ష్మి లక్ష్మి పథకం, తెలంగాణ ఆసరా పింఛన్ పథకం, తెలంగాణ గ్రామజ్యోతి పథకం, తెలంగాణ పల్లె ప్రగతి పథకం, తెలంగాణ హరిత హారం, ఫైబర్ గ్రిడ్ పథకం, మన ఊరు – మన ప్రణాళిక పథకం, మిషన్ కాకతీయ (46 వేలకు పైగా పూడిపోయిన చెరువులను మిషన్ భగీరథ పథకం ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించే ఉద్దేశ్యంతో) షీ టీమ్స్ (మహిళల రక్షణ, భద్రత కోసం, విద్యార్థినులపై వేధింపులు అరికట్టడం, ఈవ్ టీజర్లకు కౌన్సిలింగ్ ఇవ్వటం) టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్), టీ హబ్ (ఆలోచనలతో రండి – ఆవిష్కరణలతో వెళ్ళండి' అనే నినాదంతో స్టార్టప్ కంపెనీలకు కూడా చేయూత) టీఎస్‌ఐపాస్ (నూతన పారిశ్రామిక విధానం), నీ హబ్ (ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ హబ్ ఇది).

ఇంతే కాకుండా తెలంగాణ బిసి కమీషన్, తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మొదలైన ఎన్నో ప్రజోపకరమైన విధానాలతో తెలంగాణ రాష్ట్రం – బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం అందరి చూపు జూన్ 21న ప్రారంభం కాబోతున్న "కాళేశ్వరం ప్రాజెక్టు"పై ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలో కన్నేపల్లి గ్రామం దగ్గర గోదావరి నది మీద నిర్మిస్తున్నారు. దీని ఆయకట్టు 45,000 ఎకరాలు. సుమారు 235 టి.ఎం.సి. నీటిని ఎత్తిపోయటమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు నిర్మించబడుతోంది. దాదాపు 80,500 కోట్ల రూపాయల అంచనాతో నిర్మించబడుతోంది. ఇదో అద్భుతం అని చెప్పవచ్చు. ఇదో గొప్ప ఆవిష్కృతం. రోజుకు దాదాపు 3000 ఇంజనీర్లు, 6000 మంది కార్మికులు పని చేస్తున్నారు. రోజుకు రెండు లక్షల సిమెంట్ బస్తాలు ఉపయోగిస్తున్నానరు. 20 లిఫ్టులు, 19 పవర్ హౌజ్‌లు, 19 జలాశయాలతో నిర్మించే ఈ ప్రాజెక్టు చాలా పెద్దది. నిజానికి ఇంజనీర్ల అద్భుతం ఇది. 3 సంవత్సరాల వ్యవధిలో 1/3 దాదాపు పనిని పూర్తి చేయగలగటం ఎందరినో ఆశ్చర్య చకితులను చేస్తోంది. అందరూ ఇది ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యం అంటున్నారు. 45 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. నీళ్ళు లేక బీళ్ళుగా మారిన భూములు తిరిగి జలకళతో సస్యశ్యామలం అవుతాయి. ఎందరో రైతుల జీవితాలు బాగుపడతాయి. తెలంగాణ భగీరథుడు కేసీఆర్ 4992 మెగావాట్ల విద్యుత్తు జనరేట్ గలదీ ప్రాజెక్టు. నిజానికి గోదావరి జలాలను పొలాలకు మళ్ళించాలంటే ఎత్తిపోతలే అవసరమని 31 జిల్లాలలో జలసిరులతో నింపాలని ఎన్ని అవరోధాలు ఎదురైనా ప్రాజక్టుని విజయవంతం చేస్తున్నారని పలువురు విజ్ఞులు అభినందిస్తున్నారు. అందరి ఆకాంక్షల అభినందనల మధ్య జూన్ 21న ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరగనుంది. ఎందరి జీవితాలతో సంతోషాలతో నింపనుంది. ఈ కార్యక్రమానికి ఎ.పి. సీఎం మరియు మహారాష్ట్ర సి.ఎం.లు హాజరవుతున్నారు.

తెలంగాణను బంగారు తెలంగాణగా మలిచేందుకు క్రొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్ర సమితికి మరియు ప్రభుత్వానికి మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# భారత్‌లో ఎన్నికలు

భారతదేశం యావత్తు ఉత్కంఠ. ఎన్నికల జ్వరం. ఇటు ఈ తాపం. అటు ఎండల వేడికి తాపం. సామాన్యుడి దగ్గర నుంచి అసామాన్యుని వరకు, ఓటరు దగ్గర నుంచి అభ్యర్థి వరకు ఊపిరి సలపనంత ఆసక్తి. ఎన్నెన్నో అంచనాలు. ఉత్కంఠను మరింత పెంచుతాయి. ఆదివారం 19.05.2019 సాయంత్రం 6.30 గం॥ల తర్వాత ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు, అందరూ సామాజిక మాధ్యమాలకు అతుక్కుపోయారు. టి.వి.లు అన్ని ఇండ్లలో ఆన్ అయ్యాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు సాధించాలి. అంటే 272 స్థానాలలో విజయం సాధించాలి. సర్వే సంస్థలన్నీ ప్రధాని పీఠం మళ్ళీ నరేంద్ర మోదీకేనని వెల్లడించాయి. 17వ లోక్‌సభ ఎన్నికలు చివరి దశ ఆదివారం ముగిసింది. ఉత్తరప్రదేశ్‌లో భాజపాకు కొంచెం గట్టి దెబ్బే తగలచ్చునని పేర్కొన్నాయి. ఎన్.డి.ఎ.కు స్పష్టమైన మెజార్టీ. ఎక్కువ సీట్లతో ఎన్‌డీయే గెలుస్తుందని అంచనాలు ప్రకటించాయి.

ఇది ఇలా వుంటే రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను తెరాస గెలుచుకుంటుందని 12-16 స్థానాలు రావచ్చునని వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీపై సర్వే సంస్థలు తలో లెక్క పరాన్నర భిన్నంగా అంచనాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పరస్పర భిన్నంగా ఉన్నాయి. కొన్ని సంస్థలు తెలుగుదేశానిది పైచేయి అంటే, కొన్ని సంస్థలు వైకాపాది పైచేయిగా ఉంటుందని వెల్లడించారు. ఏది ఏమైనా 23వ తారీఖు కోసం అందరూ వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నది నిజం.

23వ తారీఖు రానే వచ్చింది. అందరి అంచనాలు ఒక వైపు ఎదురు చూస్తుంటే వాస్తవచిత్రం తెరమీదికి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలలో భాజపా ఘనవిజయం కమలనాథులకు ఒంటరిగానే 303 స్థానాలు. కమలం ధాటికి కొట్టుకుపోయాయి విపక్షాలు. ఎన్‌డీయే పక్షాలతో కలిసి 353 సీట్లతో తిరిగి అధికారం సంపాదించుకుంది. 52 స్థానాలకే కాంగ్రెస్ పరిమితమైపోయింది. కర్ణాటకలోనూ పరాజయమే మిగిలింది. తమిళనాడులో డి.ఎం.కే., ఆంధ్రప్రదేశ్‌లో వైకాపా హవా అనూహ్యమైన సమాచారం తెలిసింది. అఖిల భారతావని అనూహ్యమైన తీర్పు ఇచ్చింది. మొత్తం మీద మళ్ళీ మరోమారు మోదీ సర్కారు కొలువు తీరింది. 30వ తారీఖు రాష్ట్రపతి భవన్ వేదికగా ప్రమాణ స్వీకార కార్యక్రమం రంగరంగ వైభవంగా జరిగింది. 57 మందితో కేంద్రమంత్రి మండలి ఏర్పాటు. 24 మందికి కేబినెట్, 9 మందికి స్వతంత్ర హోదా. 24 మంది సహాయమంత్రులు. క్రొత్తవారికి పెద్దపీట వేశారు. మంత్రి మండలిలో 20 మంది క్రొత్తవారే.

ఇటు ఆంధ్రప్రదేశ్‌లో వైకాపా హవా ప్రభంజనం సాగింది. అసెంబ్లీ మరియు లోక్‌సభ ఎన్నికలలోను జగన్ సమ్మోహన విజయం వైకాపా అంచనాలనే తారుమారు చేస్తూ అత్యధిక మెజారిటీ ఊహించనంతగా వచ్చింది. తిరుగులేని గెలుపు. తెలుగుదేశం పార్టీకి ఘోర పరాజయం మిగిల్చింది. 175 అసెంబ్లీ స్థానాలకుగాను వైకాపా 151, తెలుగుదేశం 23, పార్లమెంట్ 25 స్థానాలలోను వైకాపా 22, తెదేపా 3 సాధించాయి. 30వ తారీఖు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం రంగరంగ వైభవంగా అభిమానులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, ప్రత్యేక అతిథులు, ఆత్మీయుల శుభాకాంక్షలతో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. కోటి ఆశలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుపరిపాలనను ఆహ్వానిస్తున్నారు. క్రొత్త ముఖ్యమంత్రి గౌ॥ జగన్ మేనిఫెస్టోలోని ప్రతి మాటను నిజం చేస్తానని చెప్పారు. ప్రధాని మోదీ గారికి మరియు ఏపి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారికి మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేస్తున్నాం – జైహింద్.

# తానా వ్యవస్థాపకులు, ఆదర్శ పురుషులు పలువురి వైద్యులకు మార్గదర్శి, సహృదయులు మా పత్రిక నిత్యప్రోత్సాహకులు

# డా॥ కాకర్ల సుబ్బారావుగారు, హైదరాబాద్



భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టం గట్టి తమ సంతానాన్ని వారసత్వ సంపదగా అందిస్తూ ముందుకు సాగుతున్న మన సోదర భారతీయుల స్వదేశ ప్రేమ శ్లాఘనీయం. వారి వారి పనులలో ఎంతో బిజీగా ఉన్నా వారివారి కార్యక్రమాలను ఎంతో నిష్ఠగా క్రమశిక్షణగా చేసుకుంటూ సామాజిక సేవతోపాటుగా స్వదేశ ప్రగతి కోసం కలలు కంటూ ముందుకు సాగుతున్నారు. ఎన్నో బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాంప్రదాయ నృత్యాలు, జానపద నృత్యాలు, సంగీత విభావరులు, సాహిత్య సమావేశాలు, మహిళా ప్రగతి సమావేశాలు, యువకులకు భావి నిర్దేశనం చేసే విధంగా మార్గదర్శక కార్యక్రమాలు ఇటు వినోదం అటు విజ్ఞానం రెండు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. పెద్దలు అనుభవంతో చెప్తుంటారు. మనిషికి అష్టైశ్వర్యాలున్నా పంచుకునే తోడు, గుర్తింపు, కొంచేమంత ప్రేమ లేకపోతే ఆనందం ఉండదు" అని, అందుకే ఎక్కడున్నా తన వారిని కలుపుకుని ఓ వేదిక ఏర్పాటు చేసుకుని అభిప్రాయాలు పంచుకుంటారు. స్నేహాన్ని పెంచుకుంటారు. ఇలాంటి వేదికకు పునాది వేసిన వాళ్ళు ఎంత శ్రమించారో అందరినీ ఒక వేదిక మీదకు తీసుకువచ్చే ప్రయత్నం కొంత ప్రణాళికాబద్ధంగా చేశారో అన్నది మన ఊహకు అందదు. అలాంటి ఓ మహామహుని ఓసారి జ్ఞాపకం చేసుకుందాం. ఇప్పటికీ వారి సేవలు మనం పొందుతున్నాం. వారే 'తానా'కు పునాది వేసిన డా॥ కాకర్ల సుబ్బారావుగారు. 40 వసంతాలు నిండిన తానాకు పునాది వేశారు. అమెరికాలో తెలుగువాళ్ళని ఒక గొడుగు క్రిందికి తెచ్చిన ఘనుడు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (TANA) మొట్టమొదటి అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు.

"I pass through this life only once let me do the maximum good to the largest number of people" – ఇదీ ఆయన మాట. వీరి వైద్యసేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2000 సం॥లో పద్మశ్రీ అవార్డుని బహూకరించి సత్కరించింది. 2001లో ఇండియా రేడియాలజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ వారి అనుబంధ ఆంధ్రప్రదేశ్ చార్టర్ "జీవిత కాలపు కృషి అవార్డు" ఇచ్చి సత్కరించింది. మంచి రేడియాలజిస్ట్‌గా ఎందరికో జీవితాన్నిచ్చిన వీరికి ఎన్నో అవార్డులు రివార్డులు, ఎక్కువేమీ కాదు.

జనవరి 25, 1925న పెదముత్తేవి, కృష్ణా జిల్లా, ఇప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జన్మించారు. వృత్తిపరంగా వైద్యుడు. ప్రవృత్తి పరంలో సేవాదురంధరుడు. 1954లో అమెరికా వెళ్ళారు. 1956లో ఇండియా వచ్చి ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ప్రధాన రేడియాలజిస్ట్‌గా సేవలందించారు. 1970లో మళ్ళీ అమెరికా వెళ్ళి ఎన్నో హాస్పిటల్స్‌లో సేవలందించారు. 1986లో ఇండియా వచ్చి నిమ్స్‌లో చేరి దారి రూపురేఖలు మార్చారు. అన్ని విభాగాలను అభివృద్ధి చేశారు. రేడియాలజీలో అనేక పుస్తకాలు మరియు జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాలు వ్రాశారు. ఎందరో వైద్యవిద్యార్థులకు ఇవి చాలా సహకరిస్తాయి. ఎన్నో వైద్య ఉపన్యాసాలు ఇచ్చారు. ఉత్తర అమెరికాలోని తెలుగు ప్రజలకు తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు మరియు పరివ్యాప్తం చేయటానికి ఎంతో సహాయం చేసి తెలుగువారి హృదయంలో స్థానం సంపాదించారు. 1977లో మొదటి జాతీయ సమావేశం జరిగింది. ముప్ఫై వేల మందికి పైగా సభ్యులుగల తానా అతి పెద్ద ఇండో–అమెరికా సంఘాల్లో ఒకటి. ఉత్తర అమెరికాలో రాణిస్తున్న తెలుగు వారిని గుర్తించి పురస్కారాలతో సత్కరించటం, ప్రతిభావంతులను ప్రోత్సహించటం చేస్తున్నారు.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# 22వ తానా ఉత్సవాలు రంగరంగ వైభవంగా

**22వ తానా ఉత్సవాలు జూలై 4 నుంచి 6 వరకు వాషింగ్టన్ డిసిలో వైభవంగా జరుగుతున్నాయి.**





**సతీష్ వేమన,** అధ్యక్షులు
22వ తానా మహాసభలు, 2019

"అయినవారెవరూ అందుబాటులో లేని దేశంలో ఆపదలెదురైనప్పుడు అండగా నిలిచే ఆత్మీయులే – మన తానా సభ్యులు" – అంటూ భరోసా ఇస్తూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం పిలుపునిస్తోంది. మన హృదయాలలో స్థిరస్థానం సంపాదించింది. 1977లో న్యూయార్క్‌లో ప్రారంభమై అంచెలంచెలుగా తన పరిధిని, సేవా కార్యక్రమాలను, సంస్కృతి, సాంప్రదాయాలను రక్షిస్తూ తెలుగువారికి అండదండలుగా ఎదుగుతోంది, వెలుగుతోంది తానా! లాభాపేక్షలేని సంస్థ. తన సుదీర్ఘ ప్రయాణంలో ఎందరో మహానుభావులను. కళాకారులను, సంగీత కోవిదులను, గాయకులను, గాయనీమణులను గుర్తించి వారిని తానా సభలకు ఆహ్వానించి సత్కరిస్తూ తమ దేశము పట్ల ప్రేమను చాటుతున్నారు. గత 15 సంవత్సరాల నుంచి అనేక కళలను ప్రోత్సహిస్తున్నారు. ఎవరికి ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా ప్రత్యేకంగా భారతదేశం నుంచి వచ్చిన తెలుగువారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. తెలుగు మహామహులకు జీవన సాఫల్య పురస్కారాలనిచ్చి సన్మానించి తమ అభిమానాన్ని తెలియజేస్తున్నారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇచ్చి సహాయం అందిస్తున్నారు. అంతేగాకుండా సాహిత్య రంగంలోను కవులను, రచయితలను సత్కరిస్తున్నారు. వర్ధమాన రచయితను ప్రోత్సహించి పోటీలు నిర్వహించి బహుమతులు అందచేస్తున్నారు.

వ్యాపార రంగంలోను ఎందరో క్రొత్తవారికి చేయందించి క్రొత్త క్రొత్త వ్యాపారాల అభివృద్ధికి సహాయపడుతున్నారు. తెలుగు పద్యగద్య రచనలను ప్రోత్సహించి సత్కరిస్తున్నారు.

తెలుగు భాషాభివృద్ధికి అంతులేని సేవలందిస్తున్నారు. ఇటు భారతదేశంలోను, ఇటు అమెరికాలోను తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు పట్టం కడుతున్నారు. పండుగలు, వ్రతాలు, నోములు, సాంప్రదాయ విధానాలకు అందరికీ అర్థం అయ్యేలాగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేగాకుండా ఎన్నో పుస్తకాలను తెలుగు నుంచి ఇంగ్లీషులోకి అనువదించి తెలుగు భాషాభిమానాన్ని ప్రకటిస్తున్నారు. 'కన్యాశుల్కం' లాంటి గొప్ప రచనలను ఆంగ్లంలోకి అనువదించటం వలన చాలా మందికి అర్థం అవుతుంది. అదే పని తానా చేయటం హర్షనీయం.

"ఐక్యత, నైపుణ్యం – పురోగమనం" అనే టైటిల్‌తో 22వ తానా మహాసభలు మన ముందుకు వచ్చాయి. ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, శ్రీ రాఘవేంద్రరావు, శ్రీ అశ్వనీదత్, శ్రీ శివ కొరటాల, శ్రీ సునీల్, శ్రీ నారా రోహిత్, శ్రీ కపిల్‌దేవ్, సునీత, సుమ, రవిప్రకాష్, ఎర్రబెల్లి దయాకరరావు, శ్రీ వై.ఎస్. చౌదరి, శ్రీ టి.జి. వెంకటేష్, స్వామి పరిపూర్ణానంద, శ్రీ వెంకయ్యనాయుడు, (తానా ప్రెసిడెంట్ సతీష్ వేమన, కో–ఆర్డినేటర్ డా॥ వెంకటరావు ముల్పూరి, చైర్మన్ డా॥ నరేన్), శ్రీ కీరవాణి, శ్రీ తమన్, కమలినీ ముఖర్జీ, శ్రీ శ్రీనివాసగౌడ్, శ్రీ గరికపాటి మోహన్‌రావు, శ్రీ వంశీ, శ్రీ నవీన్, శ్రీ నరేంద్ర చౌదరి, శ్రీ సి.ఎం. రమేశ్, శ్రీ కె.వి. విజయేంద్రప్రసాద్ మొదలైన వారెందరో ఈ సభలకు హాజరై జయప్రదం చేస్తున్నారు.

**తప్పుని ఒప్పుకోవడం గొప్ప లక్షణాల్లో ఒకటి**

విచిత్రం ఏమిటంటే తానా ఉత్సవాలలోని అన్ని కార్యక్రమాలు అద్భుతంగా ఉంటాయి. 'ఇది బాగుంది' అని ప్రత్యేకంగా దేనిని గురించి చెప్పలేము. ఒకదానిని మించి వేరొకటి అన్నట్లు పోటాపోటీగా ఉంటాయన్నీ. అంతేగాదు అన్ని ఏర్పాట్లు అంతే సదుపాయంగా ఉంటాయి. అమెరికా గడ్డపై తెలుగు వెలుగులు ధగధగలాడుతాయి. అమెరికాలోని తెలుగువారినే కాదు అనేక దేశాల వారిని ఆకర్షిస్తాయి. ముఖ్యంగా భారతదేశంలోని తెలుగు రాష్ట్రాల వారికి ఇవెంతో ప్రత్యేకం. తానా దినదిన ప్రవర్థమానంగా ఎదిగి ఎంతోమందికి నీడను, చేయూతను ఇస్తోంది. ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే పండుగ ఓ అద్వితీయ సందర్భం.

ఇంటి ముంగిట పూచే రంగవల్లుల సుమాలలా, తంగేడు పూలలా పచ్చగా దిగంతాల కీర్తి, ఖ్యాతి, ఠీవి దివిటీలు వెలిగించగా అందరి హృదయాలలో ఆనందాల పన్నీటి జల్లులు కురిస్తాయన్నది సత్యము. ఇలాగే ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందిస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు





# SUBBARAO'S ACADEMY OF INDIAN ARTS

Hyderabad (Regd.) & U.S.A., Parlakhemundi (Odisha) & Chennai


AND

# NETHRA (The Eye) (Regd.)

A non-Profitable Voluntary Service and Cultural Organisation for Blind

**Objectives**

- To Promote blind Artistes in the field of music and dance.
- To arrange programmes for them and help financially.
- Arranging cultural programmes by blind artistes in India and Abroad
- To provide welfare measures and needs for the blind artistes such as Education, Health etc.
- To run a school for giving training to the blind artistes by veteran artistes
- To provide them proper shelter, food, clothing, provide instruments and P.A. systmes to the blind artistes.



**KINDLY HELP FOR A GOOD CAUSE**

***For details contact :***

**S.V. SUBBA RAO,** Founder-President Nethra (The Eye), 125/C, S.R.Nagar, Hyderabad - 500 038. Telangana. Cell : 8106999895 (India)

USA Nos. : 317-339-7461, 510-673-7938,

E-mail : svsubbarao2@gmail.com

**Website : www.bharatamerica.org**

# సహృదయులు, డైనమిక్ లీడర్, కార్యదీక్షాపరులు, మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు 22వ తానా మహాసభల అధ్యక్షులు శ్రీ సతీష్ వేమనగారు

**22వ తానా ఉత్సవాలు జూలై 4 నుంచి 6 వరకు వాషింగ్టన్ డిసి, యు.ఎస్.ఏ.**



**సతీష్ వేమన,** అధ్యక్షులు
22వ తానా మహాసభలు, 2019

""తానా మాటే నా మాట.. నా బాట" అంటూ అమెరికాలో "తెలుగు వెలుగులు" విస్తరిపంచేసే తానా అధ్యక్షునిగా సతీష్ వేమన ఎన్నో మంచి కార్యక్రమాలతో విజయవంతంగా నడుస్తున్నారు. భారతీయులు అమెరికాలోను తమదైన ప్రతిభతో రాణిస్తారనటంలో ఎలాంటి సందేహం లేదు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంతో పాటు తను జన్మించిన ఊరిని అభివృద్ధి చేయటంలో ముందుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన సతీష్ వేమన మన భాషాభివృద్ధికి, భాషా వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేయాలనే సంకల్పంతో అమెరికాలోను ఇటు మాతృ రాష్ట్రాలలోను తెలుగువారితో మమేకమై తమ సేవలందిస్తున్నారు. సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు, ఆపదలో ఉన్న, అవసరంలో ఉన్న తెలుగువారిని ఆదుకోవటం కోసం "టీమ్ స్క్వేర్"ను మరింత పటిష్ఠం చేశారు. తన క్రమశిక్షణ, పనిపట్ల అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తూ సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణలో ముందున్నారు. దానికి 2019 తానా ఉత్సవాలే ఉదాహరణ. ఎన్నో పదవులు నిర్వహించిన అనుభవం కూడా ఎంతో ఉపయోగపడుతుంది. తానా సెక్రటరీ, ట్రెజరర్, మెంబర్‌షిప్ కమిటీ చైర్‌పర్సన్, జాయింట్ ట్రెజరర్, రీజనల్ వైస్ ప్రెసిడెంట్, తెలుగు కల్చరల్ సొసైటీ ప్రెసిడెంట్‌గా వేమన ఫౌండేషన్ మొదలైన వాటి నుంచి ఎంతో అనుభవం పొందిన అనుభవశాలి. మృదుభాషి. మంచి వ్యక్తిత్వంగలవాడు.

గత పది సంవత్సరాలుగా తానా సంస్థలో ఎన్నో రకాల పదవులలో సేవలందిస్తూ అనేక పట్టణాలలో పర్యటించి తానా మెంబర్స్‌ని అనూహ్యంగా పెంచారు. బసవతారకం ఆస్పత్రి కోసం 200.000 డాలర్లు సమీకరించటంలో కీలక పాత్ర పోషించారు. కడప జిల్లా, రైల్వే కోడూరు బి. కమ్మపల్లిలో పేదవారికి 1.5 కోట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చి, 20 లక్షల రూపాయలతో పక్కా ఇళ్ళు కట్టించి ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. "తానా కాలనీ" అని పేరు పెట్టారు. గుంటూరు జిల్లాలో విద్యార్థినులకు 1000 సైకిళ్ళు పంపిణీ చేశారు. అంతేగాకుండా తెలుగువారికి అమెరికాలోను, భారతదేశంలో ఎన్నో రకాల సహకారం అందించారు. తానాకు ఎన్నో రకాలుగా దక్షతగల అధ్యక్షునిగా పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న 22వ తానా జూలై 4-9 వరకు వాల్టర్ ఇ వాషింగ్టన్ కన్వెన్షన్ సెంటర్ డౌన్‌టౌన్ వాషింగ్టన్ డిసిలో జరుగుతోంది. "ఐక్యత నైపుణ్యం మరియు పురోగమనం" అనే నినాదంతో తానా ఉత్సవాలు రంగరంగ వైభవంగా మన ముందుకు రాబోతున్నాయి. అయిన వారెవరూ అందుబాటులో లేని దేశంలో ఆపదలెదురైనప్పుడు అండగా నిలిచే తానా సతీష్ వేమన తనకున్న అనుభవంతో, అంకితభావంతో ఈ 22వ తానా ఉత్సవాలను ప్రణాళికాబద్ధంగా తన టీమ్ మెంబర్స్‌తో విజయవంతంగా చేస్తున్నందుకు మా పత్రిక "అమెరికాలో భారతీయులు" పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందచేస్తున్నాం. ఈసారి తానా ఉత్సవాలలోను మా పత్రికా ప్రధాన సంపాదకులు శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావు గారు పాల్గొని అభినందనలు తెలియచేస్తారు.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# తానా పూర్వ అధ్యక్షులు, దానశీలి, సహృదయులు మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు శ్రీ జయరాం కోమటి, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.



**శ్రీ జయరాం కోమటి**

చైర్మన్, స్వాగత్ గ్రూఫ్ ఆఫ్ హొటల్స్, మిలిపిటాస్, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.

అమెరికాలో ఉన్న తెలుగువారందరికీ పలకరించి సంఘటిత పరిచే సంస్థ "తానా". అదే ఉద్దేశ్యంతో చిగురు తొడిగిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ, తెలుగు సంస్కృతిని వారసత్వాన్ని ముందు తరాలవారికి అందించే కల్పవృక్షంగా ఎదిగింది. అమెరికాలో ఉన్న తెలుగువారికే గాక ఇండియాలోని ఇరు తెలుగు రాష్ట్రాల తెలుగువారికి, ప్రపంచంలోని చాలామందికి అభిమాన సంస్థగా పేరు తెచ్చుకుంది. ఎన్నో సామాజిక, సాంస్కృతిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగటానికి కారణం అయిన వాళ్ళల్లో శ్రీ జయరాం కోమటి ఒకరు. ముఖ్యంగా తానా ప్రతినిధిగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగువాడు ఎక్కడ ఉన్న తన దేశాన్ని, భాషని, తల్లిని మరవడన్న నిజాన్ని ఋజువు చేసింది. అతి పెద్ద ప్రవాస భారతీయుల సంస్థగా ఈ ఉత్తర అమెరికా తెలుగు సంఘం "తానా". తానా గురించి చెప్పుకున్నాక శ్రీ జయరాం కోమటి గురించి చెప్పుకోకపోతే లోటుగానే ఉంటుంది. శ్రీ జయరాం కోమటి కృష్ణా జిల్లాలో జన్మించారు. ఆంధ్రప్రదేశ్‌లో 26-09-1956న జన్మించారు. కల్పన వీరి శ్రీమతిజ మేఘన, రాహుల్ వీరి సంతానం. కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.లో ఉంటారు. మంచి వ్యాపారవేత్త, రాజకీయవేత్త, మంచి ఆర్గనైజర్ కూడా. ఎన్నో భారత సంస్థలలో ఈ ఉత్తర అమెరికాలో ప్రెసిడెంట్‌గా, చైర్మన్‌గా సేవలందించారు. స్వాగత్ గ్రూప్ ఆఫ్ హొటల్స్‌కి చైర్మన్ & ప్రెసిడెంట్, స్వాగత్ కేర్ ఫౌండేషన్, లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్‌కి ట్రస్టీగా, తెలుగు టైమ్స్, మొదటి గ్లోబల్ తెలుగు న్యూస్‌పేపర్ ఫౌండర్‌గా ఎన్నో రకాల సేవలందిస్తున్నారు. ముఖ్యంగా స్ట్రీట్ చిల్డ్రన్‌కి విద్యావసతి, ఆరోగ్య విషయంలో ఎనలేని కృషి చేయటం చాలా ప్రముఖంగా చెప్పాలి. స్వాగత్ హొటల్స్ ద్వారా ఎంతోమందికి జీవనోపాధి కల్పించి సాయం చేశారు. తెలుగు సభల సంస్థలకు భోజనాల సదుపాయం కల్పిస్తున్నారు. ఒక విజయవంతమైన వ్యాపారవేత్తే కాక సామాజిక స్పృహ ఉన్న మానవతావాది. ఎందరో ఈయన ద్వారా జీవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. విజయవాడ దగ్గర పరటాలలో శ్రీ జయరాం కోమటి కట్టించిన ఆంజనేయస్వామి దేవాలయం వెళ్ళేవారికి వచ్చేవారికి అభయం ఇస్తున్నట్లు నిలబడి ఉన్న ఆ 135 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం, ఆ దేవాలయంలో మరకత ఆంజనేయస్వామివారు దేవాలయం చూపరులను ఆకర్షిస్తుంది. దర్శించిన వారిని కరుణిస్తుంది.

ఇలాగే ముమ్ముందు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు, ఎందరికో స్ఫూర్తిగా నిలిచేందుకు ఆ స్వామి కరుణ శ్రీ జయరాం కోమటికి ఉండాలని కోరుకుంటూ మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

తెలివిగలవాడినని చెప్పకోవడంలోనే తెలుస్తుంది తెలివిలేనితనం

# విద్యాధికులు, సహృదయులు
# డా॥ వెంకటరావు మునుగూరు
## వాషింగ్‌టన్ డి.సి., యు.ఎస్.ఏ



మన భారతదేశం నుంచి ముఖ్యంగా మన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి చాలామంది విద్యాధికులు, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు చాలామంది నిపుణతకలవారు అమెరికా దేశానికి వెళ్లి అమెరికన్‌లతో సరిసమానంగా సేవలందిస్తూ అక్కడే స్థిరపడినవారు ఎందరో ఉన్నారు. ఇందులో కొంతమంది ముఖ్యంగా వారి వృత్తిలో నిమగ్నులవడమే కాకుండా కాస్త టైమ్ దొరికిన సమాజ సేవ కోసం, సాంస్కృతిక అభివృద్ధి కోసం పాటుపడుతూ ఉంటారు. ఇది నిజంగా మనమంతా గర్వించదగిన విషయం.

కొన్ని లక్షల మంది మన తెలుగువారు అమెరికా వెళ్లినా కొందరు మాత్రమే సాంస్కృతిక, సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ ఉంటారు. వారిలో చెప్పుకోదగ్గ వ్యక్తి వినయశీలి, సంస్కారవంతులు అయిన డా॥ వెంకటరావు మునుగూరు గారు చెప్పుకోదగ్గవారు. వారు తానా, ఆటా, నాటా అన్ని సభలకు హాజరవుతూ అందరితో స్నేహభావంగా ఉంటారు. ముఖ్యంగా వారితో మాట్లాడితేనే మనకి వారి దగ్గరున్న సంస్కారం, విద్యాసంపత్తి కొంతవరకు అలవడతాయి. నిరాడంబరుడు, సామాజిక సేవాతత్పరులు అయిన శ్రీ వెంకటరావు గారిని అభినందించక తప్పదు. ఈనాడు జరగబోయే 22వ తానా తెలుగు మహాసభలకు వీరు కో-ఆర్డినేటర్‌గా ఉంటూ అధ్యక్షులైన శ్రీ సతీష్ వేమన గారికి కుడిభుజంగా ఉంటూ ఉన్న కమిటీ సభ్యులందరితోను సామరస్యంగా, స్నేహపూర్వకంగా ఉంటూ ఈ తెలుగు మహాసభలు అత్యంత అద్వితీయంగా నడపడానికి వీరు ఎన్నో సేవలందిస్తున్నారు. నాకు ముఖ్యంగా ఆత్మీయులైన శ్రీ వెంకటరావుగారు ఈనాడు ఈ మహాసభలకు కో-ఆర్డినేటర్‌గా ఉంటూ వారి సేవలందించడం ఎంతో అభినందించదగ్గ విషయం. వీరి కమిటీ సభ్యులకు, వీరికి, శ్రీ సతీష్ వేమన్ గారికి మిగతా అందరి కమిటీ సభ్యులకు మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటువంటి అతిరథ మహారథులు కృషి చేస్తున్న ఈ మహాసభలు దిగ్విజయంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాము.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



ప్రఖ్యాత శ్వాస వైద్య నిపుణులు,
సహృదయులు
**డా॥ శ్రీ గంగాధర్** గారు
భీమవరం

## శ్రీమతి ఏ.ఎస్. వైజయంతి దేవిగారు (హైదరాబాద్)

# డా॥ ప్రసన్న చింతల (సైక్రియాటిస్ట్) గారితో ఇంటర్వ్యూ

## ఇండియానా పోలిస్, యు.ఎస్.ఏ.



డా॥ ప్రసన్న చింతల

"మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. ఎవరికి ఏ అవసరం వచ్చినా ఎప్పుడూ మేము సహాయం చేయటానికి సిద్ధంగా ఉంటాము. మా వారు సమాజసేవలో ముందుంటారు. మేము వారిని అనుసరిస్తాము. భారతదేశం నుంచి ఎవరు వచ్చినా వాళ్ళు మా అతిథులే. వారికి ఎలాంటి లోటు లేకుండా సౌకర్యంగా ఉండేలాగా చూస్తాం" అంటూ స్వచ్ఛమైన నవ్వుతో తన సహజమైన ప్రసన్నతతో చెప్పారు. డా॥ ప్రసన్న చింతల. అమెరికాలో స్థిరపడి స్వదేశానికి దూరంగా ఉంటున్నా తన ఆలోచనలలో దేశానికి దగ్గరే ఉంటారన్నది నిజం. ఇలాంటి ఆదర్శ మహిళలు ఎంతో స్ఫూర్తిని కల్గిస్తారు. వారి జీవన విధానం, ఆలోచనా విధానం ఎంతమందికో మార్గదర్శనం కల్గిస్తాయి. క్షణం తీరిక లేని వైద్యవృత్తి. ఇంటి బాధ్యతలు, సంస్కృతీ సాంప్రదాయ పరిరక్షణ, అన్నీ తానే చూసుకుంటూ ముందుకు నడుస్తున్నారు.

అమ్మలా, ఆలిలా, ఆత్మీయ బంధువుగా, అక్కగా, చెల్లిగా, తన పాత్రను చక్కగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. వారి ఇంటికి వెళ్ళగానే మనల్ని చిరునవ్వుతో ఆదరంగా ఆహ్వానించి స్వయంగా తానే వంట చేసి ఆతిథ్యమిస్తారు. డాక్టర్‌గా రోగులకు ఆత్మీయ పరిచర్యతో అమ్మగా, కూతురిగా కన్పిస్తారు. కేవలం మందులే గాకుండా రోగులకు యోగా, మెడిటేషన్ లాంటివి కూడా ఉపయోగిస్తూ కౌన్సిలింగ్ చేస్తారు. రోగులు తాము రోగులుమన్న విషయమే మర్చిపోతారన్నది అతిశయోక్తి కాదు.

వైద్యవృత్తిపరంగా ఈమె సైక్రియాట్రిస్ మరియు న్యూరాలజిస్ట్. తండ్రిగారు శ్రీ వేంకటయ్యగారు. ప్రసన్నగారు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.బి.బి.ఎస్. చేశారు. తర్వాత మంచివాడు, సంస్కారవంతుడు, స్నేహశీలి, మృదుభాషి అయిన శ్రీ రాజు చింతలతో వివాహం అయింది. వివాహానంతరం అమెరికాలో స్థిరపడ్డారు. మానసిక వైద్య నిపుణురాలిగా ఎందరో రోగులకు స్వస్థత చేకూర్చారు. అలాంటి గొప్ప వ్యక్తితో మన పత్రిక 'మన అమెరికాలో భారతీయులు" చేసిన ఇంటర్వ్యూని ప్రత్యేకంగా ప్రచురించటం మాకెంతో ఆనందంగా ఉంది. మా పత్రిక మహిళాలోకం ఇన్‌చార్జిగా సబ్ ఎడిటర్‌గా నేను దాదాపు 15 సంవత్సరాల నుంచి ఈ పత్రిక కోసం పని చేస్తున్నాను. ఈ రోజు డా॥ ప్రసన్న గారిని ఇంటర్వ్యూ చేయటం నాకెంతో సంతోషంగా అన్పించింది. ఆమె చెప్పిన ఎన్నో విషయాలు ఎంతోమందికి ప్రేరణ కలిగించేవిగా ఉన్నాయి. అందుకే మా పాఠకులకు ఈ ఇంటర్వ్యూని ప్రత్యేకంగా ప్రచురిస్తున్నాం.

**ప్రశ్న : మీరు ఇంత బిజీ డాక్టర్ కదా! ఇంట్లో గృహిణిలా వంద శాతం సక్సెస్ అయ్యారు. ఇది ఎలా సాధ్యం అయింది?**

**జవాబు :** ప్రతీ మనిషికి 24 గంటలే ఉంటాయి. నేను నా టైమ్‌ని లేచే ముందే ప్లాన్ చేసుకుంటాను. హాస్పిటల్ వరకే నేను డాక్టర్‌ని. బయటకు వచ్చాక నేను ప్రసన్న చింతల అంతే. బేసిక్‌గా ప్రతి ఒక్కరికీ వారివారి ప్రైయారిటీస్

ఉంటాయి. నాకు రెండూ ముఖ్యమే కనుక. నేను రెండింటిలోనూ ఎప్పుడు కష్టపడలేదు. ఇష్టంగా చేస్తాను. అనవసరపు విషయాలు, పనులు నా టైమ్‌టైబుల్‌లో ఉండవు. నాకు మా కుటుంబ సభ్యుల సహకారం ఉండటం నా అదృష్టం. మా ఇంట్లో వంట కూడా నేనే చేసుకుంటాను.

**ప్రశ్న : ప్రతి రోగిని ప్రత్యేకమైన శ్రద్ధతో వారివారి పరిస్థితులను బట్టి చికిత్స చేస్తారని విన్నాము. కొంచెం వివరంగా చెప్తారా?**

**జవాబు :** అవునండి. పేషెంట్స్ ఒకేలాగా ఉండరు కదా! వారివారి స్థితిని బట్టి మెడికేషన్‌తోపాటు, మెడిటేషన్, కౌన్సిలింగ్ లాంటివి కూడా ఉంటాయి. కొంతమందికి మనం ప్రేమగా పలకరించినా చాలా హాయిగా ఫీల్ అవుతారు. నేను వాళ్ళతో అవసరమైతే తప్ప డాక్టర్‌గా బీహేవ్ చేయను. ఆత్మీయంగా ఉంటాను.

**ప్రశ్న : ఈ రోజులలో** Stress, DCD, Depression, Negitive Thoughts **ఎక్కువౌతున్నాయి కదా! ముఖ్యంగా యూత్‌లోను ఈ భావాలు ఎక్కువై ఫిజికల్ హెల్త్ కూడా పాడవుతోంది. ఫ్యామిలీస్ విడిపోతన్నాయి, చివరకు సుసైడ్‌కి దారి తీస్తున్నాయి. వీటి నుంచి ఎలా తప్పించుకోవచ్చు?**

**జవాబు :** నిజమే. ఈ రోజులల్లో ప్రతీ నిమిషం స్ట్రెస్ అనేది తప్పించుకోలేని స్థితి అయిపోయింది. లైఫ్‌లో ఓ పార్ట్ అయింది. అయితే మనం యాస్కేప్ చేయాలి. ప్రతీ చిన్నదానికి ఎక్కువ ఫీల్ అవ్వకూడదు. మార్నింగ్ నుంచి నైట్ దాకా ఎంత బిజీ ఉన్న ఫ్యామిలీకి ఇంపార్టెన్స్ ఇవ్వాలి. వీక్‌ఎండ్స్‌లో తప్పనిసరిగా బయటకు ఫ్రెండ్స్‌తో కలిసి ఎంజాయ్ చేయాలి.

రోజువారి దిన చర్యలోను కనీసం 15 ని॥ల వ్యాయామానికి, 15 నిమిషాలు ధ్యానానికి, 15 నిమిషాలు నచ్చిన పని చేయటానికి (పాటలు వినటం, గార్డనింగ్ రే ...) 15 నిమిషాలు వచ్చిన మనిషితో మాట్లాడటానికి కేటాయించాలి. లైఫ్‌ని మనం హ్యాపిగా రిసీవ్ చేసుకోవాలి. ఉన్నవీ లేనివీ మొత్తం నేను చేయాలని పని భారం పెంచుకోకూడదు. మనసులోని ఫీలింగ్స్‌ని కుటుంబసభ్యులతో పంచుకోవాలి. ప్రతీ పనికి, మాటకి ప్రయోజనం ఉండాలనుకోకుండా కొన్ని మన కోసం సంతోషం కోసం చేయాలి. సమయం అనవసరమైన విషయాలలో వేస్ట్ చేసి బెంగపడకూడదు. మన మనసులో నిండా సంతోషం ఉంటే కళ్ళల్లో నీళ్ళెందుకు వస్తాయి. గెలవాలి కాని ఓడిపోయినా ఓటమిని చక్కగా రిసీవ్ చేసుకోవాలి. క్రుంగిపోకూడదు. లైఫ్‌లో చాలా టైమ్ ఉంది. మనని మనం ప్రూవ్ చేసుకోవటానికి అనుకోవాలి. మనవాళ్ల దగ్గర 'ఇగో' తగ్గించుకుంటే ప్రేమ నిలబడుతుంది. ఇంటి వాతావరణం మన జీవితం మీద చాలా ప్రభావం చూపుతుంది. ఇల్లు శుభ్రం, బంధాలు భద్రంగా, ప్రేమ పదిలంగా కాపాడుకోవాలి.

**ప్రశ్న : యువతకు మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారు?**

**జవాబు :** ముఖ్యంగా మన మానసిక ఆరోగ్యం మీద 60% దాకా ఫుడ్ ప్రభావం ఉంటుంది. ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మెదడు ఉంటుంది. బయట ఫుడ్‌ని సాధ్యమయినంత వరకు తగ్గించి ఇంటి భోజనాన్ని ప్రిపేర్ చేయాలి. వ్యాయామం, మంచి ఆలోచన ఎప్పుడు ఉండాలి. అన్ని విషయాలకు వాటివాటి ప్రాధాన్యతల బట్టి సమయాన్ని కేటాయించాలి. అమ్మనాన్నలతో స్నేహితులుగా ఉండాలి. సోషల్ మీడియా ఎంతవరకు అవసరమో అంతే ఉపయోగించాలి.

చాలా థ్యాంక్స్ అండీ! మీతో ఈనాటి ఈ కార్యక్రమం వల్ల ఎందరో ఎన్నో విషయాలు తెలుసుకున్నారు. మీతో ఇంటర్వ్యూ మా అదృష్టంగా భావిస్తున్నాం.

"ఇంటికి దీపం ఇల్లాలు, ఆ దీప కాంతులు పిల్లలు" అన్నట్లు మీ భర్తగారు శ్రీ రాజుచింతల, మీ ఇంటి వెలుగు అనూప్ అందరికి మా శుభాకాంక్షలు చెప్పింది. అలాగే మీ సిస్టర్‌కి శ్రీరాము చింతలగారికి, వారి పిల్లలకు కూడా శుభాకాంక్షలు చెప్పింది. ఇలాగే మీరింకా ఎంతో అభివృద్ధి సాధించాలని మా అమెరికాలో భారతీయులు పత్రిక కోరుకుంటోంది. శుభాకాంక్షలు తెలియజేస్తోంది. నమస్కారం".

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# శ్రీ భోగరాజుగారి "ప్రభారాధన"




శ్రీ భోగరాజు సత్యన్నారాయణగారు
వారి శ్రీమతి సూర్యప్రభగారు (రచయితలు కర్తవ్యం)

మమతల వనంలో ఆయనకు ఆమే ఓ దేవత! మన్నికైన స్వభావంతో ఆమే ఓ ప్రేరణ! ఆయనే ఓ కవైతే ఆయన కలానికి ఆమే స్పందన. ప్రతీ ఆలోచనకు ఆలంబన! అతనికి ఆమే సర్వస్వం. అమ్మలా, ఆలిలా, ఆత్మీయ బంధువులా, చెలిలా అణువణువ ఈ జగతిలో ఆయనకు ఆమె ఓ ఆత్మీయ స్పర్శ. ఆమె సకల కళానిధి. ఆమెను ఆరాధించే, ప్రోత్సహించే పూజారి ఆయన. వారిద్దరు ఎందరికో ఆదర్శం. ఆమె లేకపోయినా ఆమెనే ఆరాధిస్తూ, ఆమె పిలుపు కోసం ఎదురు చూస్తూ భూలోకంలో ఆయన, పైలోకంలో ఆమె! వారిద్దరు ఒకరి కోసం ఒకరు పుట్టారా అనేంత ప్రేమస్వరూపులు. వీరి గురించి తెలిసినవారు, విన్నవారు ఆశ్చర్యపోతారు. ఇంత ప్రేమ సాధ్యమా? అని మరి వీళ్ళ పరిచయం చేసుకుందామా! ఆమె సూర్యప్రభ, ఆయన శ్రీ భోగరాజు సత్యన్నారాయణ. వీరి వివాహం 13.05.1966లో జరిగింది. 50 సంవత్సరాలు వివాహ బంధంతో ముడివేసుకున్న వీరు కర్తవ్యం-1 అనే (ఆదర్శ దాంపత్యం, కథావస్తువు) పుస్తకాన్ని ఇద్దరూ కలిసి వ్రాశారు. సరే 'విధి ఆడే వింత నాటకంలో మనం పాత్రదారులం' అన్నట్లు 12.10.2015లో సూర్యప్రభగారు శాశ్వతంగా వీడ్కోలు తీసుకున్నారు. కాని ఆమె దూరమైనా ఆమెనే తన హృదయాలయంలో దేవతలా ప్రతిష్టించుకున్న సత్యన్నారాయణగారు ప్రభారాధనతో క్షణమొక యుగంగా గడుపుతున్నారు. ఆమెకు ఉత్తరాలు వ్రాస్తూ, ఇద్దరూ కలిసి చేసిన యాత్రలు, తీర్థయాత్రలు, నోములు, వ్రతాలు, పూజలూ, యోగసాధనలు ఎన్నో అనుభవాలకు అక్షర రూపమిచ్చి తన అనురాగాన్ని చాటుకున్నారు.

ఆమె తనకు దూరం అయినప్పటి నుంచి ఆయనకి ఇతర వ్యాపాకాలేమీ లేవు. ఆమె ఆరాధన తప్ప. ఆమె పాడిన పాటలు వింటూ, ఆమె చెప్పిన హరికథలు వింటూ, ఆమె వేసిన చిత్రాలు చూస్తూ, ఇల్లంతా ఆమె ఫోటోలతో నింపేసి, తన లోపల, బయట అంతా ఆమే అన్నట్లు జీవించటం తప్ప. టి.వి.లు లేవు. న్యూస్‌పేపర్లు లేవు, షికార్లు లేవు, సినిమాలు లేవు, బయటకు వెళ్ళేది లేదు. ఇదో క్రొత్త ప్రేమకథ. ఇదో మిధునం. వారు వ్రాసిన పుస్తకం చదివితే విడిపోవాలనుకున్న భార్యాభర్తలు కలుస్తారు. ఆమె మీద షార్ట్ ఫిల్మ్ తీశారు. తన ప్రేమను ఇలా చాటుకుంటున్నారు.

ఆయన గురించి ఇంకొంత తెలుసుకుందాం! ఆంధ్రా బ్యాంక్ ఫౌండర్, మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్ పట్టాభి సీతారామయ్యగారి మనుమడు. సత్యనారాయణగారు 31.01.1940లో పశ్చిమ గోదావరి జిల్లా పోతునూరు గ్రామంలో శ్రీరామకృష్ణమూర్తి మరియు సామ్రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. బి.ఎస్సీ. అయ్యాక ఏ.ఎం.ఐ.ఇ. చేసి నాగార్జునసాగర్ ప్రాజెక్టులో జూనియర్ ఇంజనీయర్‌గా తన కెరియర్‌ని ప్రారంభించారు. 13.05.1965లో సూర్యప్రభను వివాహం చేసుకున్నారు. అంచెలంచెలుగా ఇటు వృత్తిపరంగా అటు సూర్యప్రభగారి సాహచర్యంలోను ఎదిగారు. 1998న పదవీ విరమణ చేశారు. వీరికి సంతానం లేదు. కాని అది ఏనాడు కొరతగా అన్పించలేదు. ఇద్దరూ కలసి ఎన్నో క్రొత్త ప్రదేశాలు చూశారు. ఎన్నో అనుభవాలు, అనుభూతులు పొందారు. ఆమె పాడితే ఆయన అభిమాన శ్రోత. ఆయన మాట్లాడితే ఆమె అభిమాన శ్రోత. ఇద్దరూ కలిసి రచయితలు, ఆమెకు చాలా కళలు వచ్చు. కుట్లు, అల్లికలు, చిత్రలేఖరం ఇలా ఎన్నెన్నో. ఇద్దరూ చిన్నప్పటి నుంచి యోగాతో పరిచయం ఉన్నవారే. రోజూ ఎంతో క్రమశిక్షణగా నియమబద్ధంగా వీరి జీవితం సాగేది. ఇప్పుడు వారి వయస్సు 79 సంవత్సరాలు. "నాతి చరామి" అన్న వాగ్దానాన్ని వంద శాతం నిలబెట్టుకున్న భర్త - శ్రీ భోగరాజు సత్యన్నారాయణ. భర్త ప్రేమను పూర్తిగా పొందిన భాగ్యశాలి - శ్రీమతి సూర్యప్రభ.

# కురుక్షేత్రంలో ఫిబ్రవరి 22, 2019 నుంచి ఏప్రిల్ 2, 2019 వరకు నిర్వహించిన భగవద్గీత పారాయణం



ఆత్మీయులు, ప్రోత్సాహకులు
**శ్రీ శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



నిర్వహణ
**శ్రీ కుర్రా శేషగిరిరావు**
ఊరూరా శ్రీమద్భగవద్గీతా ప్రచార సారధి,
హైద్రాబాద్.

"భగవద్గీత" ప్రపంచం అంతా నీరాజనా లందుకుంటున్నది. మన సనాతన ధర్మానికి పునాది వేదాలు. ఆధారమైన వేదములు. ఇతిహాస, పురాణాలు వేదధర్మాన్ని విస్తృతంగా చెప్తాయి. ధర్మశాస్త్రాలను స్మృతులు అంటారు. ఇవన్నీ మన సనాతన ధర్మానికి ఆధారాలు. భారతంలోను హంసగీత, అను గీతలాంటివి భాగవతం లోను భ్రమరగీతలాంటివి. గణేశగీత, దేవీగీత, శివగీతలాంటివి ఎన్నో ఉన్నాయి. అయితే "భగవద్గీత" (కృష్ణగీత) ఎందుకింత ప్రముఖం చెప్పుకుంటున్నాము?

**"వేదం – శాసనంలా చెప్పుతుంది**

**మిత్రునిలా బోధిస్తే పురాణాలు**

అందంగా చెప్తే కావ్యం" – 'పురాణ విద్య'కు నాంది నాంది వ్యాస భగవానునుడు. అయితే భగవద్గీత వేదశాస్త్రం, పురాణం, కావ్యం అన్నీ ఇందులో ఉన్నాయన్నది జగద్విదితం. 'గీత' అంటే ఏ మాటల్లో భగవంతుని చేత చెప్పబడిన మాటలు ఉంటాయో అదే గీత. పరిపూర్ణ గ్రంథమై సర్వశాస్త్రాలకు ప్రమాణమైన విరాజిల్లుతోంది. మహాభారతం చదివినవారికి అంతులేని జ్ఞానం అందుతుందన్నది నిజం. ప్రవృత్తి–నివృత్తి మార్గాలను ఇందులో చూడచ్చు.

"ధర్మస్థాపనకు పరమాత్మ ఈ భూమి మీదకు వచ్చారు". తన చరిత్రను భాగవతంలోను తన సందేశాన్ని గీతలో అందించిన స్వామి – "కృష్ణం వందే జగద్గురుమ్". నీ జీవన విధానాన్ని తెలియజేసే జీవనగీత ఈ భగవద్గీత.

మహాభారత యుద్ధం కురుక్షేత్రంలో జరిగిందని మనందరికీ తెలుసు. భక్తి, జ్ఞాన, కర్మయోగాలను సవివరంగా మనకందిన పుణ్యభూమి. మన భారతదేశంలో పవిత్ర స్థలం కురుక్షేత్రం. దీన్ని విజ్ఞాన సర్వస్వం మనకు అందిన పుణ్యభూమి అని చెప్పవచ్చు. ఇది ముందు పంజాబు రాష్ట్రంలోను తర్వాత అనగా ప్రస్తుతం హర్యానా రాష్ట్రంలోను ఉంది. న్యూఢిల్లీకి దాదాపు 160 కి.మీ., చండీఘర్‌కి 93 కి.మీ. దూరంలో ఉంది.

ఈ ప్రాంతాన్ని గురించి ఎంతో విశిష్టత ఉందని, ఎన్నో విషయాలు చెప్తుంటారు. వామన పురాణంలో 'కురు' అనే రాజు, సరస్వతీ నదీ ప్రవహించే ఈ ప్రాంతంలో తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడని, తన తపస్సు, సత్యము, క్షమ, దయ, నిజాయితీ, యజ్ఞము, బ్రహ్మచర్యలు మొదలైన గుణములవల్ల విష్ణుమూర్తిని మెప్పించాడని, విష్ణుమూర్తి అతనిని

దీవించి ఈ క్షేత్రం నీ పేరు మీద "కురుక్షేత్రం"గా పిలువబడుతుంది. ఇక్కడ చనిపోయినవారికి స్వర్గం లభిస్తుందని వరమిచ్చారని చెప్తారు. "ఊరూరా భగవద్గీత" అనే నినాదంతో శ్రీ కుర్రా శేషగిరిరావుగారు "గీతా యజ్ఞాన్ని" చేశారు.

ఇప్పుడు ఈ కురుక్షేత్రంలో ఆనాడు శ్రీకృష్ణుడు గీతోపదేశం చేసిన స్థలంలోనే (జ్యోతిసర్ అనే ప్రాంతం (మర్రిచెట్టు సాక్ష్యం) శ్రీకృష్ణార్జునుల రథం గీతోపదేశం శిల్పాలు స్థాపించారు. అలాంటి పుణ్యభూమిలో ఆ రథం దగ్గర భగవద్గీతా పారాయణ చేయటం అంటే పూర్వజన్మ సుకృతం. దాదాపు 42 రోజులు ఈ పారాయణ కార్యక్రమం జరిగింది. ప్రతిరోజు దాదాపు 300 మంది భక్తులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతోమంది దర్శించి పునీతులయ్యారు. వచ్చిన వారందరికి కావలసిన వసతి సదుపాయాలతోపాటు ఆహారపు సదుపాయాలు స్వయంగా తానే చూసుకున్నారు శ్రీ శేషగిరిరావుగారు. అంతేగాకుండా "ఊరూరా భగవద్గీత" కార్యక్రమంలో భాగంగా దాదాపు 30 వేల భగవద్గీత పుస్తకాలను పంచారు. వీరు కురుక్షేత్రం పుణ్యక్షేత్రాన్ని ప్రతి ఒక్కరు దర్శించాలని చెప్తారు.

ఫిబ్రవరి 22 నుంచి ఏప్రియల్ 2వ తారీఖు వరకు ఈ గీతా పారాయణ యజ్ఞం రంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమై 12.30 వరకు పారాయణ జరిగేది. తర్వాత భోజన విరామము. దాని అనంతరం సిద్ధపురుషులు స్వామీజీల ప్రవచనాలు ఉండేవి. ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు, గీతా రహస్యాలు చెప్పబడేవి. ఈ విధంగా శ్రీ శేషగిరిరావుగారు తన భక్తి చాటుకుంటూ ఆ భగవంతుని సేవలో తనను తాను సమర్పించుకున్నారు. కురుక్షేత్రంలోని అణువణువు ఎంతో పవిత్రమైనది. మహానుభావులు నడిచినచోట విశ్వగురువైన ఆ పరంధాముడు విశ్వరూప దర్శనం ఇచ్చినచోట. ప్రపంచానికి భగవద్గీత లాంటి మహా సందేశాన్ని ఇచ్చిన చోటది. అక్కడ ఉన్న అన్ని ప్రదేశాలను, గీతా పారాయణ యజ్ఞాన్ని చూచి మా పత్రికా ప్రధాన సంపాదకులు శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావుగారు ఒకటే అన్నారు.

అక్కడ కార్యక్రమంలో 4 రోజులు పాల్గొనగలగడం నా అదృష్టం. అక్కడకు వెళ్ళలేకపోతే ఆ గీతా పారాయణ యజ్ఞం, కురుక్షేత్రం దర్శించకపోతే అది నా దురదృష్టం అనుకునేవాడిని. ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా ఆ క్షేత్రాన్ని చూడాలి తప్పకుండా. "శ్రీ కుర్రా శేషగిరిరావు గారి ఈ "ఊరూరా భగవద్గీత" ఎంతో మందికి ప్రేరణ కల్గించి సన్మార్గం వైపు నడిచేందుకు తప్పక సహకరిస్తుంది. వారికి మాసపత్రిక ద్వారా అభినందనలు తెలియజేస్తున్నాం.

**సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।**

**అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచ ॥**

సమస్త కర్మలు నాకర్పించి నన్నే శరణుబొందిన ఎల్ల పాపముల నుండి నిన్ను విముక్తుని గావింతును నీవు ఏమాత్రము చింతింపకుము.

*With best compliments from :*







**SRI JAYARAM KOMATI**
Chairman, Swagat Group of Hotels, Milpitas, CA, U.S.A.

Specializing in **North & South Indian Cuisine**
68 South Abel St. Milpitas, Ca 95035 (408) 262-1128

# సహృదయులు, శ్రీ సత్యన్నారాయణ స్వామి దేవస్థానం మిల్‌పిటాస్, యు.ఎస్.ఏ , వ్యవస్థాపకులు ప్రముఖ వేదవిజ్ఞానవంతులు, ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర ప్రావీణ్యులు, పరోపకార పరాయణులు మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.



బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రిగారు, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.

బ్రహ్మశ్రీ మారుపల్లి నాగవేంకటశాస్త్రిగారు అమెరికాలో ఎందరికో ప్రేరణ. కృష్ణ యజుర్వేదం గురుకులంలో ఉండి 10 సంవత్సరాలు అభ్యసించిన పండితుడు. జ్యోతిష్యంలో, వాస్తుశాస్త్రంలో వారికి తిరుగులేదు. ఉపనయనాలు, వివాహాలు, సత్యన్నారాయణ వ్రతాలు, సీమంతం, నామకరణం, ఆయుష్య హెూమం, చండీ హెూమం, గృహప్రవేశం, గణపతి హెూం, నవగ్రహ హెూమాలు ఏమైనా చక్కగా నిర్వహిస్తారు. క్రమపద్ధతిలో అన్ని కార్యక్రమాలు చేయిస్తారు. చాలా చక్కటి అనుభవం, అంకితభావంతోపాటు మంచి క్రమశిక్షణగల వ్యక్తి ఈయన. వీరింట్లోనే దేవతార్చన, శివాభిషేకం అన్నీ దేవాలయాన్ని తలపించే విధమైన దేవుని గది ఉంటాయి. 'వేదము' – ఆయనకు ప్రీతి. సంస్కృతము, వేదము ఎందరికో నేర్పిస్తుంటారు. కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్ నుంచి అమెరికా వరకు ఎందరో శిష్యులు వీరికి. కొత్తగూడెంలో వీరి సేవా కార్యక్రమాలు నిరాటంకంగా జరుగుతున్నాయి. వీరి స్వస్థలం కొత్తగూడెం కనుక అక్కడ దేవాలయాన్ని నిర్మించారు. అమెరికాలో రేడియో (తెలుగు) వీరి కార్యక్రమాలు వస్తుంటాయి. జ్యోతిష్యం చెప్తుంటారు. దేవతా స్తోత్రాలతో చాలా సి.డి.లు చేయించారు. అంతేగాకుండా వీరి స్తోత్రాలు ఎవరైనా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకునేటట్లు ఇంటర్‌నెట్‌లోను దొరుకుతాయి. వీరి శ్రీమతి కూడా చక్కటి ఆదర్శవంతమైన గృహిణి. ఇద్దరు పార్వతీ పరమేశ్వరులుగా ఉంటారు. ఆదర్శ దాంపత్యం వీరిది. వీరింటికి భోజనాల సమయానికి వచ్చినవారికి భోజనం పెట్టకుండా వెళ్ళనీయరు. మంచి అతిథి మర్యాదలు గలవారు. ఇద్దరు స్నేహశీలురు. మంచి వ్యక్తిత్వం. ధార్మిక గుణం ఉన్నవారు ఆర్ధధర్మపరాయణులు. ఉదయాన్నే వీరింటి వేదమంత్రోచ్ఛారణ జరుగుతుంది – అన్ని పండుగలు శాస్త్రోక్తంగా జరుగుతాయి. సత్యన్నారాయణ స్వామివారి వ్రతాలు, వరలక్ష్మీ వ్రతాలు, హెూమాలు శాస్త్ర విధిగా అందరినీ ఆహ్వానించి చేస్తారు. వినాయకచవితికి వినాయకస్వామి విగ్రహాన్ని పెట్టి పూజ నిర్వహించి, నిమజ్జనం చేస్తారు. వీరి శ్రీమతి స్త్రీలకు సంబంధించిన నోములు, వ్రతాలు బహుశ్రద్ధగా చేస్తూ ఇతర స్త్రీలకు అవసరమైన సలహాలు ఇస్తూ వారి పూజల్లోను సహకరిస్తారు. వేదప్రచారం, సంస్కృత ప్రచారం, ఆర్ష ధర్మ ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. స్వదేశాన్ని వదిలి వెళ్ళినా పండితుడు సర్వత్రా పూజింపబడుతాడన్నట్లు వీరు అక్కడ వేదపండితునిగా, పురోహితునిగా, చాలామందికి సన్నిహితునిగా, స్నేహితునిగా అభిమానం సంపాదించారు. మా అమెరికాలో భారతీయులు పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావుగార్కి మంచి మిత్రుడు, ఆప్తుడు, ఆత్మీయుడు. అమెరికా వెళ్ళిన ప్రతీసారి వారింటికి వెళ్ళి వారిని కలిసి వారి ఆతిథ్యం స్వీకరిస్తారు. ఇలాగే ఈ దంపతులు నిత్యనూతనంగా ఉండాలని మా పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఇంకా ఎన్నో పుణ్యకార్యాలు చేయాలని, అందరిచేత చేయించి మన ధర్మాన్ని రక్షించాలని కోరుకుంటున్నారు.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



శ్రీ రఘుశర్మ శంకరమంచి, శ్రీమతి రోజా

అమెరికాలో ఓ ఆదర్శ దంపతులు

# శ్రీ రఘుశర్మ శంకరమంచి గారు శ్రీమతి రోజాగారు

## సాయిదత్త పీఠం, న్యూజెర్సీ, యు.ఎస్.ఏ.

సనాతన ధర్మం అనేది ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా లేకుండా ప్రాచీనకాలం నుంచి కొనసాగి వస్తున్న ధర్మం. ఇలాంటి ధర్మాలు కుటుంబపరంగా ప్రచారమవుతాయి. పిల్లలకు చెప్పబడతాయి. సనాతన ధర్మాన్ని ఇష్టపడేవారు దానిని తరతరాలకు తరగని సంపదగా భావిస్తూ అనుసరిస్తారు. భారతదేశం కర్మభూమి. వేదభూమి, పవిత్ర భూమి. ఇక్కడ ఎందరో మహాత్ములు జన్మించి ధర్మాన్ని రక్షించారు. అలాంటి మహాత్ములలో సద్గురువులు జన్మించి మనకు దారి చూపారు. అలాంటి వారిలో శ్రీ సాయి (శిరిడీసాయి) ఒకరు. సమాధి నుంచి కూడా రక్షిస్తానని మాట ఇచ్చిన కరుణామయుడు. ఆ స్వామి భక్తిలో తనను తాను అంకితమిచ్చుకున్న భక్త శిరోమణులెందరో! వారిలో శ్రీ రఘుశర్మ శంకరమంచి ఒకరు.

భారతదేశంలో పుట్టి అమెరికాలో నివసిస్తున్నారు. వీరి శ్రీమతి రోజాగారు. ఇద్దరు ఆదర్శ దంపతులు. మాతృభాషయన్న, మాతృదేశమన్న మమత లేనివారు ఎవరూ ఉండరన్నట్లు వీరిద్దరూ శ్రీసాయి సేవలో ఆనందిస్తున్నారు. చాలామందికి ప్రేరణంగా నిలుస్తున్నారు.

సాయిదత్త పీఠం, న్యూజెర్సీ, యు.ఎస్.ఏ. బాబాగారి సేవలో తరిస్తున్నారు శ్రీ రఘుశర్మ. చిన్నతనం నుంచి సాయి భక్తుడు రఘుశర్మ శంకరమంచి. బాపట్ల, ఆంధ్రప్రదేశ్‌లో శంకర విద్యాలయం వేద పాఠశాలలో వేదంలో పుట్టా పుచ్చుకున్నారు. తర్వాత ఆంధ్ర యూనివర్సిటీ నుంచి బి.ఏ. పట్టభద్రులయ్యారు. విజయవాడ మేరీస్టెల్లా కాలేజీ దగ్గర ఉన్న బాబా దేవాలయంలో 1987-94 వరకు పూజారిగా చేశారు. తరువాత దిల్‌షుక్‌నగర్ హైదరాబాద్‌లోని సాయిబాబా మందిరంలో ప్రధాన పూజారిగా 2002 వరకు స్వామి సేవ చేశారు. అంతేగాకుండా విశ్వ కళ్యాణ మహాయాగం నిర్వహించారు. అనంతరం అమెరికాలో న్యూయార్క్, న్యూజెర్సీలోని బాబా దేవాలయాలలో పూజారిగా స్వామి సేవ చేస్తున్నారు. 25 సం॥ల సాయి సేవానంతరం సాయిదత్త పీఠాన్ని ప్రారంభించి ఆ సాయి లీలలు ప్రపంచానికి తెలియజేస్తున్నారు. రఘుజీగా అందరికీ తలలో నాలుకలాగా ఉంటారు. సహజంగానే సహృదయుడు, స్నేహ స్వభావి. తల్లిదండ్రులను దైవాలుగా భావించి వారిని సేవిస్తారు. భార్యాభర్తలు ఇద్దరు కుటుంబ వ్యవహారాలలోను, సాయినే ఒకరికి ఒకరు తీసిపోరన్నది నిజం. చేదోడు వాదోడుగా ఉంటారు. ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రగతి సాధిస్తూ శ్రీ శిరిడీ సాయి సేవలో ఆనందించాలని మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శ్రీ రఘుశర్మ శంకరమంచి గారికి వారి సతీమణి శ్రీమతి రోజా గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# అమెరికాలో కొన్ని తెలుగు సంఘాలు

అమెరికాలో తెలుగు భాషను, తెలుగు సంస్కృతిని పరిరక్షించే ఉద్దేశ్యంతో చంద్రునికో నూలుపోగు అన్నట్లుగా తెలుగు భాషా చంద్రునికి తమ సేవా కార్యక్రమాలతో నూలుపోగులందించి మంచి నాణ్యమైన పీతాంబరాలనే అందిస్తున్న తెలుగు సంఘాల సేవ అనన్య సామాన్యము.

అమెరికాలో తెలుగువాళ్ళు వేదికల నేర్పాటు చేసుకుని తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. 1970 నాటికి తెలుగు వారి సంఖ్య చెప్పుకోదగ్గ రీతిలో పెరగటం వల్ల ఈ తెలుగు సంఘాలు ఏర్పడటం మొదలయ్యాయి. 1977లో న్యూయార్క్‌లో డా॥ గుత్తికొండ రవీంద్రనాథ్, డా॥ కాకర్ల సుబ్బారావు గార్ల నాయకత్వంలో ఉత్తర అమెరికా తెలుగు మహాసభలు జరిగాయి. "తానా" ఏర్పడిందన్నమాట. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా.

అమెరికాలో తెలుగు భాషను నేర్చుకునే వీలు, సాహిత్యాభివృద్ధి, వ్యాప్తి ముఖ్య ఆశయాలు. 1977 తానా ప్రెసిడెంట్‌గా డా॥ కాకర్ల సుబ్బారావుగారు, కార్యదర్శిగా డా॥ మాధవరావు తుమ్మల, కోశాధికారిగా డా॥ ముల్లామల అప్పారావు వ్యవహరించారు. 1977లో న్యూయార్క్‌లో మొదటి తానా కాన్ఫరెన్స్ జరిగింది. అలా అంచెలంచెలుగా ఎదిగింది తానా.

తెలుగు సంఘాలు ముఖ్యంగా జాతీయ సంఘాలు ఇవి – ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), అమెరికా తెలుగు సంఘం (ఆటా), నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్), ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా). ఇవే గాకుండా ఎన్నో తెలుగు సేవలో ప్రాంతీయ సంఘాలు ఏర్పడ్డాయి. అల్బనీ తెలుగు అసోసియేషన్, మెట్రో అట్లాంటా తెలుగు అసోసియేషన్, గ్రేటర్ బోస్టన్ తెలుగు సంఘం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ ఛార్లెట్ ఏరియా, గ్రేటర్ చికాగో తెలుగు సంఘం, చికాగో తెలుగు అసోసియేషన్, ట్రై స్టేట్ తెలుగు అసోసియేషన్, కొలరాడో తెలుగు అసోసియేషన్, కొలరాడో స్ప్రింగ్ తెలుగు సంఘం, టెక్సాస్, డెట్రాయిట్, గ్రేటర్ గ్రీన్విల్, హేరీస్ బర్గ్, హ్యూస్టన్, కరోలినా, ఇండియానా పొలిస్, జాక్సన్‌విల్, లాస్ ఏంజల్స్, కాలిఫోర్నియా, మెంఫిస్, నెబ్రాస్కా తెలుగు అసోసియేషన్, న్యూయార్క్‌లో తెలుగు సాంస్కృతిక సంఘం, ఓర్లాండ్, ఒక్లహామా, న్యూజెర్సీలో తెలుగు కళా సమితి, ట్రాయ్, టెన్నిస్, వాషింగ్టన్, శాన్ ఆంటోనియా, గ్రేటర్ శాక్రమెంటో, గ్రేటర్ రిచ్మండ్, గ్రేటర్ పోర్టులాండ్, పిట్స్‌బర్క్, వాషింగ్టన్ లోను 4 తెలుగు సంఘాలు ఏర్పడ్డాయి. ఇంతేగాకుండా ఇంకా కొన్ని సంఘాలు ఏర్పడి తెలుగు భాషామతల్లికి అంతులేని సేవ చేస్తూ ఉత్తమ సంతానంగా నిలుస్తున్నాయి. తెలుగువారికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. తమ జన్మభూమికి చాలా సేవ చేస్తూ తమ జన్మభూమి ఋణం తీర్చుకుంటున్నాయి. ఎన్నో ఎన్.ఆర్.ఐ. ఫోరమ్ ఏర్పడి వారివారి ప్రాంతాల అభివృద్ధిలో ముందుంటున్నాయి. అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నాయి. అమెరికాలోను




మన ఆర్ష సంస్కృతి, సంస్కృత భాష, తెలుగు భాషలకు నీరాజనాలిచ్చి నేర్చుకుంటున్నారు. వేదపండితుల ద్వారా వేదము నేర్చుకుంటున్నారు. మన సాంప్రదాయాలను ఇక్కడ ఇండియాలోను తెలుగువారితో సమానంగా ఇంకా చెప్పాలంటే ఎక్కువగా పాటిస్తున్నారు. తానా తర్వాత 1990 ద్వితీయార్థంలో ఆటా ఏర్పడింది. తెలుగు వారి సంక్షేమంగా ఎదిగింది. విద్యాదానం, వైద్యశిబిరాలు నిర్వహిస్తూ అమెరికాలోను, భారతదేశంలోను తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తున్నది. ఇల్లినాయిలో నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్‌గా కొంతమంది ప్రముఖులు దీన్ని ప్రారంభించి రిజిష్టర్ చేయించారు.

భాషే రమ్యం – సేవే గమ్యం అంటూ నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఏర్పడింది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఎదిగి మూడవ జాతీయ సంఘంగా ఆవిర్భవించింది. మనం అంతా ఒక్కటే, మన భాష ఒక్కటే, మన భావం ఒక్కటే, అంటూ తెలుగువారికి ఏ ఆపద వచ్చినా, అమెరికాలో వైద్యం ఖర్చు ఎక్కువ గనుక తగినంత సహకారం అందిస్తూ, తెలుగువారికి ఆట పోటీలు, హెల్ప్‌లైన్ సాయం అందిస్తూ, మాతృభూమికి గూడా సేవ చేస్తూ ముందుకు సాగుతోంది.

తానా, ఆటా, నాట్స్ తర్వాత నవంబరు 10, 2010లో టెక్సాస్‌లో తెలుగు వాళ్ళకు జాతీయ స్థాయిలో సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పడిన సంస్థ ఉత్తర అమెరికా తెలుగు సమితి "నాటా" మహాసభల ద్వారా సాంస్కృతి కార్యక్రమాలు, సెమినార్ల ద్వారా తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తూ స్వదేశంలోను తమ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నది.

తెలుగు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలను అచ్చ తెలుగులో నిర్వహించిన మొదటి సంస్థగా సిలికానాంధ్రను ప్రముఖంగా చెప్పాలి. అంతకు ముందు అన్ని కార్యక్రమాలు తెలుగు సంఘాలలోను ఇంగ్లీషులో కామెంట్రీ వచ్చేది. కాని సిలికానాంధ్ర మాత్రం తెలుగు కామెంట్రీతో తెలుగు సంస్కృతీ వైభవాన్ని ఘనంగా తెలియజేసింది. 2001లో కూచిభొట్ల ఆనంద్ కొంతమంది మిత్రులు కలిసి దీన్ని ఏర్పాటు చేశారు. ఏ కార్యక్రమం చేబట్టినా అందులో తెలుగు భాష, తెలుగు సంస్కృతి ప్రతిబింబించటం వీరి ప్రత్యేకత. అన్నమయ్య లక్ష గళార్చన, అంతర్జాతీయ మంగళవాద్య సమ్మేళనం, కూచిపూడి సమ్మేళనం లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించి అందరి చేత "శభాష్" అన్పించుకుంది. తెలుగు భాషకు ప్రాచీన హోదా కోసం నడుం బిగించింది. భారత్‌లోను అంతర్జాలం సహాయంతోను సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ తెలుగు భాషాభివృద్ధికి అంతులేని సేవ చేస్తోంది. ఉదా : సుజన రంజని, మన బడి, మొదలైనవి.



సేకరణ :
**అమెరికాలో తెలుగు సంఘాలు**
రచన : **శ్రీ సుబ్బారావు చెన్నూరి**
**తానా 2019 ఇండియా కో–ఆర్డినేటర్**

ప్రాంతీయ తెలుగు సంఘాలు కూడా తెలుగు భాషాభివృద్ధికి, ఎంతో కృషి చేస్తున్నాయి. సభల ద్వారా, పలు కార్యక్రమాల ద్వారా తెలుగు సాంప్రదాయాలు, సంస్కృతి, ఆచార, వ్యవహారాలు రాబోయే తరాల వారికి అందిస్తూ, చిన్నపిల్లలకు తెలుగుపట్ల మమకారం, మక్కువ గల్గించే దిశలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటు అమెరికాలోను, ఇటు ఇండియాలోను అమెరికా తెలుగు సంఘాలు చేసే సేవ ప్రశంసనీయం.



**శ్రీ ప్రసాద్ గారపాటి**
**తానా 2019 ఇండియా కో–ఆర్డినేటర్**

అన్ని తెలుగు సంఘాల వారికి, ప్రతి ఒక సభ్యుని కూడా మా పత్రిక అమెరికాలో భారతీయులు ద్వారా అభినందనలు. శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలు ఇంకా ఎక్కువగా ఫలవంతం కావాలని ఆశిస్తున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



శివావిష్ణుభక్తులు, దానశీలి, సహృదయులు, కార్యదీక్షాపరులు, క్రమశిక్షణలో వారికి వారే సాటి అనిపించుకుంటూ
సామాజిక సేవ యధోచితంగా చేస్తున్న శ్రీ గాలి భరత్‌గారు, ఆర్లాండో, యు.ఎస్.ఏ.




**Balaji Educational Service Trust**
**(B.E.S.T.) Inaugural function held 21st June 2019, Jyothi Prajvalana by**
**Sri Kolla Bhaskar Rao, Chief Guest Smt. B. Suseela Reddy, Founder President, Navajyothi Mahila Mandali (Bala Vikas) & Sri S.V. Subba Rao, President (Balaji Educational Service Trust) at Matapitarula Seva Sadanam Ibrahimpatnam, R.R. Dist. INDIA.**








సహృదయులు, శ్రీ షిర్డి సాయిబాబా సేవయే తన జీవిత పరమార్థంగా ఎంచుకొని న్యూజెర్సీలో సాయిదత్త పీఠం స్థాపించి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని భక్తి శ్రద్ధలతో నడుపుతూ (షిరిడీ ఇన్ అమెరికా) అనే బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసి ఎంతో కృషి చేస్తూ మా అమెరికాలో భారతీయులు పత్రికకు నిత్య ప్రోత్సాహకులయిన శ్రీ రఘుశంకర మంచిగారు, వారి శ్రీమతి రోజాగారు (న్యూజెర్సీ, యు.ఎస్.ఏ.)



వినయశీలి, దానశీలి,
సమాజ సేవకురాలు,
నిగర్వి, కళాకారులకు,
కళా సంస్థలకు
ఆర్థికంగా ఎంతో
సహాయాన్ని అందిస్తూ,
అందరిచేత
అభినందించబడుతున్న
సహృదయురాలు,
మాజీ అధ్యక్షురాలు
(టి.ఎల్.సి.ఏ. న్యూయార్క్)
శ్రీమతి హేమారెడ్డిగారు
(న్యూయార్క్, యు.ఎస్.ఏ.)

*With best wishes from :*




**Ashok Chintakunta**
**T.L.C.A. President, Newyork**



సహృదయురాలు, సాంస్కృతిక వారధి
అనేక కవులను, కళాకారులు సత్కరించి,
ఎన్నో విధాల సహాయపడుతున్న సంఘ సేవకురాలు
శ్రీమతి సరోజ సాగరం

**Past President, Telugu Association of Greater Delaware Valley, USA**




**Sri S.V. Subba Rao (Chief Editor & Publisher Americalo Bharateeyulu, Indians in USA)
with Sri Pence, Vice President - U.S.A.**



**సహృదయులు, శ్రీ లలితాంబికదేవి నిత్య ఆరాధకులు, మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్య
ప్రోత్సాహకులు శ్రీ వెంకట సూరారెడ్డి గారు, వారి శ్రీమతి యశోదారెడ్డి గారు**

# నాటి నుంచి నేటి వరకు తానా అధ్యక్షులు 1977 నుండి 2019 వరకు

జూలై 4-6వ తేదీలలో వాషింగ్టన్ డిసిలో జరుగుతున్న 22వ తానా మహాసభల వేళ 1977 నుంచి ఇప్పటి వరకు (2019 వరకు) అధ్యక్షులుగా సేవలందించిన తెలుగు భాషాభిమానులను తల్చుకుని అందరికీ ఒకసారి చేతులెత్తి నమస్కరిద్దాం!

| | |
|---|---|
| 1977–79 | డాక్టర్ సుబ్బారావు కాకర్ల |
| 1979–81 | డా॥ మాధవరావు వి. తుమ్మల |
| 1981–83 | తిరుపతయ్య తెల్ల |
| 1983–85 | చంద్రశేఖరరావు కాకరాల |
| 1985–87 | డా॥ రాఘవేంద్ర యస్. ప్రసాద్ |
| 1987–89 | బి. వెంకటేశ్వరరావు |
| 1989–91 | డా॥ సత్యన్నారాయణ నల్లమోతు |
| 1991–93 | డా॥ సత్యన్నారాయణ నల్లమోతు |
| 1993–95 | డా॥ నరసరాజు మంతెన |
| 1995–96 | డా॥ దశరథరామరెడ్డి గడ్డం |
| 1996–97 | డా॥ రామ్మోహన్‌రావు వడ్లమూడి |
| 1997–99 | మల్లిఖార్జునరావు చలసాని |
| 1999–2001 | గంగాధర్ నాదెళ్ళ |
| 2001–2003 | పద్మశ్రీ ముత్యాల |
| 2003–2005 | డా॥ నవనీత కృష్ణ గొర్రెపాటి |
| 2005–2007 | డా॥ హనుమయ్య బండ్ల |
| 2007–2009 | ప్రభాకర్ చౌదరి కాకరాల |
| 2009–2011 | జయరాం కోమటి |
| 2011–2013 | ప్రసాద్ తోటకూర |
| 2013–2015 | మోహన్ నన్నపనేని |
| 2015–2017 | జంపాల చౌదరి |
| 2017–2019 | సతీష్ వేమన |

చైతన్య స్రవంతి పేరుతో మరుగునపడిపోతున్న కళల పరిరక్షణ కోసం ప్రతి రెండు సంవత్సరాల కొకసారి తెలుగు రాష్ట్రాలలో డిసెంబర్ నెలలో కార్యక్రమాలు నిర్వహించి, తెలుగు భాషాభివృద్ధి, సంగీత, నృత్య, నాటక రంగాలలోని కళాకారులను సాహిత్యవేత్తలను సన్మానించి ప్రోత్సహిస్తున్నారు. తెలుగు సంస్కృతి ప్రతిబింబే విధంగా సావనీర్‌ను ప్రచురిస్తున్నారు. సాహిత్య గోష్ఠులూ, చర్చా వేదికలో నిర్వహించి ప్రోత్సహిస్తున్నారు. తానా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు, తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాలలో చిక్కుకున్న వారికి విరాళాలిచ్చి ఆదుకుంటున్నారు. ఎన్నో ప్రాంతాలు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాలు కల్గించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందిస్తున్నారు. వికలాంగులకు సహాయం అందిస్తున్నారు. అనాధ శరణాలయాలు నిర్వహిస్తూ ఎంతోమందికి జీవితాన్ని ఇస్తూ ముందుకు సాగుతోంది తానా. వైద్య శిబిరాల ద్వారా, ఉచిత కంటి పరీక్షలు,

రక్త పరీక్షలు, కాన్సర్ వైద్య శిబిరాలు నిర్వహించి సహాయం అందిస్తున్నారు తానా స్కేర్ టీమ్‌తో విపత్కరమైన సంఘటనలలో గాయపడ్డ, ఆపదలో ఉన్న వారికి చికిత్స చేయించి, భారతదేశంలోని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడించి వారికి చేదోడుగా నిలుస్తోంది.


"తానా తెలుగువాడి ప్రతిష్ట"గా భారతదేశంలోని తెలుగు వారు భావిస్తారు. ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు, ప్రణాళికలతో సేవలందించే దిశలో పయనం సాగాలని మనస్ఫూర్తిగా మా పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందిస్తున్నాం.

"జై తెలుగు! జై జై తెలుగు!
మా కంటి వెలుగై నిండుగా వెలుగు"

*With blessings from :*

# Sri Satya Narayana Swamy Devasthanam

**Vedic Education & Devotional Academy (V.E.D.A.)**
A non-profit organization for the benefit of the community since 2002
Federal Tax ID : 03-0409475
God is beyond proofs and presumption



**Brahmasri Marepalli Naga Venkata Sastry Garu,**
Founder & Chief Priest
Sri Satyanarayana Swamy Devastanam



**473, LOS Coches St. Milipitas, CA 95035 Ph : 510-6737938**
**Temple Cell No. 408-9717852 Temple Land Line : 408-340-1744**
**Temple website www.siliconvalleytemple.net**

# 'సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్' హైదరాబాద్ & యు.ఎస్.ఏ. పర్లాకిమిడి (ఒరిస్సా) మరియు చెన్నై



శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావు
అధ్యక్షులు

మా సంస్థ శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావుగారి ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక సేవా కార్యక్రమాలు :

1. 'ఘంటసాల సంగీత కళాశాల' విజయవాడ ప్రాంగణంలో డా॥ రహమతుల్లా గారిచే "ఘంటసాల గాన అవధానం" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు మరియు ప్రముఖులు పాల్గొన్నారు. సంస్థ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

2. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో 'భక్త సంగీత విభావరి మరియు సినీ సంగీత విభావరితోపాటు ఘంటసాల గాన అవధానం' నిర్వహించారు. నాట్యాచారి శ్రీ కె. సత్యన్నారాయణ వై.ఎం. హెచ్.ఏ హాలు సెక్రటరీ మరియు ప్రెసిడెంట్ తదితరులు పాల్గొని ప్రశంసించారు.

3. జూన్ 4, 2018లో విజయవాడ 'సంగీత కళాశాల వేదికపై ప్రముఖ గాయకుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం గారి జన్మదినం సందర్భముగా భక్తి సంగీత విభావరి మరియు సినీ సంగీత విభావరి నిర్వహించారు. నంద్యాల మాతాజీ మరియు కొండం సుధారాణి (అమెరికా) ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రశంసించారు.

4. ఒరిస్సా, పర్లాకిమిడిలో ప్రముఖ నటులు శ్రీ భానుచందర్ మరియు కోటా గారికి సన్మానం చేయటం జరిగింది. మాస్టర్ వేణుగారి పేరు మీద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాహితీ సమ్మేళనం మరియు సంగీత విభావరి జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు శ్రీ సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమన్‌గారికి సన్మానం చేయటం జరిగింది. శ్రీ సుమన్ సుబ్బారావుగారి సేవలను కొనియాడారు.

5. హైదరాబాద్‌లోని ప్రముఖ బ్రాహ్మణ సేవా సంస్థ వారు శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావుగారి సాంస్కృతిక సాహితీ సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సన్మానించారు.

6. పర్లాకిమిడి, ఒరిస్సాలోని "కళాంజలి" సంస్థ వారు శ్రీ సుబ్బారావుగారి సేవలను ప్రశంసిస్తూ "సకల కళానిధి" అనే బిరుదునిచ్చి సత్కరించారు.

7. 'www.bharathamerica.org' అనే వెబ్‌సైట్‌ను అమెరికాలో ప్రారంభించి ఈ వెబ్‌సైట్ ద్వారా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అందరికి చేరవేస్తూ సేవ చేస్తున్నారు. ఈ వెబ్‌సైట్‌ని సందర్శించి విలువైన మీ సలహాలు ఇవ్వవలసినది. మరింత సేవలు చేసేందుకు ప్రోత్సహించవలసినదిగా కోరుతున్నాము.

8. ఢెంక్‌నాల్‌లో 'సాయి ఉత్సవాలు' ఘనంగా జరిపించేందుకు సహకరించారు. రంగరంగ వైభవంగా జరిగాయి. ఢెంక్‌నాల్‌లోని దత్తాశ్రమం రెండవ శిరిడిగా ప్రఖ్యాతి నొందిందనే విషయం మా పాఠకులకు తెలుసు.

9. శ్రీమతి లక్ష్మీమహేష్‌చే హరికథ చెప్పించి ప్రోత్సహించారు. నేటి సమాజంలో హరికథల లాంటి కళారూపాలను ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఆర్ట్స్‌వారు "శ్రీ కృష్ణరాయబారం" అనే హరికథను చెప్పించారు. వీలును బట్టి ఆమెను అమెరికా తీసుకువెళ్ళాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికి 30 సార్లు అమెరికా వెళ్లి అనేకమంది వర్ధమాన కళాకారులను ప్రోత్సహించిన విషయం మన పాఠకులకు తెలుసు.

10. 120 దేవాలయాలలో భారతదేశంలో పలు చోట్ల "భక్తి సంగీత విభావరులు" నిర్వహించి తమ భక్తికి చాటుకున్నారు. శ్రీ కేతరాజు వేంకటేశ్వరావు, వారి శ్రీమతి హైమావతి గారి సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది.

ఇలాగే ఇంకా ఎన్నో క్రొత్త క్రొత్త కార్యక్రమాలు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాం.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# సేల్స్ మేనేజర్ స్థాయి నుంచి నాటి రక్షణ శాఖ మంత్రి నేటి ఆర్థిక మంత్రి వరకు మెట్టు మెట్టుకు ఎదిగి అనేక విజయాలు సాధించిన తెలుగువారి ఆడపడుచు

# శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు



తొలి మహిళా రక్షణ శాఖామంత్రి నిర్మలా సీతారామన్. ఇంతకు ముందు ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆమె ప్రధాన హోదాలో ఈ పదవిని నిర్వహించారు. సాధారణ సేల్స్ మేనేజర్ నుంచి అంచెలంచెలుగా ఎదిగి తాజాగా అత్యంత కీలకమైన, దేశ రక్షణమంత్రి స్థాయికి ఎదిగిన ఏకైక వ్యక్తి నిర్మలా సీతారామన్ అంటే అబద్ధం కాదు.

1959 ఆగష్టు 18న తమిళనాడులో జన్మించారు. సావిత్రి, నారాయణ సీతారామన్‌ల పుత్రికగా, భారతీయ రైల్వేలో తండ్రి ఉద్యోగి. తిరుచిరాపల్లిలో పాఠశాల విద్య, సీతాలక్ష్మి రామస్వామి అర్థశాస్త్రంలో గ్రాడ్యుయేషన్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీలో ఎం.ఫిల్, తర్వాత పి.హెచ్.డి. చదువు పూర్తి చేయలేకపోయారు. నిర్మలా సీతారామన్ వివాహం పరకాల ప్రభాకర్ గారితో జరిగింది. వీరు తెలుగు బ్రాహ్మణులు. నర్సాపురం, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ చదివే రోజులలోనే ఆమె బి.జె.పి. వైపు ఆకర్షితులయ్యారు. 1986లో వివాహం తర్వాత పాప పుట్టింది. భర్త ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి కమ్యూనికేషన్స్ సలహాదారుగా సేవలందించేవారు. (అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు).

2008లో నిర్మలా సీతారామన్ బి.జె.పి. ఏం.పి.గా గెలుపొంది, 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో జూనియర్ మినిష్టర్‌గా రాజ్యసభ సభ్యురాలిగా ఆంధ్రప్రదేశ్ నుంచి సేవలందించారు. ప్రస్తుతం మినిష్టర్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ మినిష్టర్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ శాఖను 31 మే 2019 నుంచి నిర్వహిస్తున్నారు. తొలి భారతదేశపు మహిళా ఆర్థికశాఖ మంత్రిగా ఈమె లండన్‌లో సేల్స్ పర్సన్‌గా, యు.కె.లో అగ్రికల్చరల్ ఇంజనీయర్స్ అసోసియేషన్‌లు అసిస్టెంట్ ఎకనామిస్ట్‌గా ఇంకా బి.బి.సి. వరల్డ్ సర్వీసులోను పని చేశారు. అంతేగాకుండా జాతీయ మహిళా కమీషన్‌లోను సభ్యురాలిగా సేవలందించారు. ‘అబల’ అంటూ మహిళలను భావించే వారందరికీ అబల కాదు స్త్రీ సబల అని నిరూపించే ఇలాంటి మహిళలు, మహిళలకు ప్రేరణ, స్ఫూర్తిదాతలు. ఇంకా ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలియజేస్తున్నాను.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

## ఆంధ్రప్రదేశ్ క్రొత్తప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి

# శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి గారు



ఆమె అతి సాధారణ పేద కుటుంబం నుంచి, రాజకీయంతో సంబంధం లేని అతి సాధారణ యువతి. చిత్రవిచిత్రంగా జరిగిన వింత. 2019 ఎన్నికలలో 175 మంది వై.ఎస్.ఆర్. నుంచి నిలబడ్డారు. వీరందరూ హేమాహేమీలు. వీరిలో 151 మంది వాళ్ళు గెలిచారు. వీరిలో సీనియర్స్ 70 మంది దాకా ఉంటారు. వింతగా పాముల పుష్పశ్రీవాణి మంత్రి పీఠం అధిరోహించింది. 33 సం॥రాల అతి చిన్న వయస్సులో ఎవరూ ఊహించని మలుపు ఇది. ఈ మహిళామంత్రి గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకు చూద్దాం! పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయగూడెం మండలం దొరమామిడిలో అతి సాధారణ కుటుంబం. ఆమె తండ్రి పాముల నారాయణమూర్తి తల్లి గౌరీ పార్వతి, ముగ్గురు అమ్మాయిలలో మధ్య అమ్మాయి ఈమె. అక్క చెల్లి ఉన్నారు. ఒక తమ్ముడు. 33 సంవత్సరాల శ్రీవాణి మంత్రి పీఠం అధిరోహిస్తుందని ఎవరూ ఊహించలేదు. గిరిజన కుటుంబం. తండ్రి సాధారణ ఉపాధ్యాయుడు, రిటైర్ అయ్యాడు. ప్రాథమిక ఉన్నత విద్యాభ్యాసం స్థానికంగానే జరిగింది. ఇంటర్, డిగ్రీ జంగారెడ్డి గూడెంలో, విశాఖపట్టణంలో బి.ఇడి చదివారు. గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో 2 సం॥రాలు కాంట్రాక్ట్ టీచర్‌గా పని చేశారు. ఇంతవరక సాధారణంగానే జరిగింది. రాష్ట్రానికి మారుమూల ఉన్న ఒరిస్సా దగ్గరలో అసెంబ్లీ నియోజకవర్గం కురుపాం నియోజకవర్గంలో ఉన్న (విజయనగరం జిల్లా)లో గిరిజన రిజర్వ్‌డ్ కావటం వల్ల 2009 ఎన్నికల సమయంలో వచ్చిన సమస్య శత్రుచర్ల కుటుంబం తప్పుకోవలసి వచ్చింది. వై.ఎస్.ఆర్. పార్టీలో చేరారు. కోర్టు తీర్పువల్ల ఎన్నికలలో పెళ్ళి అవటం, పెళ్లి తర్వాత రోజు నుంచి ప్రచారం, కొంత కాలంలో ఎం.ఎల్.ఏ.గా, మంత్రిగా ఎదగటం ఎన్నో మలుపులు శ్రీవాణి జీవితంలో రాజకీయ ఎదుగుదలకు అవకాశం కల్పించాయి. నియోజకవర్గంపై మంచి పట్టు సాధించారు. 5 సంవత్సరాలలో 136 పంచాయితీలలో చాలా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి అందరితో తన ప్రచారం చేశారు. రాజకీయాలపై ఆసక్తికి కారణం రాజశేఖరరెడ్డి కారణమని, తాను వైఎస్ఆర్‌గారి అభిమానిని అని చెప్పటం, కూడా కారణం కావచ్చు. ఓ సాధారణ గిరిజన యువతి "కురుపాం గడ్డ వై.ఎస్.ఆర్. పార్టీకి అడ్డ అంటూ గడప గడపకు వై.ఎస్.ఆర్. దేవునిగా గుర్తుంటారు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో అభివృద్ధి జరిగింది అంటూ ప్రజల హృదయాన్ని గెలిచారు. శ్రీవాణి రాజకీయ అనుభవం లేకపోయినా "ప్రజలు మెచ్చిన నాయకురాలు" అయ్యారు. ఎందరికో ప్రేరణగా నిలిచారు. శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# నాటి రాజకీయ ప్రముఖులు - నేటి రాజకీయ ప్రముఖులు - నైతిక విలువలు



డా॥ బి. విశ్వనాథాచారి,
రిటైర్డ్ తెలుగు పండితులు
ఏలూరు, ఆంధ్రప్రదేశ్.

ప్రపంచంలో ఏ దేశమైనా అభివృద్ధి మరియు సుస్థిరతను సాధించాలంటే ఆ దేశ రాజకీయ ప్రముఖుల జీవితాలు నైతిక విలువలు కలిగి ఉండాలి. ప్రజలను ఆ దిశగా ప్రేరేపించేవిగా ఉండాలి. ఆనాడు అబ్రహం లింకన్, గాంధీ లాంటి వారు వారి దేశ ప్రజలనే గాక ప్రపంచ దేశ ప్రజలందరిని కూడా ప్రభావితులను చేశారు. ప్రజా శ్రేయస్సే పరమావధిగా పనిచేసేవారే నిజమైన రాజకీయ నాయకులు. మన దేశంలో ఆ కోవలో ప్రప్రధముడు మన జాతిపిత మహాత్మాగాంధీ.

దక్షిణాఫ్రికాలో 21 సంవత్సరాలు అహింసా మార్గంలో అనేక ప్రజా పోరాటాలలో విజయం సాధించి, భారతదేశం వచ్చిన గాంధీకి అఖండ స్వాగతం లభించింది. ఇంగ్లాండ్‌లో బారిష్టర్ చదివిన గాంధీ అత్యధిక ఆదాయము కలిగిన న్యాయవాద వృత్తిని వదలి దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర వహించి, సత్యము, అహింస అనే సందేశాన్ని ప్రపంచానికి అందించారు. అలాగే అత్యంత ధనవంతులైన మోతీలాల్ నెహ్రూ, జవహర్ లాల్ నెహ్రూ తమ సంపదనంతా దేశం కొరకు త్యాగం చేసి, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. అలాగే ఆ రోజుల్లో గొప్ప లాయర్‌గా పేరు పొందిన చిత్తరంజన్ దాస్ తన వృత్తిని, విలాసవంతమైన జీవితాన్ని వదలి ఖాదీ ధరించి, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ప్రజలకు ఎనలేని సేవ చేశారు. వీరు దేశబంధు చిత్తరంజన్ దాస్‌గా ప్రసిద్ధి గాంచారు. ఉక్కు మనిషిగా పేరు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ బారిష్టర్ పట్టాను పొందిన తరువాత, బార్డోలిసత్యాగ్రహములో నాయకత్వం వహించి దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించారు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత దేశ ఉప ప్రధానిగా, హోం మంత్రిగా పని చేశారు. భారతదేశంలో ఉన్న 300లకు పైగా ఉన్న సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేయటంలో ఆయన పాత్ర చాలా ప్రశంసనీయమైనది. పటేల్ ఆనాటి ప్రధానియైన నెహ్రూతో కూడ విభేదించి దేశ శ్రేయస్సు కొరకు తాను నమ్మిన ప్రణాళికలను అమలు చేశారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని గుజరాత్‌లో అక్టోబర్ 31న ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహం ఇది. దీని ఎత్తు 182 మీటర్లు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'గా నామకరణం చేశారు. నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రిగా పని చేసిన లాల్ బహదూర్ శాస్త్రి ఒక పెద్ద రైలు ప్రమాదము సంభవించినప్పుడు దానికి బాధ్యత వహిస్తూ, తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ సమయములో తన కార్యాలయములో ఉన్న ఆయన తన కారు తాళాలు అప్పగించి, నడిచి ఇంటికి వచ్చేశారు. అంతటి నిరాడంబరులు, నిజాయితీ పరులు ఆనాటి రాజకీయ నాయకులు. తరువాత కాలంలో ప్రధానియైన లాల్ బహదూర్ శాస్త్రి భారత – పాకిస్తాన్ యుద్ధంలో పైచేయి సాధించి అందరి మన్ననలను పొందారు. జై జవాన్ – జై కిసాన్ అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించారు. దురదృష్టవశాత్తు తాష్కెంట్ సంధి సందర్భంగా ఆయన రష్యాలో మరణించారు. ఆయన అన్ని ఉన్నత పదవులు నిర్వహించినప్పటికి మరణించేనాటికి ఆర్థికంగా బలహీనంగానే ఉన్నారు. ఈనాడు రెండు పర్యాయములు ఎం.ఎల్.ఏ. లేక ఎం.పి. అయిన వారు కోట్ల రూపాయల ఆస్తులు సంపాదిస్తున్నారు. మన రాజ్యాంగ రచనా సంఘంలో 7 గురు సభ్యులు ఉన్నప్పటికి ఆ

పనిలో పూర్తిగా నిమగ్నమయి, పూర్తి చేసింది డా॥ అంబేద్కర్ ఒక్కరే. ఆయన తన జీవితమంతా దళితుల అభ్యున్నతికై నిస్వార్థంగా పోరాడారు. కేంద్రమంత్రి వర్గంలో న్యాయశాఖా మంత్రిగా ఉన్న డా॥ అంబేద్కర్ 1951లో స్వచ్ఛందంగా తృణప్రాయంగా తన పదవికి రాజీనామా చేశారు. ఈనాడు మంత్రి పదవుల కొరకు పార్టీలను, సిద్ధాంతాలను విడిచిపెట్టే నాయకులను ఎంతో మందిని చూస్తున్నాం. ఆంధ్రదేశంలో టంగుటూరి ప్రకాశం గారి పేరు తెలియని వారు ఉండరు. ఆయన బాల్యంలో వారాలు చేసుకుంటూ విద్యాభ్యాసం చేశారు. తరువాత కాలంలో మద్రాసులో న్యాయవాదశాస్త్రం చదివారు. రాజమండ్రిలో న్యాయవాద వృత్తిలో రాణిస్తూ, రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షులయ్యారు. లండన్‌లో బారిష్టరు చదువు పూర్తి చేసి, మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించిన తొలి తెలుగు న్యాయవాది టంగుటూరి ప్రకాశం. ఆయన 1921లో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే నాటికే లాయర్‌గా లక్షలాది రూపాయలు సంపాదించారు. సైమన్ కమీషన్ వచ్చినపుడు మద్రాసులో బ్రిటీస్ సైనికులు తుపాకీలు గురి పెట్టినప్పుడు ఆయన తన ఛాతీని తుపాకీలకు ఎదురుగా పెట్టి, కాల్చుమన్న ధీశాలి టంగుటూరి. అప్పటి నుండి ఆయన ఆంధ్ర కేసరిగా ప్రసిద్ధికెక్కారు. ఆయన రాజాజీ మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రిగా, మద్రాసు ముఖ్యమంత్రిగా పని చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితుడయ్యారు. ప్రకాశం తన ఆస్తినంతా ప్రజాసేవలోనే ఖర్చు పెట్టారు. 1957లో ప్రకాశం మరణించే నాటికి ఆయనకు చెప్పుకోదగ్గ ఆస్తి ఏమీ లేదు. ఈనాడు అటువంటి రాజకీయ నాయకులు చాలా అరుదు. అలాగే 23 సంవత్సరాలు బెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేసిన జ్యోతిబసు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఎం.ఎల్.ఏ.గా సేవలు అందించిన పుచ్చలపల్లి సుందరయ్యగారు తమ ఆస్తులను, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి ప్రజాసేవయే తమ జీవిత పరమావధిగా పని చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. అటువంటి ఆనాటి రాజకీయ నాయకులతో పోల్చతగిన నాయకులు ఈనాడు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈనాడు అనేకమంది నేరపూరిత చరిత్రలు కలిగిన రాజకీయ నాయకుల జీవితాలు ప్రసారమాధ్యమాల ద్వారా తెలిసినప్పుడు ప్రజలకు రాజకీయాలపట్ల ఏహ్యాభావం కలుగుతుంది. మరల ఆనాటి నాయకుల వంటివారు రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

దేశమంతటా జరిగే ఎన్నికలలో వేల, లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఓట్లను కొని, ప్రభుత్వాలను ఏర్పాటు చేసే రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులకు ఏ గతి పట్టిందో ప్రజలే విధంగా గుణపాఠం చెప్పారో అది బాగా ఆకళింపు చేసుకొని నేటి ప్రభుత్వం, నాయకులు నీతిగా పరిపాలిస్తారని ఆంధ్రదేశ పురోభివృద్ధికి ఎంతో తోడ్పడాతారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారు ఉద్ఘాటించిన విధంగా అందరు నీతివంతమైన పరిపాలన సాగించాలని శ్రీ జగన్‌మోహన్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని దేశ ప్రజలు సుభిక్షంగా వుండాలని మనమంతా కోరుతూ మా పత్రిక అమెరికాలో భారతీయులు ద్వారా మేము కొత్త మంత్రివర్గానికి, ఎమ్మెల్యేలకు అలాగే మన యువ ముఖ్యమంత్రి శ్రీ జగన్‌మోహన్‌రెడ్డిగారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

నీతిగా బ్రతకండి – నీతిగా పరిపాలించండి – అవినీతిని అంతమొందించండి.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# సంస్కృత పండితులు, వినయశీలి, దానశీలి, సంస్కృత అష్టావధాన యోధులు, సహృదయులు శ్రీ చరణ్ పాలడుగు, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.



క్షరము కానివి అక్షరాలు. భగవంతుని రూపాలు. మాటలే మంత్రాలు. వీటిని అర్చించే నిచమైన అర్చకులు కవులు. సంస్కృతం దేశభాష. భాషలన్నింటిలోను గొప్ప భాషగా చెప్పబడుతుంది. వేదాలు, ఉపనిషత్తులు ఇవన్నీ సంస్కృతంలోనే వ్రాయబడ్డాయి. సంస్కృతం ఎంత గొప్ప భాష అంటే ప్రపంచంలో చాలా దేశాలు ఈ విషయం అర్థం చేసుకుని సంస్కృతం నేర్చుకుంటున్నారు. అలా తాను సంస్కృతం నేర్చుకుని కవిత్వం వ్రాస్తూ, సంస్కృతంలో అనర్గళంగా మాట్లాడగలిగే వ్యక్తిని మనం పత్రిక ద్వారా పరిచయం చేసుకుందాం! ఇంతకు ముందు పత్రికలో ఒకసారి వీరి గురించి కొద్దిగా పరిచయం చేయటం జరిగింది. మంచివారిని గూర్చి ప్రేరణ కల్గించే వారిని గురించి ఎన్నిసార్లు చెప్పుకున్న మంచిదే కదా! వారి పరిచయం ఇంకొంత మందికి కల్గించే ఉద్దేశ్యంతో మళ్ళీ వ్రాయటం జరుగుతోంది. వీరిపేరు పాలడుగు శ్రీచరణ్. వీరు చాలా మర్యాద కల వ్యక్తి. మర్యాదలో రెండు అంశాలుంటాయి. మొదటిది మాటల్లో అంటే సంబోధనలో, భావ వ్యక్తీకరణలో మర్యాద చూపటం, మరి రెండోది ప్రవర్తనలో, చేతలలో అన్నమాట మర్యాద చూపటం. ఈ రెండు గల వ్యక్తి కనుక వీరిని మర్యాదస్థుడు అని చెప్పుకుంటున్నాం.

కవిత్వం ఒక వరం. అది అందరికీ సాధ్యం కాదు. వృత్తిరీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీయర్గా కాలిఫోర్నియా యు.ఎస్.ఏ.లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ కవిత్వం మీది మక్కువతో తానే కవిగా మారారు. సంస్కృతం నేర్చుకుని ఆశువుగా పద్యం చెప్పగలగటం, వ్రాయగలగటం వీరి ప్రత్యేకత. 'ఛందః పద్యములు' అనే పుస్తకమును రచించారు. సహృదయం కల వ్యక్తి, మృదుభాషి. స్నేహశీలి కళల పట్ల ఎక్కువ ఇష్టం ఉన్నవారవటం వలన కవులను, కళాకారులను ఉచితరీతిన సత్కరించి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఆర్థిక సాయం అందించటంలోను వెనుకాడరు. ఎందరికో గుప్తదానాలు చేశారు. అంతేగాకుండా మా పత్రికా ప్రధాన సంపాదకులకు వీరు ఆత్మీయ మిత్రుడు. మా పత్రికకు నిత్య ప్రోత్సాహకులు, గొప్ప దైవభక్తులు. సంస్కృతంలో అష్టావధానం కూడా చేయగలవాడు. వేదాలను అభ్యసించారు. బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకట శాస్త్రిగారి దగ్గర అభ్యసించారు. వృత్తిలో సాంకేతిక నిపుణుడు, ప్రవృత్తిలో సంస్కృత భాషాభిమాని. ఇంకా ఎన్నెన్నో రచనలు వీరి కలం నుంచి రావాలని ఎందరికో ప్రేరణ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. వారి భాషాభిమానం, కవిత్వ కళకు అభినందనలు, మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# భారతీయుల సాంప్రదాయాలు - కళలు - అలంకారాలు - వస్త్రాలు - ఆరోగ్యం



నిన్న నేడు రేపు ఎప్పుడైనా, ఎన్నడైనా, ఎక్కువ వేల వేల మోడరన్ స్టయిల్స్ వచ్చినా సాంప్రదాయానికి ఉన్న ప్రత్యేకతకి వన్నె తగ్గలేదు. ఎన్ని హెయిర్ స్టయిల్స్ వచ్చినా వాలుజడ, కొప్పు తన ప్రత్యేకతను నిలుపుకుంది. ఎన్ని మోడల్స్ స్టయిల్స్‌లో డ్రెసెస్ వచ్చినా పట్టుపరికిణి, లంగా ఓణి, చీరల అందమే వేరు. ఈ అలంకారాలకు, వస్త్రాలకు ఆరోగ్యంతో సంబంధం ఉందనే విషయం మరవకండి.

కావ్యానికి అందం అలంకారాలు, రసాలు కదా! జీవన కావ్యానికి ముఖ్యమైన అందం అలంకారాలు, వస్త్రాలు, ఒక్కో అలంకారాలలో ఒక్కో అందం అనుభూతి ఉంటుంది.

ముఖ్యంగా అలంకారాలు అనగానే ఆడవారు, నగలు గుర్తుకు వస్తాయి. నగలు అనే మాట గుర్తుకు రాగానే ఏడు వారాల నగలు ఉండేవట పూర్వకాలంలో అని అనుకుంటాం కదా! మన పెద్దవాళ్ళు ఏమి చెప్పినా, ఏమి చేసినా దానికో అర్థం, పరమార్థం ఉంటుంది. గ్రహాల అనుగ్రహం కోసం, ఆరోగ్యరీత్యా మంచిదని ఆలోచించి సాంప్రదాయాలు ఏర్పరచారు. నగలంటే స్త్రీలకే అని అనుకుంటాము కాని స్త్రీ పురుషులిద్దరూ నగలు, ఆభరణాలు ధరించేవారు. బంగారం ధరించటం వలన ఎన్నో లాభాలున్నాయి. అందుకే ఆదివారం నుంచి శనివారం వరకు రకరకాల నగలను ధరించేవారు. చూద్దామా? తెల్సుకుందామా?

**ఆదివారం :** దీనిని మనం రవివారం అని కూడా అంటాము కదా! రవి అంటే సూర్యుడు. సూర్యునికి ఎరుపు రంగు ఇష్టం. అందుకని ఆదివారం కెంపుల నగలు ధరించేవారు. సూర్యుని అనుగ్రహం కోసం.

**సోమవారం :** సోముడు అంటే చంద్రుడు. చంద్రుని రోజు సోమవారం. చంద్రునికి ముత్యం ఇష్టం. వెన్నెలలాంటి చల్లదనం, తెలుపు ఉన్నది ముత్యం కదా! అందుకే ముత్యాల నగలు, హారాలు,గాజులు ఇలా ధరించేవారు.

**మంగళవారం :** మంగళగ్రహం అంటే కుజగ్రహం కదా! ఈయనకు పగడపు రంగు ఇష్టం. ఈ రోజు పగడాలతో చేసిన దండలు, ఉంగరాలు ధరించేవారు. గ్రహాలను పూజించే పద్ధతిలో ఇదీ ఒక రకం అనేవారు.

**బుధవారం :** బుధుడు ఈ రోజుకి అధిపతి కనుక ఆయనకు ఇష్టమైన ఆకుపచ్చరంగులో ఉండే పచ్చట హారాలు, పతకాలు, కమ్మలు మొదలైనవి ధరించేవారు.

**గురువారం :** గురుడు అంటే బృహస్పతి. దేవతల గురువు. ఈయనకు పుష్యరాగం అంటే ఇష్టం. ఇది కనక పుష్యరాగంగా కూడా పిలువబడుతుంది. బంగారు రంగులో మెరుస్తూ ఉంటుంది. పుష్యరాగంతో చేసిన ఆభరణాలు ధరించేవారు.

శుక్రవారం : శుక్రుని రోజు. వజ్రంలాంటి తెలుపు రంగు ఈయనకు ఇష్టం. ముత్యం-వజ్రం రెండూ తెల్లగానే ఉంటాయి కదా అనుకుంటున్నారా? ముత్యం పూర్తిగా తెల్లటి తెలుపులో ఉండదు లేత రంగులో ఉంటుంది. నిజానికి మంచి ముత్యానికి రంగు మనం చెప్పలేము. వజ్రం మాత్రం ధగధగ మెరిసే తెలుపులో ఉంటుంది. వజ్రాల ఆభరణాలు ధరించేవారు.

ఇంక శనివారం : శనిదేవుని రోజు. నీలమణి ఇష్టం స్వామికి. నీలమణులతో తయారు చేసిన నగలు ధరించేవారు. నీలమణులు నలుపులో ఉన్నట్లు ఉంటాయి గాని పూర్తి నలుపు కాదు. సరిగ్గా చెప్పాలంటే నెమలి ఫించంలో ఉండే నీలపు రంగు రంగు, ఏ రంగులో ఉంటుందో ఆ రంగన్నమాట.

నిజానికి నేటి తరంలో మనం అంత విలువైన నగలు ప్రతీరోజు ధరించలేము. మరి మనకు గ్రహాల అనుగ్రహం వద్దా! మన బిజీ లైఫ్‌లో ఆభరణాలు మార్చి వాటిని జాగ్రత్త చేయటమూ కష్టమే. చాలామందికి అంత ఆర్థిక స్తోమతా ఉండదు. మరి గ్రహానుగ్రహం ఎలా?

మంచి మనసు, మంచి ఆలోచన, మంచి ప్రవర్తనతోపాటు ముఖం మీద ప్రసన్నంగా ఉండే ఓ చిరునవ్వు. ఇవి అందరి దేవతలకు చాలా ఇష్టం. పండుగల రోజులలో కొత్త బట్టలు కుట్టించుకుంటాం లేదా కొనుక్కుంటాం కదా! ఆ రోజు ఆదివారం అయిందనుకోండి చక్కగా కెంపురంగు బట్టలు తీసుకుని ధరిద్దాం, సోమవారం ముత్యాల రంగు, మంగళవారం పగడాల రంగు, బుధవారం ఆకుపచ్చరంగు, గురువారం బంగారు రంగు, శుక్రవారం తెల్లటి తెలుపు, శనివారం డార్క్ నీలం రంగు బట్టలు తీసుకుందాం! పెద్దవాళ్ళ చేతుల మీదుగా తీసుకుందాం! ధరించి మన ఇంట్లో ఉన్న మనకంటే పెద్దవాళ్ళందరికీ కాళ్ళకు నమస్కారం చేసి దీవెనలు తీసుకుందాం! "యద్భావం తత్ భవతి" – వాళ్ళ ఆశీర్వచనాలు, మన ఆలోచనలు తప్పక గ్రహానుగ్రహం కల్గిస్తాయి. మంచి జరుగుతుంది.

– సర్వేజనా సుఖినోభవంతు –

# 108 దేవాలయాలలో భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించిన సుబ్బారావు అకాడమీ ఆఫ్ ఇండియన్స్ ఆర్ట్స్ హైదరాబాద్



రచన, గాయనీ గాయకులు
శ్రీ కె. వెంకటేశ్వర్‌రావుగారు
శ్రీమతి హైమావతిగారు

2019, మార్చి 19, 20, 21 తేదీలలో డెంకన్ హాల్‌నందు (ఒరిస్సా) సాయిబాబా దేవాలయంలో 3 రోజులపాటు భక్తి సంగీత కార్యక్రమములు మరియు భజన కార్యక్రమములు నిర్వహించడము జరిగినది. సుబ్బారావ్ అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ సంస్థ ద్వారా మరియు శ్రీపాద వెంకట సుబ్బారావ్‌గారి నిర్వహణలో సాయిబాబా దేవాలయము వ్యవస్థాపకులయిన మిశ్రాజీగారు సుబ్బారావ్ గారిని సన్మానించడము జరిగినది. మిగతా టీమ్ సభ్యులందరిని ప్రశంసించడము జరిగినది. వరుసగా 2017, 2018, 2019 మూడు సంవత్సరములు వరుసగా ఈ భక్తి కార్యక్రమములు నిర్వహించడము జరిగినది.

నా పేరు కేతరాజు హైమావతిదేవి కవులూరి. నేను, మరి కొంతమంది సుబ్బారావ్స్ అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్ సంస్థ ద్వారా గురువుగారయినటువంటి శ్రీ పాద వెంకట సుబ్బారావుగారి ఆధ్వర్యములో వారి ఆశీస్సులతో 108 దేవాలయములలో భక్తి సంగీత కార్యక్రమములు చేయడము జరిగినది. అందులో భాగంగా 100వ ప్రోగ్రామ్ విజయవాడ పట్టణ సమీపములో ఉన్నటువంటి కంకిపాడు గ్రామమునందు శ్రీ మాటూరి శివరామక్రిష్ణగారు, అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం కంకిపాడు, కృష్ణా జిల్లా మరియు శ్రీ రాంబాబుగారి ఆధ్వర్యములో నడిపిస్తునటువంటి శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవస్థానమునందు 24-3-2018 & 25-3-2018 శ్రీరామనవమి సందర్భముగా భక్తి సంగీత కార్యక్రమము నిర్వహించడము జరిగినది. దేవస్థానము నందు మాటూరి శివరామక్రిష్ణగారు, రాంబాబుగారు మిగతా కమిటీ సభ్యులందరూ కూడ సుబ్బారావ్‌గారిని, మిగతా బృంద సభ్యులందరిని చాలా గొప్పగా సన్మానించడము, ప్రశంసించడము జరిగినది. వారికి మా అందరి సంస్థ (సుబ్బారావ్స్ అకాడమీ ఆఫ్ ఇండియన్ ఆర్ట్స్) తరపున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము. 150వ భక్తి సంగీత కార్యక్రమానికి శ్రీ కె. వెంకటేశ్వర్‌రావుగారు, వారి సతీమణి శ్రీమతి హైమావతిగారు అనేక రకాలుగా కృషి చేస్తున్నారు. వారిక మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా అభినందనలు తెలియజేస్తున్నాము.

# కురుక్షేత్రం-ధర్మక్షేత్రం - విశిష్టత

**'ధర్మక్షేత్రే, కురుక్షేత్రే సమవేతా యుయుత్సవా ।**
**మామకాః పాండశ్చైవ కిమ కుర్వత సంజయ ॥**



పై శ్లోకం వలన మహాభారత యుద్ధానికి ముందే కురుక్షేత్రం ధర్మక్షేత్రమని తెలుస్తోంది. ధర్మాత్ముడు, తపోబలం, త్యాగబుద్ధి గల కురురాజు (కౌరవుల-పాండవుల పూర్వీకుడు) తన ధార్మికత సద్గుణాలతో ఈ భూమిని ధర్మక్షేత్రంగా మార్చారు. ఆయన పేరు మీదే దీని పేరు కురుక్షేత్రం అయింది. 'నేను కురుక్షేత్రం వెళ్తాను. అక్కడ నివసిస్తాను' అని మనసులో అనుకున్నా పాపాలన్నీ తుడిచిపెట్టుకుని పోతాయంటారు. ఈ ప్రదేశం అంబాలా నుంచి దక్షిణంగాను, ఢిల్లీ ఉంచి ఉత్తరంగాను సరస్వతీ, వృషద్వతీ నదులకు మధ్య నెలకొని ఉన్నది. దీనినే 'సమంత పంచకం' అని కూడా అంటారు. భగవద్గీత భగవానుని ద్వారా చెప్పబడిన ప్రదేశం. వేదవ్యాస మహర్షి మహాభారతాన్ని రచించిన ప్రదేశం ఇదే. ఇక్కడ ఈ ప్రదేశంలో భోజనం మానేసి చనిపోయినవారు, యుద్ధంలో చనిపోయినవారు స్వర్గంలో నివాసం ఉంటారని' ఇంద్రుడు కురురాజు దీక్షకు మెచ్చి వరమిచ్చాడు.

కురుక్షేత్ర భూమి మొత్తం 48 కోసుల్లో వ్యాపించి ఉంది. ఇక్కడే మహాభారత యుద్ధం జరిగింది. పద్దెనిమిది అక్షౌహిణుల సైన్యం, 18 రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో రక్తపుటేరులు పారాయి. పాండవుల వైపు 7 అక్షౌహిణుల సైన్యం. దుర్యోధనుని వైపు 11 అక్షౌహిణుల సైన్యం. పాండవుల సేనాపతి దుష్టద్యుమ్నుడు. కౌరవుల సేనాపతి భీష్మ పితామహుడు అక్షౌహిణిలో 21,870 ఏనుగులు, 21,870 రథాలు, 1,09,350 కాల్బలం, 65,000 అశ్వసైన్యం, దాదాపు రెండు లక్షల మంది సైనికులున్నమాట. ఇంకా 18 అక్షౌహిణులంటే ఎంత మందో చూడండి! అంత పెద్ద క్షేత్రం కావాలి కదా! కొంతకాలం ఇరువైపుల గూఢచారులు యుద్ధక్షేత్రం కోసం వెతికారు. అన్ని విధాల కురుక్షేత్రం బాగున్నదని చెప్పారు. సంవత్సరం పొడవునా సరస్వతి నది జలధారులు అందుబాటులో ఉంటాయి.


అంతే ఇంకో కథ జనసామాన్యంలో ప్రాచుర్యం పొందింది. ఒక రైతు తన పొలానికి నీరు పెడుతూ కన్పించారు. గూఢచారులకు ఒక్కసారిగా అడ్డుకట్ట తెగిపోయింది. ఎంత ప్రయత్నంచినా వీలు కాలేదు. ఆ రైతు దగ్గరలో ఆడుకుంటున్న తన పిల్లవాడిని చంపి అడ్డుకట్ట కట్టాడు. రైతుని గూఢచారులు అడిగితే నేను పిల్లవాడిని చంపి మంచిపనే చేశాను. వాడు తిన్నగా స్వర్గానికి వెళ్ళిపోయాడు. అని చెప్పాడుట. అది విని ఈ భూమే యుద్ధానికి తగినదని గూఢచారులు నిర్ణయించి రాజుకు చెప్పారట.

దీనినే మహాభారత కాలానికి ముందు బ్రహ్మవేది, రామహృద్, సమంత పంచకం అనే పేర్లతో పిలిచేవారట. కురుక్షేత్రం ఉత్తర భారతదేశంలో సభ్యతకు, సంస్కృతీ వైభవాలకు, ధర్మానికి మిక్కిలి ప్రసిద్ధి కాంచింది. కురుక్షేత్రం 'సూర్యగ్రహణ తీర్థ విధి"కి ప్రపంచం నలుమూలల నుంచి వస్తారు. కురుక్షేత్రానికి, సూర్యగ్రహణాం ప్రాచీనమైన సంబంధం ఉందని ధర్మగ్రంథాలలో చెప్పబడింది. పద్మపురాణం, బ్రహ్మా పురాణాలలో సూర్యగ్రహణ సమయంలో కురుక్షేత్రం వెళ్ళమని ఉన్నది. శ్రీ రాముడు సీతా, తన సోదరుల సూర్యగ్రహణ సమయంలో కురుక్షేత్రంలో ఉన్నారని చెప్పారు.

**ఒంటికి అందం వస్త్రాలు, మనిషికి అందం మంచి ప్రవర్తన**

త్రేతా, ద్వాపర యుగాల సంధి కాలంలో భార్గవరాముడుగా అవతరించిన విష్ణుమూర్తి (పరశురాముడు) క్రోధావేశంలో 21 మార్లు క్షత్రియ రాజులందరిని సంహరించాడని చెప్తారు. క్షత్రియ కులం నాశనమై వారి రక్తంగా సమంతా పంచంలో ఐదు చెరువులుగా ఏర్పడిందట. క్రోధం తగ్గాక పరశురాముడు ఆ రక్త జలాలతోనే తన పితరులకు తర్పణ కావించాడుట. రామాయణం, మహాభారతం, పద్మ, స్కంధ, నారద పురాణాలలోను ఋషులెందరో ఇక్కడి తీర్థాల గురించి చెప్పారు. 1. గురు తీర్థం, 2. సంత్ తీర్థం, 3. మానస తీర్థం, 4. మాతృ పితృ తీర్థం, 5. అర్థాంగినీ తీర్థం, 6. కాయిక తీర్థం, 7. భగవత్ తీర్థం మొదలైనవి. ఇంతే కాకుండా 8 సన్నిహిత తీర్థం, 9 బ్రహ్మ సరోవరం, 10. పృధుద్క తీర్థం, 11. రామ హృద తీర్థం, 12. లోకోద్ధార తీర్థం, 13. జమదగ్ని తీర్థం, 14. పరాశర తీర్థం, 15. ముకటేశ్వర తీర్థం, 16. గౌతమఋషి తీర్థం, 17. వేదవతీ తీర్థం, 18. శంఖునీదేవి తీర్థం, 19. సోమ తీర్థం, 20. అతిథి తీర్థం, 21. యయాతి తీర్థం, 22. ధ్రువకుండ్ తీర్థం, 23. పుండరీక తీర్థం, 24. ఖగేశ్వర తీర్థం, 25. అన్యజన్మ తీర్థం, 26. వృద్ధకేదార తీర్థం, 27. సరకతీర్థం, 28. శ్రీకుంజ తీర్థం, 29. మానుష తీర్థం, 30. దశాశ్వమేథ తీర్థం, 31. సూర్యకుండం, 32. కపిలముని తీర్థం, 33. ఫల్గు తీర్థం, 34. శ్రీ లక్ష్మీనారాయణ మందిరం 35. బాబా కాలీకమలీవాలా క్షేత్రం, 36. గౌడియ మఠం, 37. బాబా శ్రవణ్‌నాథ్ కీ హవేలీ, 38. గోరక్షనాథ్ మందిరం, 39. జయరామ్ విద్యాపీఠ్, 40. చంద్రకూపం, 41. గీతా భవనం, 42. బిర్లా మందిరం, 43. స్థానేశ్వర్ మహదేవ్ మందిరం, 44. కాలేశ్వర్ మహాదేవ్ మందిరం, 45. భద్రకాళీ మందిరం, 47. నాభికమల మందిరం, 48. బాణ గంగ, 49. కర్ణ కా ఖేడా 50. అపగా తీర్థం, 51. జ్యోతిసర తీర్థం, 52. భూరిసర్/భౌర్, 53. పిహోవా, 54. కామ్యతీర్థం, 55. కుబేర తీర్థం, 56. దధీచి తీర్థం, 57. ప్రాచీన సరస్వతీ మహాత్మ్యం, 58. అమీన్ లేక చక్ర వ్యూహం, 59. మార్కండేయ తీర్థం, 60. రత్నయక్ష తీర్థం, 61. శేఖ్ చే హలీ కా మకబరా, 62. పిండారా, 63. సఫీదో, 64. సర్వదమన్, 65. కైథల్ (శుక్రతీర్థం), 66. పారాశర లేక ద్వైపాయన హృదయ తీర్థం, 67. వరాహ తీర్థం, 68. దుఃఖ భంజన మహాదేవ మందిరం, 69. కృష్ణ దామం, 70. గీతాధామం, 71. గీతా కుంజం, 72. సిఖ్ఖు గురుద్వారాలు, 73. శ్రీకృష్ణ మ్యూజియం, 74. కురుక్షేత్ర పనోరమః విజ్ఞాన కేంద్రం, 75. కురుక్షేత్ర విశ్వవిద్యాలయం, 76. ఆయుర్వేదిక్ మహా విద్యాలయం, 77. ఇక్కడి అరణ్యాలు (గ్రామాలనే అరణ్యాలంటారు. ఎందుకంటే పూర్వం ఇక్కడ అరణ్యాలుంటే ఇవి గ్రామాలున్నాయి). నదులు 78 పవిత్రకూపం, 79. యక్షరక్షక ఇలా చూడవలసినవి తెలుసుకోవాల్సినవి ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి. ఇక్కడే శ్రీకృష్ణునికి ముండన సంస్కారం, దధీచి మహర్షి అస్థిదానం, ధర్మరాజు పిండప్రదానం జరిగాయంటారు. ఇక్కడే కల్పనాచావ్లా స్మారక నక్షత్రశాల చాలా బాగుంటుంది. అన్ని చూడవలసిన ప్రదేశాలే. జీవితంలో ప్రతి ఒక్కరు ఒక్కసారైనా వెళ్ళవలసిన ప్రదేశం ఆ కురుక్షేత్రం!

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



**అట్లాంటా శివవిష్ణు దేవాలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్య పూజా విధానాలతో పూజలు చేసి శ్రీ స్వామివారి దయకు పాత్రులు, మా పత్రిక నిత్య ప్రోత్సాహకులు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భట్టార్‌గారు**

# ఆగండి! ఒక్క క్షణం! ఆలోచించండి!! మన పరుగు ఎవరి కోసం? మన పిల్లల కోసమా? తల్లిదండ్రులూ! ఆలోచించండి!

"ధనం కాదు, కీర్తి ప్రతిష్ఠలు కాదు, విద్వత్తు (పాండిత్యం) అసలే కాదు, సౌశీల్యమొక్కటే కష్టాలనే దుర్భేద్యమైన అడ్డుగోడలను చీల్చుకొని పోగలిగేది. దీనిని జ్ఞప్తిలో ఉంచుకోండి. పొరపాట్లను సరిదిద్దుకోకుండా, వాటి గురించి చింతించటం పతనానికి దారితీస్తుంది" అన్నారు వివేకానంద.

మంచి అలవాట్ల ద్వారా, అభ్యాసము ద్వారా మాత్రమే సౌశీల్యం వస్తుంది. మంచి అలవాట్లను నేర్పించే గురుతల బాధ్యత తల్లిదండ్రులది. తర్వాత గురువులది. తల్లిదండ్రులు తమ పిల్లలకు వారసత్వంగా 'నిజాయితీ'ని ఇవ్వాలి. అత్యంత మేధావులైన పిల్లలు తమని గమనిస్తున్నారనే విషయం అనుక్షణం గుర్తుంచుకోవాలి.

ఎవరో అన్నట్లు "అన్ని పనులకు ఏవో ట్రైనింగులు, కోర్సులు ఉన్నాయి. పిల్లల పెంపకంలో తగినంత జ్ఞానం ఇచ్చే కోర్సులు లేవు" అని. నిజమే! గొప్ప జాతి భవితకు వారసులైన బాలల పెంపకంలో మెలుకువలు, వారి చిన్న మనసులలో మంచి భావనలు జాగృతపరిచే ప్రణాళికలు తల్లిదండ్రులకు తెలియటం లేదు.

అవును! 100కి 100% నిజమైన నిజం ఇది! భవిష్యత్తుకు అభివృద్ధికి గొప్ప గొడ్డలిపెట్టు. 17 సం॥ కుర్రాడు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడంటే, 18 సం॥ కుర్రాడు పరీక్ష తప్పానని బాధతో ఆత్మహత్య చేసుకున్నాడంటే, 16 సం॥ కుర్రాడు ప్రేమ ఫెయిల్ అయిందని డిప్రెషన్‌లోకి వెళ్ళాడంటే కారణం ఏమిటి? అంత పిరికివాడుగా, నిర్బలుడుగా, చెడ్డ అలవాట్లకు బానిస అయ్యాడంటే కారణం ఏమిటి?

పూర్వకాలం ఇలాంటి సమస్యలు లేవీ? అంతర్జాలంలో పరిచయం అయిన ఊరు పేరు తెలియని వాళ్ళని అమ్మాయిలు ప్రేమించలేదే? అమ్మ నాన్నలకు కష్టం గలిగే పని, బాధ కల్గించే పని అమ్మాయిలు చేయలేదే? తనను తాను మర్చిపోయేంతగా మారిపోలేదే? ఆత్మహత్యలు.

ఈ ప్రశ్నలన్నింటికి ఒకటే సమాధానం "ఇల్లు" ఇల్లు పిల్లలకు ఓ పాఠశాలకావాలి. అమ్మానాన్న వాళ్ళకి మంచి-చెడులు నేర్పించాలి గురువుల్లా. వంట ఇల్లే ఓ ఆరోగ్య కేంద్రం కావాలి. అమ్మా నాన్న ఇతర కుటుంబ సభ్యులు స్నేహితులు కావాలి. మనసులో మాట చెప్పుకునేంత దగ్గరతనం ఉండాలి. జీవితంలో అపజయాన్ని అంగీకరించటం నేర్పించాలి. ఓర్పు నేర్పు తెలియజేయాలి. పరుగుల కాలంలో మనం పరుగెత్తాలి. మాకు టైమ్ ఉండదు. అనుకుంటున్నారా? ఈ పరుగులు సంపాదన ఎవరి కోసం? పిల్లల భవిష్యత్తు కోసమేగా? వారే లేనప్పుడు మనకెందుకు ఇవన్నీ? డబ్బు సంపాద తప్పదు కాని అంతకంటే ముందుగా పిల్లల కోసం సమయం ఇవ్వాలి కదా! అది మన బాధ్యత తల్లిదండ్రులుగా!

వారంలో ఒక్కరోజైనా వీలు కల్పించుకోవాలి. సమాజంలోని వాళ్ళకో, ఆఫీసులో వాళ్ళకో మీ ప్రవర్తన పూర్తిగా తెలియకపోవచ్చు. కాని మీ ప్రతీ పనిని. మాటను తూ.చా. తప్పకుండా చూచే పాటించే పిల్లలున్నారని గమనించుకోండి, గుర్తుంచుకోండి. చిన్నప్పుడు పిల్లలకు మీరే హీరో.

సిటీ బస్‌లో పెద్దవాళ్ళకు, ముసలివాళ్ళకు, ఆడవాళ్ళకు సీట్ ఇవ్వాలనే ఆలోచనను పిల్లల్లో కల్పించాలి. ఒక బస్‌లో ఒక సీట్లో ఒక స్త్రీ ఇద్దరు చిన్నపిల్లలతో కూర్చుని ఉంది. ఒక ముసలి ఆయన బస్ ఎక్కాడు. 'ఆమె వెంటనే పిల్లల్ని సరిగ్గా కూచోండి, తెలివి లేదు. అంటూ సీట్‌లో కూర్చోబెట్టింది" ఆయన వచ్చి "అమ్మా! కొంచెం జరుగుతారా? కూర్చుంటాను" అని అడిగాడు. "మేమూ పిల్లలకి టిక్కెట్ తీసుకున్నాం" అంటూ పెద్దపిల్లాడిని కొట్టి కూర్చోబెట్టింది. ఇంకెవరో సీట్ ఇచ్చారు పెద్దాయన కూర్చున్నాడు. ఇక్కడ ఈ చిన్న సంఘటన చూడండి. తల్లి పిల్లలకు ప్రక్కవారికి సాయం చేయాలి. పెద్దవాళ్ళకు గౌరవం ఇవ్వాలి అనే విషయాన్ని నేర్పించాల్సి ఉంది. కాని ఆమె అలా చేయలేదు. ఆ పిల్లలు పెద్దయ్యాక అమ్మ నాన్నకి

వాళ్ళ ఇంట్లో చోటిస్తారా? ఏమీ! వృద్ధాశ్రమాలు ఎందుకు ఎక్కువవుతున్నాయి. అన్ని సందర్భాలలో ఇది వర్తిస్తుందని నేను చెప్పను ఇంట్లోనే ఉంది "ఆ వేస్ట్ ఫెల్లో వస్తే నేను లేనని చెప్పు" అనే వాళ్ళు ఎంతమంది లేరు. పిల్లలకు అబద్ధాలు మనమే నేర్పిస్తున్నాం. అమర్యాద మనమే నేర్పిస్తున్నాం తర్వాత పిల్లవాడు వచ్చిన ఆయనకు అబద్ధం చెప్పి పంపిస్తాడు. మనం మెచ్చుకోడు. ఇవన్నీ ఆ చిన్న బుర్రలో ఫీడ్ అయ్యాయనే విషయం మర్చిపోతాం! తల్లిదండ్రుల్లారా! తస్మాత్ జాగ్రత్త!

"ఆ పక్కింటి ఆయ వాళ్ళ అబ్బాయికి బైక్ కొన్నాడు చూడండి. మన వాడసలు ఏదీ అడగడు. పిచ్చి వెధవ నోట్లో నాలుక లేదు" అంటూ చెప్పే తల్లి కొడుక్కు ఎలా అడగాలో నేర్పిస్తోందట మాట! "కొంచెం మోడ్రన్ ఉండటం నేర్చుకో! నల్లురితో మాట్లాడటం రాదు నీకు. ఎవరి పోలిక వచ్చిందే" అంటే తల్లి, ఆ పాప మనసు ఎంత బాధ పడుతుంది. పద్ధతిగా ఉండటం చేతకాని తనమా? పూర్వకాలం నాన్నమ్మలు తాతయ్యలు కుటుంబ పెద్దలుగా వ్యవహరిస్తూ మంచి చెడు నేర్పించేవాళ్ళు. కథల రూపంలో సంస్కారాలు నేర్పేవాళ్ళు ఆటలతో ధైర్యాన్ని, పోటీని, ఆరోగ్యాన్ని, స్నేహాన్ని కాపాడుకోవటం సహజంగా వచ్చేది. భయం, క్రమశిక్షణ ఉండేది. ఛారిటీ స్టార్ట్స్ ఫ్రమ్ హోమ్" అన్నట్లు డిసిప్లయిన్ స్టార్ట్స్ ఫ్రమ్ హోమ్" కావాలి. పాత రోజులు రావాలి. పెద్దలు ఆలోచించాలి.

చిన్నపిల్లలకు స్మార్ట్ ఫోన్లు, లాప్ టాప్‌లు, లాంటివి కొని ఇవ్వకండి. అత్యవసరమైతే సెల్ ఫోన్ కొనివ్వండి. దానిలో ఇంటర్‌నెట్ ఉండాల్సిన అవసరం లేదు కదా! ఇంట్లో అందరి కోసం ఓ కంప్యూటర్ చాలు! విజ్ఞానంతో ప్రగతి సాధించాలి గాని అధోగతి కాదు కదా! 4 నెలలలో మన హైదరాబాద్ 77 మిస్సింగ్ కేసులు వచ్చాయిట. వీళ్ళల్లో చాలామంది యువతులేనట. అదీ 90 శాతం ప్రేమ వ్యవహారాలే కావచ్చునని పోలీసులు చెప్తున్నారు. మళ్ళీ ఈ ప్రేమ వ్యవహారాలలో సెల్‌ఫోన్లు, ఫేసు బుక్కు, వాట్స్ అప్ లాంటివి ప్రముఖంగా చెప్పుకోవాలి. సెల్ఫీలు తీసుకుంటూ ప్రమాదవశాత్తు చనిపోయిన వాళ్ళను మనం చూశాము. ఫేస్‌బుక్ వాల్ పేపర్ మీద స్టేటస్ చదివి గోవా దాకి వెళ్ళి అమ్మాయి జీవితాన్ని పాడు చేసిన ఘనులెంతమందో? ఇలాంటి వార్తలూ వింటున్నాం. ప్రేమించకపోతే యాసిడ్ పోసే పిల్లలు ఎక్కడి నుంచి రాలేదు. మన ఇళ్ళల్లోంచే. మన పిల్లల్లాంటివాళ్ళే!

ఒక్కసారి తల్లిదండ్రులు, పిల్లలూ ఆలోచించండి. మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించండి. నిజమైన స్వేచ్ఛ నియమాలకు కట్టుబడి బ్రతకటంలోనే ఉంటుంది. స్వేచ్ఛ అంటే విశృంఖత్వం కాదు. స్వేచ్ఛ అంటే ఆలోచన లేకుండా ఎదురు తిరగటం కాదు. స్వేచ్ఛ అంటే అర్థరాత్రుళ్ళు పబ్బులలో తిరగటం, తాగి తందనాలు ఆడటం కాదు!

స్వేచ్ఛ అంటే నిజాయితీగా బ్రతకటం, స్వేచ్ఛ అంటే అనుకున్నది అనుకున్నట్లు చేయగలగటం, ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా నిలబడటం. స్వేచ్ఛ అంటే సాటివారిని ఆదుకోవడం. ధైర్యం అంటే అందరికి మార్గదర్శకంగా ఉండటం.

అంతా నాకే తెలుసు అనుకోవటం జ్ఞానం అన్పించుకోదు. తెలుసుకోవాల్సింది ఇంకా చాలా ఉంది అనుకోవటం జ్ఞానానికి మెట్టు అవుతుంది. అహంకారం, ఆర్భాటం ఎప్పుడు పతనానికి దారితీస్తాయి. ఎదగటంలో, ఒదగటంలో పోటీ ఉండాలి. అది ఆరోగ్యవంతమైన పోటీ!

దయచేసి తల్లిదండ్రులూ! ఆలోచించండి. పొరపాట్లు మానవ సహజం. సరిదిద్దుకోవటంలోనే మన విజ్ఞత వివేకం ఉన్నాయి. మొక్కై వంగనిది మానై వంగదు కదా! మంచి సమాజ స్థాపనలో మనం చేయి కలుపుదాం! మన పిల్లల భవితకు అవసరమైతే ఇంకొన్ని త్యాగాలు చేద్దాం! ఇప్పటికే చాలా చేసి ఉంటా! ఇంకా కొన్ని, పిల్లల భవిష్యత్తు కోసం! వారు మన ఊపిరి! ఇంట్లో ఆప్యాయత, అనురాగాలు ఉంటే పిల్లలు చాలా చక్కగా ఎదుగుతారు. ఒకవేళ మనం దుఃఖంతో ఉంటే. అది మనం తెచ్చుకున్నదే అయి ఉంటుంది. మనం తల్చుకుంటే సుఖంగా మార్చుకోగలం! మనల్ని మనం ఒకసారి ఆత్మావలోకనం చేసుకుందాం!

**– ఎ.ఎస్. వైజయంతిదేవి**

హైదరాబాద్

# శివావిష్ణుభక్తులు, దానశీలి, సహృదయులు, కార్యదీక్షాపరులు, క్రమశిక్షణలో వారికి వారే సాటి అనిపించుకుంటూ సామాజిక సేవ యధోచితంగా చేస్తున్న శ్రీ గాలి భరత్‌గారు, ఆర్లాండో, యు.ఎస్.ఏ.



తిరుపతిలో పుట్టి అమెరికాలో తన మేధాసంపత్తి, క్రమశిక్షణ, నిబద్ధతతో రాణించిన గాలి భరత్‌గారి గురించి తెలుసుకున్నప్పుడు 25వ పద్యము గుర్తుకు వచ్చింది.

**పుట్టారి లక్షలు గోట్లను**
**గిట్టిరి గదయూరు, పేరు కీర్తియు లేకన్**
**గట్టిదగు కీర్తి పొందిరి**
**పుట్టక సాఫల్యము పొంది పుడమిన కొందరు!**

అంటే భూమి మీద లక్షలు, కోట్ల మంది పుట్టినా, చాలామంది ఊరు, పేరు, కీర్తి లేకనే జీవితాలు చాలిస్తున్నారు. కాని కొందరు తమ జీవితములో పుట్టికకు సార్థకత పొంది కీర్తి పొందుతున్నారు. అని భావం. అలాంటి సార్థకత పొందిన, కీర్తి పొందిన వారిలో గాలి భరత్‌గారు ఉంటారు. ఆదర్శవంతమైన తల్లిదండ్రులు వీరి అదృష్టం. ఇంజనీరింగ్ చదివి ఉద్యోగరీత్యా అమెరికా వెళ్ళారు. అక్కడ ఇండియానా పోలిస్‌లో కొంతకాలం ఉన్నారు. శ్రీ రాజు చింతలకు మంచి స్నేహితుడు. తెలివి, ప్రతిభ, ఓర్పు, క్రమశిక్షణ ఉన్న మంచి వ్యక్తి కనుకనే వీరిని ఇండియానా ఇండియా బిజినెస్ కౌన్సిల్‌కు కోశాధికారిగా ఎంపిక చేశారు. ఉద్యోగ జీవితంతో అమెరికాలో కాలిడి ఇటు ఇండియా, అటు అమెరికాలోను సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అధిపతి అయ్యారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు విశ్రాంతి లేకుండా శ్రమిస్తారు. శ్రీ భరత్ ప్రకృతి ప్రేమికుడు అనటానికి ఆయన ఇల్లే నిదర్శనం. 10 ఎకరాల భూమిలో విశాలమైన తోటలో కట్టుకున్న రాజుగిరి కోటలాంటి ఇల్లు. మంచి వ్యక్తి, సహృదయుడు, మితభాషి, స్నేహశీలి, దైవభక్తి పరాయణుడు ప్రతి శని, సోమవారం శివాభిషేకం చేస్తారు. తన ఇంటి ఆవరణలో శ్రీ శివావిష్ణు ఆలయం నిర్మించాలని ఆయ సంకల్పం. భార్య, ఇద్దరు సంతానం, కొడుకు, కూతురు ఇద్దరూ చదువుకుంటున్నారు. ఆమె సహధర్మచారిణి. అతిథులను ఆదరించే స్వభావం గల సౌశీల్యవతి. కుటుంబాన్ని, ఇంటిని ఎక్కువ ప్రేమిస్తారు. ఎటు వెళ్లినా అందరూ కలిసే వెళ్తారు. అంతేగాదు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలంటే చాలా గౌరవం గలవారు. ఇంట్లోనే సాంప్రదాయ వంటలు చేస్తారు. పూజలు, భక్తిగల వారు. ఇంత ఉన్నా సాదాసీదాగా నిరాడంబరంగా ఉండటం వీరి ప్రత్యేకత. మా పత్రిక అమెరికాలో భారతీయులు ప్రధాన సంపాదకులు శ్రీ శ్రీపాద వేంకటసుబ్బారావు వీరి ఇంటికి వెళ్ళి ఆతిథ్యం స్వీకరించి చాలా ఆనందించారు. మా అమెరికాలో భారతీయులు పత్రిక ద్వారా వారి కుటుంబ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాము.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు

# సనాతన ధర్మం - గురుశిష్య సంబంధం!

## గురుపూర్ణిమ సందర్భంగా



విశ్వగురు శ్రీ ఆదిశంకరాచార్యులవారు

సనాతన ధర్మ అనేక వేల సంవత్సరాల నాటిది. వేదాలు "ఇప్పటివి" అని నిర్ధారించటము ఎవరికీ సాధ్యం కాదు. ఎందరో మహర్షులు యుగయుగాలుగా మానవ వికాసం కోసం నిరంతర అధ్యయనం, తపస్సు ద్వారా చేసిన బోధనలవల్ల ఈ సనాతన ధర్మం రూపుదిద్దుకొంది. ముఖ్యంగా గురుశిష్యుల సంబంధం గూర్చి మనం ఈ రోజు సనాతన ధర్మం ఆధారంగా చెప్పుకుందాం!


గురువుని పూర్తిగా నమ్మి ఆశ్రయించాలి. ఉదాహరణకు "నాకు ఏం చేయాలో తెలియడం లేదు. ఏది నా కర్తవ్యమో, ఏది ధర్మమో, ఏది కాదో తెలియక అనుమానంలో పడిపోయాను. అందుకే నిన్నే నమ్ముకున్నాను! నిన్నే ఆశ్రయిస్తున్నాను! నేను నీ శిష్యుణ్ణి! ఇక నీ ఇష్టం" – అంటూ అర్జునుడు శ్రీకృష్ణ పరమాత్మను గురువుగా భావించి, అంటే తన డోలాయమాన స్థితి నుంచే తప్పించగల సమర్థునిగా భావించి అడిగాడు. అప్పుడే శ్రీకృష్ణుడు "భగవద్గీత"ను బోధించారు. కర్తవ్యోన్ముఖుణ్ని చేసి మహాభారత యుద్ధం ద్వారా దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అర్జునునిచేత తానే సర్వమై చేయించారు. అంటే గురువుని నమ్మి తనని తాను సమర్పించుకున్న శిష్యునికే గురువు సర్వం బోధిస్తారన్నమాట!

గురుశిష్యుల మార్గం గురించి ఒక శ్లోకాన్ని గమనిద్దాం! దీని వలన మనకు ఇంకా సులువుగా అర్థం కాగలదు. ఓమ్ సహనావవతు । సహనేభునక్తు । సహవీర్యం కరవావహై తేజస్వి నా వధీత మస్తు । మా విద్విషావహై ॥ ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥" ఈ సూక్తి తైత్తిరీయ అరణ్యకం లోనిది. దీనిలో గురుశిష్యులిద్దరు కలిసి భగవంతుణ్ని ప్రార్థించటం గురించి చెప్పబడింది. ఇద్దరూ ఇలా ప్రార్థిస్తారు.

"గురుశిష్యులమైన మమ్మల్ని పాలించి పోషించి రక్షించెదవు గాక! మేము పొందిన జ్ఞానం భూమండలంపై నలుదిక్కులా ప్రకాశమానం అగుగాక! మాలో పరస్పర ద్వేషాలు లేకుండు గాక!"

చూశారా! ఇది కేవలం భగవంతుణ్ని తమ క్షేమం గురించి ప్రార్థించటం కాదు. పరమాత్మ నిమిత్తం చేసే ప్రార్థనా కాదు! ఇద్దరి మధ్య (గురుశిష్యుల మధ్య) ఉండవలసిన ప్రేమ, గౌరవం, నమ్మకం, సమాజ శ్రేయస్సు కూడా ఉంది. ఇద్దరూ కలిసి జ్ఞానం సంపాదించాలని, ఆ జ్ఞానం విశ్వమంతా పంచాలని కూడా ప్రార్థిస్తున్నారు. విశ్వశ్రేయస్సు కోసం కూడా నిక్షిప్తమై ఉన్న ప్రార్థన అన్న మాట ఇది. పూర్వకాలం గురువులు ఉచితంగా వారి జ్ఞానాన్ని పంచేవారు. ఎక్కువ మంది మహర్షులే గురువులుగా ఉండేవారు. విశ్వశాంతి యజ్ఞాలు కూడా చేసేవారు. ఎలాంటి స్వార్థచింతన లేకుండా ప్రేమగా తమతో శిష్యులను ఉంచుకుని నియమబద్ధ జీవితము, క్రమశిక్షణలతో తమ సంతానంగా భావిస్తూ బోధించేవారు. ఎంత గొప్ప సాంప్రదాయం కదా!

శ్రీ గురుభ్యో నమః – శివాయ గురవే నమః – కృష్ణం వందే జగద్గురుమ్







# BALAJI EDUCATIONAL SERVICE TRUST
# B.E.S.T.

**Non Profitable Voluntary Educational & Health Service Trust**

(Hyderabad. Regd. No................)

125/C, SR Nagar, Hyderabad - 500038. **Cell : 8106333895**

E-mail : svsubbarao2@gmail.com Website : www.bharatamerica.org

మానవజన్మ సాఫల్యం మానవసేవలోనే. మనిషై పుట్టాక కొంతమందికి అయినా మనం సాయం చేయగలిగితే బాగుంటుంది. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలల తన వంతు సాయం తన బాధ్యత అనుకుని, "ఆర్థికంగా చదివే స్తోమత లేక చదువుకి దూరమవుతున్న ఆరోగ్యాన్ని రక్షించుకునేందుకు ఆర్థిక స్తోమతలేక బాధపడుతున్న చిన్నారులను అక్కున చేర్చుకుని ఆదరించే ఉద్దేశ్యంతో ఏర్పడింది "బాలాజీ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్'. అమెరికాలో భారతీయులు అనే ఇంటర్నేషనల్ పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ శ్రీపాద వెంకట సుబ్బారావుగారు 21-06-2019న మాతాపితరుల సేవా సదనం, ఇబ్రాహీంపట్నంలో శ్రీ కొల్లా భాస్కరరావుగారి సువర్ణ హస్తాల ద్వారా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో సుశీలరెడ్డి (బాలవికాస్ అనాధాశ్రమం, కాచవాని సింగారం, (ఘట్‌కేసర్ మండలం) పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీ భాస్కరరావుగారు, శ్రీమతి సుశీలారెడ్డిగారు దాదాపు 30 సం॥ల పైబడి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి ప్రేరణ కల్గిస్తున్నారు. వృద్ధాశ్రమాల నిర్వహణ, సేవతో ఎంతోమందికి స్ఫూర్తిదాతగా శ్రీ భాస్కరరావు ఎంతోమందికి సుపరిచితులు. తల్లిదండ్రులులేని అనాథ పిల్లలను దగ్గరకు తీసి వారిని తన సొంత బిడ్డలుగా చూసే సుశీలారెడ్డిగారు ఎంతోమందికి సుపరిచితులు. వీరిద్దరి అభినందనలతో **BEST** బాలాజీ ఎడ్యుకేషనల్ సర్వీసు ట్రస్ట్ ఎన్నో మంచి సేవా కార్యక్రమాలతో దినదిన ప్రవర్థమానమవుతుందని రచయిత్రి (అమెరికాలో భారతీయులు) శ్రీమతి వైజయంతీదేవి శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవస్థాపకులు సుబ్బారావుగారు మాట్లాడుతూ అందరి సహకారంతో తప్పకుండా ముందుకు సాగి అభివృద్ధి చెందుతుందని, దాతలు సహృదయంతో విరాళాలతో చేయూతనివ్వాలని అన్నారు. చుక్క చుక్క నీటిబొట్టు ఏరులై, వరదలై, జీవనదులై ప్రవహిస్తున్నాయి. చిన్న చిన్న సాయాలై అఖండ విజయాలవుతాయి. మనిషై పుట్టాక కారాదు మట్టిబొమ్మ, కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు. మీ అందరి ప్రోత్సాహం మా సంస్థ కెంతో అవసరం అని అన్నారు. పలువురు ఈ మంచి ప్రయత్నాన్ని అభినందించారు.

*With best blessings from :*



**Sri Kolla Bhaskar Rao Garu**
Matha Pitharula Seva Sadanam,
Ibrahimpatnam, Hyderabad.



**Smt. B. Suseela Reddy Garu**
Founder President
Bala Sadan, Kasivani Singaram
Near Uppal, Hyderabad.

# మాతా పితరుల సేవాసదనం

(ఉచిత వృద్ధాశ్రమము) నిరాధారులు, నిరాశ్రయులైన వయోవృద్ధులకు

**నిర్వహణ - బండారు సరోజినీదేవి మెమోరియల్ ఫౌండేషన్**

రిజిష్టర్ నెం. 2073/1994

వినోభానగర్, ఇబ్రాహీంపట్నం, రంగారెడ్డి జిల్లా – 501 506. తెలంగాణ

**ఫోన్ : 98498 97837, 093463 44961**

E-mail : mpssibpm@gmail.com bsdmfibph@gmail.com. Web : www.mpssoldagehome.org


## తల్లిదండ్రులను దైవంగా భావించడం మన భారతీయ సంస్కృతి




శ్రీ కొల్లా భాస్కరరావుగారు

**నేడు సంపాదనే ధ్యేయంగా తన సంసారమే లోకమై,**
**వృద్ధులైన తల్లిదండ్రులను వీధిపాలు చేస్తోంది నేటి సమాజం,**
**ప్రేమ, ఆప్యాయత, జాలి, కరుణ బదులు**
**స్వార్థం, వంచన, పగ, ప్రతీకారం మనిషి జీవితాన్ని కబళిస్తున్నాయి.**

పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పించిన తల్లిదండ్రుల పోషణ భారంగా భావిస్తున్నారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను వదులుకోవడానికి కూడ వెనకాడటం లేదంటే ఇది ఎంతటి దురదృష్టకరమో అర్థమవుతుంది. ఈ విధంగా నిరాదరణకు గురై నిరాశ్రయులైన వృద్ధుల కొరకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, దయార్ద్రాహృదయులు కీ॥శే॥ శ్రీ బండారు చినరంగారెడ్డిగారి ధర్మపత్ని కీ॥శే॥ శ్రీమతి సరోజినీ దేవిగారి పేరిట వెలసిన ఆదరణాలయమే ఈ “మాతాపితరుల సేవా సదనం”, భూదాన బోర్డువారిచ్చిన రెండెకరాల భూమిలో రంగారెడ్డిగారు 10 వసతి గదులు నిర్మించగా 2006 మరో స్వాతంత్ర్య సమరయోధులు కీ॥శే॥ శ్రీ వి.ఎన్. రావు గారు విశాలమైన భోజనశాల, వంటగదులను నిర్మించారు. తరువాత ప్రముఖ డా॥ అండెం రామిరెడ్డిగారు వారి సతీమణి కీ॥శే॥ రాలు శ్రీమతి సులోచన గారి స్మృతిచిహ్నంగా భోజనశాలపై పది మందికి నివాసయోగ్యంగా ఉండేటట్లు మొదటి అంతస్తును నిర్మించారు. శ్రీ బి.వి. రమణగారు వారి కుమార్తె బూర్లె తేజ స్మృతి చిహ్నంగా ధ్యానమందిరాన్ని నిర్మించారు. జల దాత శ్రీ నూతక్కి రంగారావుగారు ఆశ్రమములో బోర్లు వేయించి నీటి సదుపాయం కలిగించారు. “మానవసేవే మాధవసేవ” అన్న చందాన శ్రీ శనగపల్లి సుబ్బారావుగారు, శ్రీ కొల్లా భాస్కరరావుగారు నిరంతరం శ్రమిస్తూ సేవాదృక్పథంతో నిర్విరామంగా కృషి చేస్తూ ఈ సేవా సదనాన్ని ఎంతో ఉన్నత స్థితికి తీసుకొచ్చారు. ఎందరో మహానుభావులు వయోవృద్ధులకు వసతి, భోజనం, వగైరా అన్ని సౌకర్యాలను ఉచితంగా అందిస్తోంది. ఆశ్రమంలో ఉండే వారికి పుష్టికరమైన, ఆరోగ్యకరమైన భోజనం, సమయం ప్రకారం కాఫీ, టీలు మరియు టిఫిన్లు ఏర్పాటు చేయబడుతుంది. ఆశ్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్న కూరగాయలు, పండ్లు, అన్ని కూడ ఆశ్రమవాసులకే వినియోగిస్తారు. ప్రతి ఒక్కరికి మంచం, పరుపు, దోమతెర, దుప్పట్లు, దుస్తులు, సబ్బులు వగైరా నిత్యావసరాలన్నీ ఉచితంగా అందిస్తారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేక గది మరియు కాలక్షేపానికి టి.వి. వార్తా పత్రికలు వివిధ రకాల పుస్తకాలు, గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయి. మనశ్శాంతి కోసం ఏర్పాటు చేయబడ్డ ధ్యానమందిరంలో ప్రతి రోజూ భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు.

**శ్రీపాద వెంకట సుబ్బారావు**
ప్రధాన సంపాదకులు



**శ్రీ బాలారెడ్డి ఇందుర్తి గారు**, అట్లాంట, యు.ఎస్.ఏ.

చాలామంది వాగ్దానాలు చేస్తారు. కాని కారణాంతరాలవల్ల అవి తీర్చలేకపోతారు. కాని శ్రీ బాలారెడ్డి ఇందుర్తి గారు మాత్రం ఎన్ని విపరీతాలు వచ్చినా తను ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం సమాజ శ్రేయస్సు కోరి తన తోచిన విధంగా విద్య, వైద్య రంగానికి సేవలు అందిస్తూ ఆర్థిక సేవలు అందించడమే గాకుండా ముఖ్యంగా కళాకారులకు అనేక విధాలుగా ఆర్థిక సహాయం చేస్తూ, నాటా ఉత్సవాలకు వెళ్లిన వారిని ఎంతో గౌరవంగా చూస్తూ మంచి సత్కీర్తిని సంపాదించిన వీరు మాకు అనేక విధాలా సహాయం చేస్తూ మా అమెరికాలో భారతీయుల పత్రికకు కొన్ని సంవత్సరాలుగా చేయూతనిస్తూ సహాయ పడుతున్నారు. వీరికి అమెరికా భారతీయులు పత్రిక ద్వారా శుభాకాంక్షలు తెలిజేస్తున్నాము.



**కీ॥శే॥ నటసామ్రాట్ పద్మభూషణ్**

**డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారితో**

**డా॥ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డిగారు,**

**డల్లాస్, యు.ఎస్.ఏ.**


**ప్రముఖ కార్డియాలజిస్ట్, గొప్ప కవులు, సంఘ సేవకులు, సహృదయులు మా అమెరికాలో భారతీయులు పత్రికకు నిత్య ప్రోత్సాహకులు**



**శ్రీ రామసూర్యారెడ్డి గారు**

డల్లాస్, టెక్సాస్, యు.ఎస్.ఏ

మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీ రవి కందిమళ్ల గారు**

(అట్లాంట, యు.ఎస్.ఏ.)

మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



22వ తానా 2019 మహాసభల
కార్యవర్గ సభ్యులు
**శ్రీ కృష్ణలాం**
వాషింగ్‌టన్ డి.సి. యు.ఎస్.ఏ.
మా అమెరికాలో భారతీయులు
పత్రిక నిత్యప్రోత్సాహకులు



22వ తానా 2019 మహాసభల
కార్యవర్గ సభ్యులు
**శ్రీ భాను మగులూరి**
మీడియా, వాషింగ్‌టన్ డి.సి.
యు.ఎస్.ఏ. మా అమెరికాలో
భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు




22వ తానా 2019 మహాసభల
కార్యవర్గ సభ్యులు
**శ్రీ రామ్ జక్కంపూడి**
వాషింగ్‌టన్ డి.సి. యు.ఎస్.ఏ.
మా అమెరికాలో భారతీయులు
పత్రిక నిత్యప్రోత్సాహకులు




కేరమిల్ (ఇండియానా పోలీస్) గౌరవ మేయర్‌గారితో, ప్రముఖ నాట్యాచార్యులు ఇండియానా పోలీస్‌లో నృత్య శిక్షణాలయం నిర్వహిస్తూ ఎంతో మంది నర్తకులను తయారు చేస్తూ అనేక ప్రోగ్రాంలు ప్రదర్శిస్తున్న
శ్రీ గ్రెగరి హెన్‌కాక్‌గారు మరియు
శ్రీపాద వెంకట సుబ్బరావుగారు



22వతానా 2019 కార్యవర్గ సభ్యులు, ఆత్మీయులు
**శ్రీ కార్తీక్ కోమటి** గారు
వాషింగ్‌టన్ డి.సి. యు.ఎస్.ఏ
మా అమెరికాలో భారతీయులు
పత్రిక నిత్యప్రోత్సాహకులు




ఆత్మీయులు, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ ప్రముఖులు, సహృదయులు మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు శ్రీ రామచంద్రయ్యగారు, వారి అమెరికా పర్యటనలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, న్యూయార్క్ దగ్గర తీసిన ఛాయా చిత్రం



శ్రీ రఘుశంకరమంచి వారి ఆధ్వర్యంలో
న్యూజెర్సీ సాయిదత్త పీఠం అర్చకులు శ్రీ షిరిడి సాయిబాబ మందిరంలో



అట్లాంటా శివ విష్ణు దేవాలయ అర్చకులు
శ్రీ మురళిగారితో (ఎడమ వైపున)



అత్యంత ఆత్మీయులు అందరికి సహాయం చేసే సద్గుణవంతుడు
కాలిఫోర్నియా మిల్పిటాస్ నివాసి ప్రముఖ పారిశ్రామికవేత్త మా
అమెరికా భారతీయులు పత్రికకు నిత్యప్రోత్సాహకులు
కుడి పక్క శ్రీ సింగ్ గారు



డా॥ రాజు చింతల, వారి శ్రీమతి డా॥ ప్రసన్న చింతలగార్లతో (ఇండియానా పోలిస్, యు.ఎస్.ఏ.) వారి స్వగృహంలో జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీ శ్రీపాద వేంకట సుబ్బారావుగారు



ఆత్మీయులు, కళాపోషకులు
**శ్రీ అనిల్‌కుమార్** గారు
మా అమెరికాలో భారతీయులు
నిత్యప్రోత్సాహకులు, కెనడా



ఆత్మీయులు, అమెరికాలో భారతీయులు పత్రిక నిత్య ప్రోత్సాహకులు, తానా ముఖ్య కార్యవర్గంలో కెనడాకు చెందిన ముఖ్య కార్యవర్గ సభ్యులు
**శ్రీ సురపనేని లక్ష్మీనారాయణ**గారు
కెనడా



ఆత్మీయులు, కళాపోషకులు
మా అమెరికాలో భారతీయులు
నిత్యప్రోత్సాహకులు
**డా॥ గాడె గోపాల్‌రెడ్డి**గారు
(ఫ్రెజ్‌నోవ్, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.)



బెంగళూరు నుంచి వచ్చి డెట్రాయిట్, యు.ఎస్.ఏ.లో స్థిరపడి అనేక సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ అనేక రకాలుగా ఆర్థిక సహాయం చేస్తూ మంచి పేరు తెచ్చుకున్న అటార్నీ సహృదయులు మా అమెరికాలో భారతీయులు పత్రికకు నిత్య ప్రోత్సాహకులు
శ్రీ అమరనాథ్ గౌడ్‌గారు




మా పత్రిక నిత్య ప్రోత్సాహకులు శ్రీ జయరాం కోమటిగారి మిత్ర బృందం (మిల్పిటాస్ కాలిఫోర్నియా, యు.ఎస్,ఏ.)



కేరమిల్ (ఇండియానా పోలీస్) గౌరవ మేయర్‌గారితో ప్రధాన సంపాదకులు



ఇండియానా పోలీస్ మేయర్ వారు హైదరాబాద్ వచ్చిన సందర్భంలో వారిని సత్కరిస్తున్న దృశ్యం



సన్నివేల్ టెంపుల్ ప్రధాన అర్చకులు సహృదయులు శ్రీ బాలకృష్ణగారు (సన్నివేల్, యు.ఎస్.ఏ.)



ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియానా పోలిస్ హిందూ దేవాలయ పూర్వ చైర్మన్, సహృదయులు మా పత్రిక నిత్య ప్రోత్సాహకులు శ్రీ డా॥ మర్రి సత్యనారాయణరెడ్డిగారు, ఇండియానా పోలిస్, యు.ఎస్.ఏ.




అట్లాంటలో శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానాన్ని తన తండ్రిగారితో పాటు నిర్మించి నిత్య సేవలు ఆ స్వామివారికి అందజేస్తూ అందరిచేత శహభాష్ అనిపించుకుంటున్న అర్చకుడు మరియు ఆలయ నిర్మాణ దక్షుడు




**సత్యనారాయణరెడ్డి తంగిరాల**

(అట్లాంట, యు.ఎస్.ఏ.) మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



ప్రముఖ సినీహీరో, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణగారితో
అమెరికాలో భారతీయులు పత్రిక ప్రధాన సంపాదకులు
శ్రీపాద వెంకట సుబ్బారావుగారు (నాటా ఉత్సవాల సందర్భంగా)



తెలుగు గడ్డలో పుట్టి అమెరికా వెళ్లి అత్యంత
ఉన్నతమైన పదవిని న్యూజెర్సీలో అసెంబ్లీ
మ్యాన్‌గా డిప్యూటీ స్పీకర్‌గా ఎంతోమందికి
సేవలందించి ఏ కార్యక్రమానికి ఎవరు
పిలిచినా కాదనకుండా ఎన్ని పనులు ఉన్నా
ఆ కార్యక్రమానికి హాజరై వారికి తనదైన
రీతిలో ప్రోత్సహిస్తూ
వస్తున్న ఆత్మీయులు, శ్రీయుతులు
**గౌ॥ శ్రీ ఉపేంద్ర చివుకుల** గారితో
ప్రధాన సంపాదకులు
శ్రీపాద వెంకట సుబ్బారావుగారు



**డా॥ రమేష్ గారు, డా॥ విజయ అప్పారెడ్డి గారు**
చాటనోగా, అట్లాంట, యు.ఎస్.ఏ. మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు



**శ్రీమతి గాయత్రీ,** సహృదయులు మా
అమెరికాలో భారతీయులు పత్రిక
నిత్యప్రోత్సాహకులు, ఆత్మీయులు శ్రీ
రంగాచారిగారు (అట్లాంటా) వారి కుమార్తె,
మినియా పోలిస్, యు.ఎస్.ఏ.



ఆత్మీయులు, మా అమెరికాలో భారతీయులు పత్రిక నిత్యప్రోత్సాహకులు శ్రీ చండీష్
కోతుల మరియు వారి శ్రీమతి డా॥ విజయలక్ష్మిగారి అట్లాంటా వాసులు వారి
ప్రథమ పుత్రుడు ప్రస్తుతం హాలివుడ్‌లో ఇంగ్లీష్ చిత్రాలను షార్ట్ ఫిల్మ్‌లను తీస్తూ
అందరి మన్ననలను పొందుతున్న శ్రీ వెంకీ కోతుల మరియు సహనటి



**Sri Bhogaraju Satyanarayana garu, B.Sc., MIE (India)**

Mechanical Engineer (Retd.), Irrigation Dept. Andhra Pradesh

Writer of Karthavyam, Sakala Kalanidhi Books, a Great Philanthropist & Social Worker

Producer of Prabharadhana Short Film, Promoter of Fine Arts & Devotional Programmes

**Smt. Bhogaraju Suryaprabha garu, B.A. Sakala Kalanidhi**

No. K. 249/Press. SB/14/2002 - 03/3538 Dated 09-05-2003

INDIANA INDIA BUSINESS COUNCIL ®



**Raju Chinthala**
Founder, President & CEO

**Connecting Businesses. Connecting Communities. Connecting Cultures.**

**"You can't even spell Indiana without starting with India."**
**- Indiana Governor Eric Holcomb**

### About Indiana India Business Council:

Founded by Raju Chinthala, the IIBC is a 501(c)(3) nonprofit organization established in 2016 that contributes to strengthening Indiana - India relations by generating economic and social growth. The IIBC is responsible for bringing several partnerships to life, one that transcends borders and builds relations, creating strong international ties that lead to a vibrant economy. One of the major functions of IIBC is to collaborate with India based companies that want to operate in Indiana, Indiana based companies that want to expand in India, and businesses owned by Indian Americans living in Indiana.

**Mission:** Indiana India Business Council is a membership-based business advocacy group that provides services to its members and leadership in strengthening economic ties between Indiana and India.

**Vision:** Our vision is to build a positive bi-lateral environment between Indiana and India that supports a spirit of economic partnership and to be a "trusted advisor" in promoting trade and business collaboration.

**Indiana Ratna:** "Indiana ratna" is the highest award bestowed by the board members of IIBC to individuals who have contributed significantly towards strengthening cultural, educational, political, social and economic ties and have helped in making a profound impact in both Indiana and India. Businesswoman, philanthropist, and Christel House International Founder and CEO, Christel DeHaan was the first "Indiana Ratna" award recipient in 2018.

### INDIANA-INDIA EDUCATIONAL & CULTURAL TIES:

- Indianapolis Hyderabad Sister Cities since 2010
- Indiana Karnataka Sister States since 2017
- Columbus Pune Sister Cities since 2018

IndiaInIndiana@gmail.com | @IndiaInIndiana | www.ININbc.org | www.iedc.in.gov



**S.V. Subba Rao** President
Subbarao's Academy of Indian Arts, Hyd (Regd.) & U.S.A. & Parlakhemundi (Odisha)
Nethra (The Eye) Not-profitable Voluntary Service and
Cultural Organisation for Blind, Hyd, & in U.S.A. Ph. No. 3173397461, 5106737938
Cheif Editor & Publisher
**Americalo Bharateeyulu**
# 125/C, S.R. Nagar, Hyderabad - 500 038, A.P., India.
Cell : 81069 99895, & in U.S.A. Ph. No. 317-339-7461, 510-673-7938, 917-364-8023
E-mail : svsubbarao2@gmail.com, www.americalobharateeyulu.org,
www.indiansinusa.org. www.gitaworld.org, www.worldtelugutrust.org

Printed by Lanka Sateesh Published and Owned by : S.V. Subba Rao, Printed at : Kavya Graphics & Printers, 1-8-450/1, Chikkadapally, Hyd.
Published at : 125/c. S.R.Nagar, Hyderabad - 500 038, A.P. India, Editor S.V. Subba Rao